# క్రాంతి

## లోపలి పేజీల్లో


గ్రీన్‌హంట్.....4
కోకవాడ హత్యాకాండ.....9
2009-10 బడ్జెట్.....10
బి.జె.పి సంక్షోభం.....15
బాలగోపాల్‌కు నివాళి.....18
ఒబామాకు నోబెల్.....20
సిద్ధాంత వ్యాసం.....మధ్య పేజీ
స్వైన్ ఫ్లూ.....24
వడద అమరులు.....26
ప్రతిఘటనా-పోరాటాలు.....27
జీవిత ఖైదీల విడుదలకు.....39



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఎ.పి., ఎన్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి : 33 సంచిక : 6 | నవంబరు-డిసెంబరు 2009 | వెల : ఐదు రూపాయలు


# పీడిత ప్రజలపై ప్రభుత్వ వ్యూహాత్మక యుద్ధాన్ని, నిర్ణయాత్మక దాడిని

# దీర్ఘకాల ప్రజాయుద్ధంతో ఓడిద్దాం!

ప్రపంచ ఆర్థిక సంక్షోభం, భారత దేశంలో పెరిగిన ఆర్థిక మాంద్యంతో ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా తయారయ్యాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కరువు పరిస్థితులేర్పడ్డాయి. ప్రపంచీకరణ ఆర్థిక విధానాలతో ఉద్యోగాలు కోల్పోయి, భూములు, జీవనాధార వృత్తులు కోల్పోయిన లక్షలాది మంది నిరుద్యోగ సైన్యంలో చేరి జీవన భద్రత కోసం ఆందోళన చెందుతున్నారు. విదేశాల నుండి వెనక్కి వచ్చిన వలస వుద్యోగులు, కూలీల బతుకులు దిన దిన గండంగా వున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా, కొన్ని జిల్లాలలో అతివృష్టి కారణంగా చేతికి వచ్చిన పంట నీటి పాలయ్యింది. వీటికి తోడు ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్యం కారణంగా ఆకలి, దారిద్ర్యం సమస్యలు మరింత జఠిలమయ్యాయి. ఆదివాసీ ప్రాంతాల్లోని కరువు పరిస్థితులకు తోడు అనారోగ్య మరణాలు పెరిగిపోతున్నాయి. సెజ్‌లు, గనుల కారణంగా భూములు, ఇండ్లు, వృత్తులు కోల్పోయిన వాళ్ల సంఖ్య రోజు రోజుకూ పెరిగి నిర్వాసిత సైన్యం ఏర్పడుతోంది. అవినీతి కారణంగా ప్రజల సంక్షేమ నిధి తరిగిపోయి రాజకీయ నాయకుల, ప్రభుత్వాధికారుల ఆస్తులు పెరిగిపోతున్నాయి. చేనేత, వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్యలు పెరిగాయి. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు మరచిపోయి మహా నగరాల్లో హాయిగా వినోదాల్లో తేలియాడుతున్నారు. ఒక పక్క ఆకలితో ప్రజలు అల్లాడిపోతూ వుంటే మరో పక్కన దేశ పాలకులు విదేశీ ఒప్పందాల పేరుతో భారత దేశ రుణభారాన్ని పెంచుతున్నారు. ఆయుధాల కొనుగోలుకు, యుద్ధ విన్యాసాలకు, విదేశాలపై దాడులకు సైన్యాన్ని పంపడానికి, ఆటల పోటీలకు, రాజకీయ నాయకుల విలాసాలకు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కోటీశ్వర్లు మరింత కోటీశ్వర్లవుతున్నారు. ఇదీ భారత దేశ ప్రగతి! సామాజికంగా అశాంతి ప్రబలి అగ్ని పర్వతంలా బద్దలయ్యేట్టు వుంది. దానికి మావోయిస్టు ఉద్యమం ఉత్ప్రేరకంగా వుంది. మావోయిస్టు ఉద్యమాన్ని తుడిచిపెట్టి ప్రజల అశాంతికి నాయకత్వం లేకుండా, ఉద్యమ రూపం రాకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మక యుద్ధాన్ని తలపెట్టింది. అందులో భాగమే ఈ నిర్ణయాత్మక దాడిని పకడ్బందీగా ముందుకు తెచ్చింది. నక్సలైట్లను నిర్మూలించి భారతదేశంలోని అడవుల్లో ఆదివాసీ ప్రాంతాల్లోని ఖనిజ సంపదను తరలించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

నలభై వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ప్రజలపై యుద్ధాన్ని చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం. అందుకు ఆయా రాష్ట్రాల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచడం, ఆ రాష్ట్ర బలగాలకు తోడు అరవై వేల కేంద్ర రిజర్వ్ బలగాలను పంపడం, రాష్ట్రాల మధ్య, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయంతో, పటిష్టమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌తో, పకడ్బందీ ఇన్‌ఫార్మర్ల వ్యవస్థతో ఆధునిక సాంకేతిక ఆయుధాలతో పరికరాలతో ఇస్రో సహకారం, వైమానిక

హెలీకాప్టర్లను వుపయోగించుకొని పెద్ద ఎత్తున నిర్మూలనా దాడులకు సిద్ధపడడమే కాకుండా మోడల్ కోసం దంతెవాడ జిల్లాలో కొన్ని దాడులు చేసి చూసింది కూడా. ఒక్క దంతెవాడ జిల్లాలోనే 20 వేల మంది పోలీసు, పారా మిలటరీ బలగాలను కేంద్రీకరించి దాడులు నిర్వహిస్తున్నది ప్రభుత్వం. ఒక చిన్న ప్రాంతంలో ఇంత పెద్ద సంఖ్యలో దాడులు చేయడం ప్రపంచంలో ఇదే ప్రథమం కావొచ్చు. సల్వాజుడుం దాడుల్లో పాల్గొన్న ఎస్పీవోల నుండి మొదలుకొని స్థానిక స్టేషన్ పోలీసులు, రాష్ట్ర ప్రత్యేక బలగాలు, నక్సల్ వ్యతిరేక బలగాలు, కేంద్ర రిజర్వ్ బలగాలు, కోబ్రా తరహా ప్రత్యేక శిక్షణ పొందిన బలగాలు ఈ దాడుల్లో పాల్గొంటున్నాయి. ఒకేసారి బెటాలియన్ ఫార్మేషన్‌లో మూడు నాలుగు కంపెనీలుగా విడిపోయి 20×20 లేదా 15×15 కిలోమీటర్ల భూభాగంలో దాడి చేస్తూ అమాయక ప్రజలను చంపడం, ఇండ్లు కాల్చడం, ఆస్తులు కొల్ల గొట్టడం, మహిళలపై అత్యాచారం చేయడం, భయాల్ని వ్యాపింప చేయడం సాధారణమైంది. ప్రజల ఆస్తులకూ, ప్రాణాలకూ రక్షణ లేని పరిస్థితిని కల్పించి ఆదివాసులను అక్కడి నుండి తరిమివేయడం, శిబిరాలకు తరలించి అడవుల్లోని సంపదను, ఖనిజాలను సామ్రాజ్యవాదులకు తరలించడం తమ పనిగా నిర్వర్తిస్తున్నారు. దీనికి తోడు ఆర్థిక దిగ్బంధనం విధించి సంతలు జరక్కుండా నిరోధిస్తున్నారు. ప్రజలు కొనుక్కునే నిత్యావసర సరుకులపై ఆంక్షలు విధిస్తున్నారు, తనిఖీ చేస్తున్నారు, నిర్బంధిస్తున్నారు, పుకార్లను వ్యాపింప చేస్తున్నారు, ఉద్యోగ వ్యాపార వర్గాలనుండి ఇన్‌ఫార్మర్లను తయారు చేయడంతో పాటు చిన్న చిన్న బ్యాచ్‌లను పంపి రెక్కీ చేయిస్తూ ప్రజల్లో గందరగోళాన్ని అభద్రతను పెరిగేలా చేస్తూ ఒక పథకం ప్రకారం మానసిక యుద్ధాన్ని కూడా చేస్తున్నారు. ఇందులో స్థానిక రాజకీయ నాయకులు, టీచర్లు, రెవెన్యూ ఉద్యోగులు, సోషల్ వర్కర్లను వుపయోగిస్తున్నారు. వాళ్ల సభలు, సమావేశాలు జరిపి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజల్లో భయాలు పెంపొందించి ఈ దాడిలో ప్రజలు చనిపోతారనే భయాన్ని పెంచుతున్నారు.

ఉద్యమ అణచివేతకు మావోయిస్టు ఉద్యమ ప్రాంతాన్ని మూడు కేటగిరీలుగా విభజించి వ్యూహాత్మక ఎత్తుగడలను రూపొందించారు. దోపిడీ ప్రభుత్వం ఉనికిని కోల్పోయి ప్రజా ప్రభుత్వాలున్న ప్రాంతాలు అంటే బలమైన ఉద్యమ ప్రభావ ప్రాంతాలు మొదటి కేటగిరీకి చెందుతాయి. ఈ ప్రాంతంలో పూర్తి నిర్మూలనా యుద్ధం జరిపి ఆ ప్రాంతాలను ప్రభుత్వ సైన్యాలు చేజిక్కించుకున్న తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. ఇప్పుడు దేశంలో అందరి దృష్టిని ఆకర్షించి, భవిష్యత్‌కు గ్యారంటీనిస్తున్న జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లలోని అధిక భాగం, మహారాష్ట్ర, ఒడిషా, బెంగాల్, బీహార్‌లలోని కొన్ని జిల్లాలు ఇందులో వున్నాయి. అందులో కూడా మొదటి దఫా దాడి కేంద్రీకరణ నిర్దిష్టంగా ఆరు జిల్లాలలోనే వుంటుంది. అది కూడా రెండు సరిహద్దు ప్రాంతాల కూడళ్లలో వుంటుంది. మొదటి లక్ష్యం ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కాగా రెండోది జార్ఖండ్, బీహార్, బెంగాల్, ఒడిషాల సరిహద్దు ప్రాంతంగా వుంటుంది. బలగాల మోహరింపు, సమగ్ర సమాచారం, ఇస్రో మ్యాపులు, జి.పి.ఎస్.ల ఏర్పాటు, సమన్వయ కేంద్రాలు, ఇంటెలిజెన్స్ ఇచ్చి పుచ్చుకోవడం, కేంద్రంతో సమన్వయం, భారత సైనికాధికారిని ప్రత్యేకంగా దీని కోసం కేటాయించడం, హెలీపాడ్‌ల నిర్మాణం సమస్తం పకడ్బందీగా జరిగిపోతున్నాయి. జమ్మూ కాశ్మీరు నుండి ఉపసంహరించే 23 బెటాలియన్లను ఇటే తరలిస్తారు. కేబినెట్ నిర్ణయం అన్ని రాజకీయపార్టీల సమ్మతి, కేంద్ర రాష్ట్రాల సమన్వయం, ముఖ్యమంత్రులు, రాష్ట్ర డి.జి.పి.లు, ఇంటెలిజెన్స్ ఛీఫ్‌లు, సి.ఆర్.పి.ఎఫ్. కమాండెంట్స్‌తో వరుస సమావేశాలు వ్యూహాలు రూపొందించడం, పరస్పరం సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడం అన్నీ పకడ్బందీగా జరిగిపోతున్నాయి.

రెండవ కేటగిరిలో తెలంగాణా జిల్లాలోని ఖమ్మం, ఎ.ఒ.బి.జోన్‌లోని జిల్లాలు, మహారాష్ట్రలోని గోందియా, గడిచిరోలి జిల్లాలు, యు.పి.లోని సోన్‌భద్ర డి.కె., జార్ఖండ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలోని కొన్ని జిల్లాలున్నాయి. ఇక్కడ గెరిల్లా జోన్ పరిస్థితులుండడంతో ఒకేసారి అణచివేతను, సంస్కరణలను అమలు చేయాలని నిర్ణయించారు.

ఇక మూడవ కేటగిరిలో తాత్కాలికంగా వెనుకబడిన ఉద్యమ ప్రాంతాలు, కొత్తగా విస్తరించిన ప్రాంతాలు, ఉద్యమం బలహీనంగా వున్న ప్రాంతాలు వున్నాయి. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా వుంటాయని నిర్ణయించినా, ప్రజల ప్రతిఘటన ఎక్కడ తీవ్రంగా వుంటే అక్కడే ప్రధాన కేంద్రీకరణ వుంటుందనేది వాస్తవం.

ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ డివిజన్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర హెడ్‌క్వార్టర్, మిలటరీ హెడ్‌క్వార్టర్, సమన్వయ కేంద్రం, ఆయుధాల ఫ్యాక్టరీలున్నాయనే దుష్ప్రచారం చేస్తూ సాధికారతను సంపాదించి పెద్ద ఎత్తున వైమానిక దాడులు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. డి.జి.పి. విశ్వరంజన్ నాయకత్వంలో ఒక ప్రచార కమిటీ ఏర్పడింది. రోజువారీ ప్రచార కార్యక్రమాలు, కవితా గోష్టులు, సభలు, ప్రకటనలు వీరి పనిగా నిర్ణయించారు. ఇస్రో ద్వారా సర్వే చేయించి టోపోగ్రాఫికల్ మ్యాప్‌లు తయారు చేయించారు. శాటిలైట్ నిఘా కొనసాగిస్తున్నారు. గతంలో మాడ్‌లోకి ఇతరులు ప్రవేశించకూడదని వున్న నిషేధాన్ని తొలగించారు. ఛత్తీస్‌గఢ్‌లో 26 వేలు వుండిన పోలీసుల సంఖ్యను 40 వేలకు పెంచారు. 371 పోలీసు స్టేషన్లను కంప్యూటర్ నెట్ వర్క్‌తో అనుసంధానం చేశారు. 22

బెటాలియన్ల అదనపు బలగాలు ఇప్పటికే వున్నాయి. కోబ్రా బెటాలియన్ జగదల్పూర్ చేరింది. జమ్మూ-కాశ్మీర్ బలగాలు వస్తున్నాయి. ఇదే విధంగా ఎ.పి. ఒడిషా, బెంగాల్, బీహార్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు బలగాల మోహరింపు రాష్ట్ర బలగాల పెంపు జరుగుతూనే వుంది. పది బెటాలియన్ల కోబ్రా బలగాలలో శిక్షణ పూర్తయిన వాటిని పంపుతూనే వున్నారు. సెప్టెంబర్ నెల మొదటి దాడిలోనే దంతెవాడలో కోబ్రాలు పెద్ద దెబ్బ తిని పారిపోయారు. ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లు చనిపోవడంతో వారిలో కలవరం మొదలయింది. తర్వాత చేసిన దాడుల్లో సాధారణ ప్రజల్ని 50 మందికి పైగా కాల్చి చంపి ఎన్‌కౌంటర్లో మావోయిస్టులు చనిపోయినట్టు ప్రకటన చేస్తున్నారు. ఇదంతా ప్రజల్ని చంపి పిల్లల్ని సైతం చంపి చిత్రహింసలు పెట్టి భయపెట్టడం ద్వారా ఆ ప్రాంతం ఖాళీ చేయించడానికే! నవంబర్ 20న బి.ఎస్.ఎఫ్. 44వ సంస్థాపన దినం సందర్భంగా కేంద్ర హోంమంత్రి చిదంబరం మాట్లాడుతూ బి.ఎస్.ఎఫ్. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటు దారుల్ని, ఉగ్రవాదులను అణచిన విధంగా దేశంలో నక్సలైట్లతో పోరాడాలని పిలుపునిచ్చాడు. వివిధ సందర్భాలలో ప్రధాని, హోం మంత్రి, ఇద్దరూ అంతర్గత భద్రత అంటూనే సరిహద్దు భద్రతా దళాలతో ప్రజలపై యుద్ధాన్ని నడిపిస్తున్నారు.

నక్సలైట్ల అణచివేతకు వినియోగించే సైనిక బలగాలకు దేశ విదేశీ అనుభవాలను, మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను, గెరిల్లా యుద్ధ తంత్రాలను, జంగిల్ వార్ ఫేర్‌ను నేర్పి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంతో సహా అన్నీ సమకూర్చారు. ఇప్పటికే ప్రజలపై పెద్ద ఎత్తున విరుచుకు పడుతున్నారు. మరో పక్కన ప్రజాభిప్రాయాన్ని మలచడానికి మావోయిస్టు మిలిటెంట్ చర్యలను హింసాత్మక చర్యలని చెప్పి ఫోటోలతో పేపర్ ప్రకటనలు ఇస్తూ, పోస్టర్లు వేస్తూ అభివృద్ధి నిరోధకులుగా చిత్రిస్తున్నారు. దొంగే 'దొంగ దొంగ' అని అరిచే విధంగా ప్రభుత్వం అతి తెలివితో వ్యవహరిస్తోంది. నక్సలైటు నాయకుల ఫోటోలు ప్రచురించి కదలికలపై నిఘా పెడుతోంది. అనేక రకాలుగా నష్టపరచడానికి ప్రయత్నిస్తుంది. దేశంలో ఫాసిజం పెరిగిపోయి పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తున్నారు. పత్రికల్లో వార్తలు రాసినందుకు విలేకర్లపై కేసులు పెడుతున్నారు.

నక్సల్స్ అభివృద్ధి నిరోధకులనే ప్రచారాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోని జనతనా సర్కార్‌లలో అభివృద్ధిని చూపుతున్నారు. అక్కడ చూడాల్సిన కోణాలను వివరిస్తున్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, బిల్డింగ్‌లు, ఫ్లై ఓవర్లు కాదని వర్గ దోపిడీ లేకుండా చేయడం, అణచివేతను పారదోలడం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవనాన్ని, పాలనను సమంగా, సమిష్టిగా అందించి కొనసాగించడమని చాటుతున్నారు. బయట కొనుక్కున్న విధంగా ఇక్కడ వంట చెరుకు, నీరు, తిండి గింజలు, కూరగాయలు కొనుక్కోనక్కర్లేదు. ఇక్కడ అందరికీ భూమి వుంది. కొన్ని పండుతాయి, కొన్ని అడవిలో దొరుకుతాయి. బట్ట, ఉప్పు, ఇనుములాంటివి పరిమితంగానే కొనుక్కుని వాడుకుంటారు. ఇక్కడ ఉత్పత్తి విధానం, జీవన ప్రమాణాలు పరిమితమైనవే కావచ్చు గాని ఇక్కడ స్వయంగా బతకడం, బతుకును అందించడం వుంది. సల్వాజుడుం దాడుల్లో ఒక్కో గ్రామం వందల మందిని రెండు సంవత్సరాల పాటు ఆదుకుంది, ఆశ్రయాన్నిచ్చింది. ఇక్కడి అభివృద్ధికి పరిమితి వున్నా సరైన నిలకడైన అభివృద్ధి వుందని కచ్చితంగా చెబుతున్నారు. విద్య, వైద్యం, రక్షణ లాంటి బాధ్యతలు సరిగా అమలవుతున్నాయని చూపుతున్నారు. ప్రజలు సంఘటితంగానూ, ఒంటరిగానూ కూడా నిర్దిష్ట లక్ష్యంతో పోరాడి తమ బిడ్డలను కాపాడుకుంటున్నారు.

ఆర్థిక సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా అల్లకల్లోలాన్ని సృష్టిస్తోంది. ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం, ఆహార సంక్షోభం, పర్యావరణ సమస్యలు, అవినీతి విపరీతంగా పెరుగుతున్నాయి. సామ్రాజ్యవాద దాడులు జాతుల మధ్య రెచ్చగొట్టే యుద్ధాలు కొనసాగుతూనే వున్నాయి. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాలస్తీనా, కాశ్మీర్, పాకిస్తాన్‌లోని స్వాత్‌లోయ, వాయువ్య ప్రాంతాలు, ఆరు నెలల క్రితం వరకు శ్రీలంకలోని తమిళ ఈలం ప్రాంతాలపై, ఈ సంవత్సరం నైజీరియా, అల్జీరియా, యెమెన్ పోరాటాలపై నిత్యం దాడులు అణచివేత యుద్ధాలు కొనసాగుతూనే వున్నాయి. అదే తరహాలో భారత దేశంలో కూడా సి.పి.ఐ.(మావోయిస్టు) పై దాడులు చేసి వుద్యమాన్ని అణచి ప్రజలకు ప్రత్యక్ష నాయకత్వం లేకుండా తుడిచి వేయాలని పథకాలు వేసి అమలు చేస్తున్నారు. తక్షణ ప్రాతిపదికన మట్టుబెట్టే యుద్ధ తంత్రాన్ని దాడి విధానాన్ని అనుసరిస్తున్నారు. మనం ఈ యుద్ధాన్ని దీర్ఘకాలం కొనసాగించి పాలకవర్గాల లక్ష్యాన్ని దెబ్బ తీయడం ద్వారా విజయాన్ని సాధించగలం. ప్రజలను అంటిపెట్టుకొని వుంటూ, ప్రజల సమస్యలను ప్రధానం చేస్తూ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల్ని సాంప్రదాయక ఆయుధాలతో సిద్ధం చేసి పి.ఎల్.జి.ఎ.లోని అన్ని బలగాలను సమన్వయించి పోరాడడం ద్వారా విజయం సాధిస్తాం. ఈ యుద్ధంలో శత్రువుకు ప్రజల మద్దతు లేదు. పోరాటాలు సమస్యలకనుగుణంగా స్పాంటేనియస్‌గా అన్ని చోట్ల వస్తూనే వుంటాయి. వాటిని శత్రువు అణచలేదు. అన్ని శక్తులను కేంద్రీకరించలేదు. భౌగోళిక పరిస్థితి మీద, పరిస్థితుల మీద పట్టులేని సైన్యం రాజకీయంగా దృఢమైన పార్టీతో ప్రజాసైన్యంతో గెరిల్లా యుద్ధంలో గెలవడం అసాధ్యమని వియత్నాం, చైనాలాంటి అనుభవాలు తేల్చి వేశాయి.

# 'గ్రీన్‌హంట్'లో నెత్తురోడుతున్న పచ్చని బతుకులు

వామపక్ష తీవ్రవాదమే దేశం ముందున్న పెను సవాల్‌గా ప్రచారం చేస్తూ, మావోయిస్టు పార్టీ అణచివేతే లక్ష్యంగా పాలకవర్గాలు నిర్బంధాన్ని రోజు రోజుకూ తీవ్రతరం చేస్తున్నాయి. అందులో భాగంగా ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తలపెట్టిన భారీ దాడి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా వుంది. పాలకవర్గాలు దేశవ్యాప్తంగా తలపెట్టిన దాడిలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతంలో చేపట్టిన అణచివేత చర్యకు 'ఆపరేషన్ గ్రీన్‌హంట్' అని నామకరణం చేశారు. ఈ 'గ్రీన్‌హంట్'లో భాగంగా 2009 సెప్టెంబర్ 17న కోబ్రా బలగాలు దండకారణ్యంలోని దంతెవాడ జిల్లా సింగనమడుగు గ్రామ సమీపంలో నక్సల్స్ నడుపుతున్న ఒక ఆయుధాల ఫ్యాక్టరీపై దాడి చేశాయనీ, ఈ దాడిలో ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లతో సహా ఆరుగురు కోబ్రా పోలీసులు, 12 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రభుత్వం ప్రకటించింది. ఆరుగురు పోలీసులు చనిపోయినప్పటికీ పెద్ద సంఖ్యలో మావోయిస్టులను దెబ్బతీయగలగడం ప్రభుత్వ బలగాలకు పెద్ద విజయంకాగా నక్సల్స్‌కు భారీ నష్టమని ప్రభుత్వం చెప్పుకుంది. కోబ్రాల మొదటి ఆపరేషన్ విజయవంతం అయినట్టుగా కూడా చెప్పుకుంది. పత్రికలు, తదితర ప్రసార మాధ్యమాల్లో ఈ ఘటనకు సంబంధించి పలు వార్తలు, కథనాలు చోటు చేసుకున్నాయి.

అయితే ఈ ఘటనలో పోలీసులు చంపిన 12 మందిలో ఒక్కరు కూడా నక్సలైటు కాదు. అమాయకులను దారుణంగా చంపి నిస్సిగ్గుగా ప్రభుత్వం నక్సలైట్లను చంపామని ప్రచారం చేసుకుంది.

సెప్టెంబర్ 17న వందలాది కోబ్రా, సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.పి.ఒ. బలగాలు సింగనమడుగు, పాలచెలిమ, గట్టపాడు, గచ్చంపల్లి, ఎత్రాజ్‌పాడు, ఎండపాడు అనే ఆరు గ్రామాలపై దాడులు చేశాయి. ప్రభుత్వ సాయుధ బలగాలు దాడి చేయడమంటే కనబడ్డవాళ్లనల్లా విచక్షణారహితంగా కాల్చి చంపడం, చిత్రహింసలు పెట్టడం, మహిళలను అత్యాచారం చేయడం, ఎత్తుకుపోవడం, ఇళ్లనూ, ఆస్తులను కాల్చడం, విధ్వంసం చేయడం, మేకలనూ, పందులను కాల్చుకు తినడం, ఎత్తుకపోవడం, డబ్బులు ఇంకా విలువైన వస్తు సామాగ్రి దొంగిలించడం... ఒక్క మాటలో చెప్పాలంటే ఒక భయానక బీభత్స వాతావరణాన్ని సృష్టించడం అనేది సల్వాజుడుం మొదలయినప్పటి నుండీ ఇక్కడి ప్రజానీకానికి ప్రత్యక్షంగా అనుభవంలోకి వచ్చిన విషయం.

సెప్టెంబర్ 16న రాత్రి ఈ బలగాలు వాటి సహజసిద్ధమైన రక్త దాహంతో దంతెవాడ జిల్లాలోని కిష్టారం ఏరియా పల్లెలను చుట్టుముట్టి పొంచి వుండినాయి. సింగనమడుగు గ్రామంలో కొంత మంది గెరిల్లాలు మకాం వేశారనే సమాచారం ఈ బలగాలకు వుండింది. కనుక తెల తెలవారుతుండగానే ఈ మకాంపై దాడి చేయడం, దానితోపాటు మరికొన్ని గ్రామాలపై దాడులు చేయడం, బీభత్సాన్ని సృష్టించడం వీటి లక్ష్యం. సల్వాజుడుం మొదలయినప్పటి నుండీ ఈ గ్రామాలన్నీ ఇటువంటి దాడులపట్ల అప్రమత్తంగానే ఉంటున్నాయి. అయినప్పటికీ రాత్రికి రాత్రే అత్యంత గోప్యంగా ఈ అడవీ, దారుల గురించి సమగ్రంగా తెలిసిన ఇన్‌ఫార్మర్ల సహాయంతో వచ్చి మోహరించిన ఈ బలగాల జాడను పసిగట్టలేకపోయాయి.

17న తెల తెల వారుతుండగా మొదట సింగన మడుగు గ్రామ సమీపంలోని గెరిల్లాల క్యాంపు మీద కోబ్రాలు దాడికి ప్రయత్నించాయి. అయితే శత్రు బలగాలు క్యాంపును చుట్టు ముట్టక ముందే గెరిల్లాలు సురక్షితంగా తప్పుకున్నారు. ఇంత పెద్ద ఎత్తున కుటిల పథకాలు పన్ని చేసిన దాడి విఫలమవడంతో అహం దెబ్బతిన్న పోలీసులకు పక్క వూరి నుంచి అమాయకంగా

---

మన బలగాలను నడుపుతూ, ప్రజలను సంఘటిత పరుస్తూ శత్రువును నిర్మూలిస్తూ మన శక్తులను కాపాడుకుంటూ గెరిల్లా యుద్ధ పద్ధతుల్లో విజయాన్ని గ్యారంటీ చేసుకోగలం. శత్రు వ్యూహాత్మక యుద్ధాన్ని ఈ నిర్ణయాత్మక దాడిని ఓడించి తీరుతాం. ప్రజాయుద్ధానికి ప్రజల సంపూర్ణ మద్దతు వుంది. ఆర్థిక సంక్షోభం సృష్టిస్తున్న దైనందిన సమస్యలు విప్లవ సంక్షోభానికి దారితీస్తున్నాయి. ప్రజలకు పార్టీ, ప్రజా సైన్యం, ప్రజా ప్రభుత్వం వున్నాయి. వాటిని కాపాడుకుందాం. యుద్ధాన్ని యుద్ధంతోనే ఓడిద్దాం.

అంతిమ విజయం ప్రజలదే. ప్రజలు అజేయులు. ప్రజలే చరిత్ర నిర్మాతలు. ప్రజలపై ప్రభుత్వం తలపెట్టిన అన్యాయ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ అన్ని రంగాల ప్రజానీకంలో విస్తృతంగా ప్రచారం చేద్దాం. అన్ని శక్తుల మద్దతును కూడగడుదాం. ప్రభుత్వాన్ని, పోలీసు బలగాలను ఒంటరి చేసి విజయం సాధిద్దాం. ❑

తమ గ్రామానికి సైకిల్ మీద వస్తున్న దేవాల్(30) అనే సింగనమడుగు యువకుడిని పట్టుకొని చిత్రహింసలు పెట్టి దాదాపు 11 గంటల సమయంలో కాల్చి చంపారు. ఆ తర్వాత శవాన్ని తమతో పాటు పట్టుకొచ్చిన సమీప తుమ్మాల్ గ్రామస్తులతో మోయించుకొని వెళ్లిపోయారు. దేవాల్‌ను పట్టుకొని చిత్రహింసలు పెట్టి చంపిన దారుణ ఘటనకు ఈ తుమ్మాల్ గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు. 21వ తేదీన పోలీసులు వదిలేశాక వీళ్లు వచ్చి చెపితే గానీ దేవాల్ కుటుంబ సభ్యులకు అతని మరణవార్త తెలియదు.

ఇదే రోజు తెలతెలవారుతుండగానే గచ్చంపల్లి గ్రామంపై కూడా దాదాపు 250–300 మంది పోలీసులు దాడి చేశారు. గ్రామాన్ని చుట్టు ముట్టి అన్ని వైపుల నుంచి ఒకేసారి గ్రామాన్ని కమ్మేశారు. గ్రామంలోకి పోలీసులు ప్రవేశిస్తుండడం గమనించిన చాలా మంది పారిపోయారు. పారిపోలేకపోయిన కొంతమంది మాత్రం పోలీసు బలగాల క్రూరత్వానికి బలయ్యారు.


జోగి(గచ్చంపల్లి) పోలీసుల దుర్మార్గానికి బాధితురాలు

ఇటువంటివారిలో దూది మూయే అనే వృద్ధ మహిళ ఒకరు. ఈమె వయస్సు దాదాపు 70 ఏళ్లు. కొన్నేళ్ల క్రితం ఎదో జబ్బు చేసి రెండు కాళ్లూ చచ్చుబడిపోయిన ఈమె పెద్ద కొడుకు భీమాల్‌తోపాటు వుండేది. పోలీసుల రాక గమనించి ఆమె చుట్టుపక్కల వున్నవారంతా పారిపోయారు. కానీ కాళ్లులేని ఆమె ఎటూ కదలలేదు కనుక అక్కడే వుండిపోయింది. పోలీసులు రావడంతోనే ఆమె ఇల్లును తగులబట్టి ఆమెపై తూటాలు కురిపించారు. పక్కనే మొక్క జొన్న చేల్లో దాక్కున్న పొరిగింటి మహిళ ఈ అమానుష కృత్యానికి సాక్ష్యంగా మిగిలింది. ఈ వృద్ధురాలి ఛాతిలో, తొడలో, కాలులో మొత్తం మూడు తూటాలు పడ్డాయి.

ఇంకోవైపు నుంచి వచ్చిన క్రోబాల కోరలకు పొలం దున్నుతున్న మాడివి అడమాల్ (45), జోగి (40)లు చిక్కారు. వీళ్లిద్దరూ భార్యాభర్తలు. పట్టుకున్న వెంటనే ఇద్దరి ఒంటిమీది బట్టలను కత్తితో చింపేస్తూ లాగిపారేసారు. ఒంటిమీద నూలుపోగు లేకుండా ఇద్దరినీ కొట్టుకుంటూ ఊర్లోకి లాక్కువచ్చారు. ఊళ్లో సామూహిక సాంప్రదాయ నృత్యాలు చేసే ప్రదేశానికి వాళ్లను తీసుకెళ్లారు. ఇదే సమయంలో మడకం చూలాల్ (45) కూడా పోలీసుల చేతికి చిక్కాడు. అతన్ని కూడా ఇదే నృత్యం చేసే ప్రదేశానికి లాక్కువచ్చారు. దురదృష్టవశాత్తు మరోచోట చూలాల్ భార్య మూకే కూడా పోలీసుల చేత చిక్కింది. కోవాసి పొజ్జె (40), పొజ్జె కూతురు 12 ఏండ్ల భీమె కూడా పోలీసుల చేతికి దొరికారు. మూకేనూ, పొజ్జెను కూడా నగ్నంగా చేసి ఇదే స్థలానికి పట్టుకొచ్చారు. పన్నెండేళ్ల భీమెను అర్ధ నగ్నంగా చేశారు. వీళ్లందరూ చూస్తుండగానే అడమాల్‌ను, చూలాల్‌ను కూర్చోబెట్టి కాల్చి చంపారు. నిలువునా ఇద్దరి ప్రాణాలు తీసేశాక అడమాల్ పురుషాంగాన్ని క్రూరంగా కత్తితో కోసేశారు.

ఈ హత్యాకాండను ముగించి జోగి–అడమాల్‌ల ఇంటిని తగులబెట్టారు. తర్వాత ఈ ముగ్గురు మహిళలను కొట్టుకుంటూ తీసుకెళ్లి ఊరు నడుమ వున్న పొదల్లో దారుణంగా అత్యాచారం చేశారు.

ఇక మరోగుంపుకు మాడివి జోగాల్ అనే అరవై ఏళ్ల వృద్ధుడు, ఆయన భార్య గంగి దొరికారు. పోలీసులు ఇద్దరినీ నేలమీదకు తోసేసి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దెబ్బల వల్ల వాళ్ల పళ్లు వూడిపోయాయి. చిత్రహింసల అనంతరం జోగాల్‌ను కాల్చి చంపి గంగిని లాక్కుపోయారు. ఆ వృద్ధురాలి ఒంటిమీది బట్టలను సహితం లాగేసి అత్యాచారం చేశారు. వీళ్ల ఇంటిని కూడా తగులబెట్టారు.

గంగాల్ అనే మరో వృద్ధుడు కూడా పోలీసుల రక్త దాహానికి బలయ్యాడు. దాదాపు 70 ఏళ్ల వయసున్న ఇతను అంధుడు. దానితో ఎటూ పారిపోలేక ఇతను కూడా ఇంట్లోనే వుండిపోయాడు. ఇతన్ని పట్టుకొని పోలీసులు దారుణంగా కొట్టారు. చేయి విరగ్గొట్టారు. కత్తితో గాట్లు పెట్టారు, పొడిచారు. కొన ప్రాణాలతో ఉన్న అతన్ని వదిలేసి వాళ్ల ఇంటికి నిప్పుపెట్టి వెళ్లిపోయారు. పోలీసులు వెళ్లిపోయిన కొద్దిసేపటికే అతను తుది శ్వాస విడిచాడు. ఇలా మొత్తంగా దాదాపు 70 ఇళ్లు వున్న ఈ చిన్న గ్రామంలో అయిదుగుర్ని చంపేశారు. మృతదేహాలన్నింటినీ చంపిన చోటనే వదిలేశారు. ఇలా చంపినవారిలో నల్గురి – మూయే, అడమాల్, జోగాల్,

గంగాల్‌ల – ఇళ్లను కాల్చేశారు. మొత్తంగా ఈ వూళ్లో 16 ఇళ్లను తగులబెట్టారు. ధాన్యం సహా మరెన్నో ఆస్తులు కాలిబూడిదయ్యాయి. పలువురి ఇండ్లల్లో దొరికిన డబ్బులను పోలీసులు దొంగిలించుకుపోయారు.

ఈ ఊర్లో చంపిన అయిదుగురు కూడా సంఘాల్లో కానీ, విప్లవ కమిటీల్లోగానీ చురుగ్గా పనిచేస్తున్న వాళ్లు కాదు. అందులోనూ ముగ్గురు వృద్ధులు. ఒకరికి కాళ్లు లేవు, మరొకరికి కండ్లు లేవు. నక్సల్స్ అణచివేతే గ్రీన్‌హంట్ లక్ష్యమని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఇటువంటి అమాయకులనూ, వృద్ధులనూ చంపడాన్ని ఎలా సమర్థించుకుంటాయి? ఈ సందర్భంగా మిగతా గ్రామాల్లో చంపిన వాళ్లందరినీ పోలీసులు తీసుకెళ్లారు. కానీ ఈ గ్రామానికి చెందిన వారిని మాత్రం తీసుకెళ్లలేదు. ఏ యూనిఫారాలు తొడిగినా ఈ వృద్ధులను నక్సలైట్లని పత్రికల ముందు బుకాయించలేరు కనుక ఈ శవాలను వదిలేసి వుంటారు. ఇంత మందిని చంపిన పోలీసులు మరికొంత మందిని పట్టుకొని పోయే ప్రయత్నం చేశారు. అయితే మార్గమధ్యంలో మిలీషియా కామ్రేడ్స్ పోలీసులపై కాల్పులు జరిపారు. పోలీసులు ఆత్మరక్షణలో పడిపోగానే అదను చూసి ఈ బంధీలంతా పారిపోయి వచ్చేశారు.

ఇదే రోజు ఉదయం పది, పదకొండు గంటల సమయంలో గట్టపాడు అనే గ్రామంపై పోలీసులు దాడి చేసి పద్దం దేవాల్ (25), సోడి మాసాల్ (20), పొజ్జాల్ (15) లను పట్టుకెళ్లారు.

దేవాల్ భార్య దేవే, తల్లి సోమ్డి, నాయనమ్మ భీమే అతన్ని విడిపించుకోవడానికి తీవ్రంగా పోరాడారు. కానీ ఫలితం లేకపోయింది. మనవడిని వదలమని గట్టిగా అడిగినందుకు వృద్ధురాలు భీమేను పోలీసులు విచక్షణారహితంగా కొట్టారు.

గట్టపాడులో దాడి జరిగిన సమయంలోనే పాలచెలిమలోనూ దాడి జరిగింది. పోలీసులు గ్రామంలోకి అడుగుపెట్టగానే 16మంది పురుషులను పట్టుకొని ఒక చోట కుప్పేసి విచక్షణారహితంగా కొట్టి పట్టుకుపోయే ప్రయత్నం చేశారు. అయితే వాళ్లందరి తల్లులూ, భార్యలు అక్కడికి వెళ్లి తమవాళ్లను వదిలేయాలని ఉదయం పది, పదకొండు గంటల నుండి పట్టువిడవకుండా ఆందోళన చేశారు. దాంతో పోలీసులు పట్టుకున్నవారినందరినీ వదిలేయక తప్పలేదు. మొదట వచ్చిన ఈ పోలీసులు ఊరు వదిలిపోతుండగా మరో వైపునుంచి దాదాపు సాయంత్రం 5 గంటలకు ఇంకో బ్యాచ్ పోలీసులు వచ్చారు. వాళ్లు వస్తూ వస్తూనే సిన్నాల్(35), శనేష్(43), అడమాల్(35) లను పట్టుకెళ్లారు.

గట్టం, పాలచెలిమలలో పట్టుకున్నవారిలో అడుమాల్‌ను మినహా మిగతా అయిదుగురిని నల్లబెల్లి–గొల్లపెల్లి మధ్యన, రోడ్డు సమీపంలో చంపేశారు.

గట్టంపాడు, పాలిచెలిమ మృతుల బంధు మిత్రులు శవాలకోసం కుంటకు వెళ్లి పోరాడారు. కానీ పోలీసులు శవాలను ఇవ్వడం కాదుకదా కనీసం చూపకుండా తామే పూడ్చిపెట్టారు. ఇవన్నీ ఒక్క రోజు ఆపరేషన్‌లో జరిగిన దారుణాలు. ఇటువంటి దారుణాలు ఈ ఘటన కంటే ముందూ తరువాత అనేకం జరిగాయి. వాటినీ చూద్దాం.

గ్రీన్‌హంట్‌లో భాగంగా మొట్ట మొదట బీజాపూర్ జిల్లాలోని మిర్తూర్ ఏరియాలో మూడు, నాలుగు రోజులపాటు ఆపరేషన్ చేపట్టారు. సింగం మడుగుదే కోబ్రాల మొదటి ఆపరేషన్‌గా ప్రభుత్వం చెప్పుకుంది కానీ మిర్తూర్ ఏరియాలో జరిగిన ఈ ఆపరేషన్‌లో కూడా కోబ్రాలు పాల్గొన్నారు. ఈ ఆపరేషన్‌లో వెచ్చం, ఔక్యం, ఊరెం గ్రామాల మీద దాడులు చేశారు. ఆగస్టు 10న సంతకు వెళ్తున్న ఆరుగురిని వెచ్చం ఔక్యం గ్రామాల మధ్య కాల్చి చంపారు. వీరిలో వెచ్చం గ్రామానికి చెందిన ఓయం సాగర్(30), ఔక్యం గ్రామానికి చెందిన తెలుగు పండ్రాల్(25), ఇదే గ్రామానికి చెందిన హప్క లింగు(25), ఏటెపాడు గ్రామానికి చెందిన తాతి లక్కు(25), ఇదే గ్రామానికి చెందిన తాతి ఐతు(45), తిమ్మెనార్ గ్రామానికి చెందిన కారం సోమ్లి(16)లు వున్నారు. ఇందులో కారం సోమ్లి ఒక్కతే దళ సభ్యురాలు. మిగతా వాళ్లంతా ఆమాయక గ్రామీణులే. సోమ్లి కూడా పోలీసులకు దొరికిన సమయంలో సాధారణ దుస్తుల్లో నిరాయుధంగా వుంది. ఆమెను అరెస్టు చేసే అన్ని అవకాశాలు వున్నప్పటికీ పోలీసులు దారుణంగా కాల్చి చంపారు.

సెప్టెంబర్ 7న దంతెవాడ జిల్లాలోని దువ్వల్‌కర్క గ్రామంలో కుంజం భీమాను కాల్చి చంపారు. సెప్టెంబర్ 10న జేగురుగొండ ఏరియాలోని గొల్లగూడెం గ్రామంపై దాడిచేసి సోడి సన్నాల్ (25), సోడి భీమాల్ (30), సోడి ఐతే (30), మాడివి దేవాల్ (50)లను కాల్చి చంపారు. ఇందులో మాడివి దేవాల్ మృతదేహాన్ని చంపిన చోటే వదిలేసి మిగితా ముగ్గుర్ని పట్టుకెళ్లి ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు ప్రకటించారు. ఈ ముగ్గురు కూడా దగ్గరి బంధువులే. 50 ఏళ్ల మాడివి దేవాల్‌ను నక్సలైటని నమ్మించడం కష్టం కాబట్టి అతని శవాన్ని పట్టుకెళ్లలేదు, మరణాన్నీ ప్రకటించలేదు.

అక్టోబర్ 1న గొంపాడు, చింతగుప్ప, నులకతోగు, వెలిపొచ్చా, బండారుపాదరు గ్రామాలపై పోలీసులు దాడి చేశారు. వింజరం పోలీస్ క్యాంపు బెజ్జి, కుంట పోలీస్ స్టేషన్ల నుంచి నాలుగు బ్యాచ్‌లుగా (600–800) వచ్చిన బలగాలు ఈ వూరిపై దాడి చేశాయి. పోలీసులు దాడిచేసిన రోజు ఈ ఊళ్లో ప్రజలు ఏదో పండుగ జరుపుకుంటున్నారు. పండుగ కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి ఈ ఊరికి బంధువులు కూడా

వచ్చారు. పండగ సంబరాలు ముగిసీ ముగియకముందే ఈ ఊరిపై దాడి జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఈ గ్రామానికి చెందిన మాడివి బజార్ (40), మాడివి సుబ్బా (35), మాడివి ముత్తి (10), మాడివి ఎంకా (50), సోయం సుబ్బా (20), సోయం జోగి (18), కర్టెం కన్నీలు మరణించారు. వీరిలో సోయం సుబ్బా, సోయం జోగిలు నూతన దంపతులు. వాళ్ల పెళ్లయి నెలకూడా దాటలేదు. కాగా కర్టెం కన్ని చంటిబిడ్డ తల్లి. ఈ కాల్పుల్లో ముత్తి అనే పదేళ్ల పసిపాప కూడా కనుమూసింది. పసిపిల్లలా, ముసలివాళ్లా అనే విచక్షణ లేకుండా కనబడ్డవాళ్లనల్లా కాల్చి చంపిన ఫలితమిది. ఈ గ్రామస్తులతో పాటు ఈ ఊరికి ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు గ్రామమైన గోపాలపురం నుంచి చుట్టపు చూపుగా వచ్చిన మాడివి దేవాల్ కూడా ఈ కాల్పుల్లో మరణించారు.

చింతగుప్ప మీద చేసిన దాడిలో కర్టెం ముత్తా చనిపోయాడు. అంతేగాక కూనదబ్బా అనే గ్రామం నుండి చింతగుప్పకు చుట్టపు చూపుగా వచ్చిన ముసకి దేవా కూడా మరణించాడు. ఇతను కూనదబ్బాకు సర్పంచ్‌గా వుండేవాడు. వీరితోపాటు వెలుపొచ్చ గ్రామంపై చేసిన దాడిలో కుంజెం అర్లి, నులకతోంగు గ్రామంపై చేసిన దాడిలో ముసాకి మూక మరణించాడు.

ఈ దాడిలో కర్టెం కన్నిని పొట్టన పెట్టుకున్న పోలీసులు ఆమె కూతురు తొమ్మిది నెలల పసిపాప పట్ల అత్యంత ఘోరంగా ప్రవర్తించారు. ఈ పాప చేతిని నేల మీద పెట్టి బూటు కాళ్లతో వేళ్లను నలిపివేశారు. ఈ పాప నోటిపై తుపాకి బట్‌తో గుద్దారు. ఫలితంగా పెదవులు రక్తసిక్తమయ్యాయి. దానితో తల్లినీ, తల్లి పాలను కోల్పోయిన ఈ పాపకు పోత పాలు తాగడం కూడా దుస్సాధ్యమయిపోయింది. ఈ పాపతోపాటు సోడి సంతో అనే మహిళను కూడా పోలీసులు గాయపర్చారు. అంతేగాక ఈ ఊళ్లో రెండు ఇండ్లను తగులబెట్టి పంతొమ్మిది వేల రూపాయలు ఎత్తుకెళ్లిపోయారు. మరెన్నో కోళ్లను కూడా పోలీసులు ఎత్తుకుపోయారు. చింతగుప్పలో కూడా 13 సంవత్సరాల మాడివి భీమెకు మెడలో తూటా తగిలి చావుబతుకుల మధ్య వుంది. ఈ ఊళ్లో మొత్తం 60 వేల రూపాయలు ఎత్తుకుపోయారు. ఒక ఇల్లును తగులబెట్టారు. ఒకే రోజు ఇంత మందిని పొట్టనపెట్టుకున్న పోలీసులు కనీసం దీన్ని బూటకపు ఎన్‌కౌంటర్‌గానైనా ప్రకటించలేదు.

అక్టోబర్ 7న కములూరు గ్రామంలో తిమ్మెనార్ గ్రామానికి చెందిన మడకం రాజు(20) అనే విప్లవ విద్యార్థి సంఘ కార్యకర్తను పట్టుకొని కాల్చి చంపారు. అక్టోబర్ 13న కుతుల్ లక్కా గ్రామానికి చెందిన పొడియం సొమ్డు(45)ను పట్టుకొని కాల్చి చంపారు. అలాగే కంకగూడెం గ్రామంలో అక్టోబర్ 17న కోవాసి సుక్‌రాం(45), మడకం సన్ను(45)లను కాల్చి చంపారు.

అక్టోబర్ 24న దంతెవాడ జిల్లా ఊసూరు ఏరియాలోని పూజారి కాంకేర్, గుంజూరు, మారుదుబాక, పూసుబాక, మురుకుం, గగన్‌పల్లి, సింగం గ్రామాలపై పోలీసు దాడి జరిగింది. ఊసూరు, బాసగూడెం పోలీసు క్యాంపుల నుంచి నాలుగు బ్యాచ్‌ల కోబ్రా, కోయ కమాండో, ఎస్.పి.ఒ.లు ఈ గ్రామాల మీద దాడి చేశారు. ఈ దాడిలో గుండం గ్రామానికి చెందిన మాడివి ఉంగాల్ అనే యువకుడిని పూసుబాకకు వెళు తుండగా దారిలో కాల్చిచంపారు. ఈ సంఘటనలో ఇదే గ్రామానికి చెందిన కములు అనే అతను గాయపడ్డాడు.

పూజారి కాంకేర్ గ్రామానికి చెందిన కలుము గంగిని అత్యాచారం చేసి దారుణంగా చంపేశారు. అదే విధంగా గుంజూరు గ్రామానికి చెందిన ముసాకి చుక్కాను మరొక యువకుడితో కలిపి చంపేశారు.

అయిదుగుర్ని చంపిన పోలీసులు ముగ్గురు యువకుల శవాలను తీసుకెళ్లి, మిలిటరీ డ్రెస్సులు తొడిగి రెండు వేరు వేరు ఎన్‌కౌంటర్లలో ముగ్గురు నక్సలైట్లు చనిపోయినట్లుగా ప్రకటించారు. మహిళ హత్యను మాత్రం ప్రకటించలేదు. అయిదారుమంది పిల్లలకు తల్లయిన ఈ నడీడు మహిళను నక్సలైటని నమ్మించడం కష్టం కాబట్టి పోలీసులు ఆమె శవాన్ని తీసుకెళ్లి వుండరు. మృతుల్లో గుండం గ్రామానికి చెందిన వుంగాల్ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. తండ్రి గత సంవత్సరం పాము కరిచి చనిపోయాడు. జుడుం దాడి భయానికి అడవిలో పడుకొని వుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇక ఆ తల్లికి మిగిలింది ఉంగాల్ ఒక్కడే. ఇప్పుడు ఆ ఆధారం కూడా ఆమె కోల్పోయింది. కొడుకు శవాన్ని తెచ్చుకోవడానికి ఆ తల్లి బాసగూడెం వెళ్లింది. రెండు రోజులు అక్కడే వుండి ప్రాధేయపడినా, పోరాడినా ఆమెకు శవాన్ని ఇవ్వలేదు. ఆఖరికి 15 వేల రూపాయలు లంచంగా ఇస్తే శవాన్ని ఇస్తామని బేరం పెట్టారు. 15 వేలు ఇచ్చుకోలేని ఆ పేద తల్లి కొడుకును ఆఖరి చూపులైనా చూసుకోకుండానే పుట్టెడు శోకంతో వెనుతిరిగింది.

గుంజూరు వద్ద చంపిన ఇద్దరు యువకులను కొండపల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టుగా ప్రకటించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇక మోటార్ సైకిల్ దొరికినట్టుగా కూడా ప్రకటించారు. నిజానికి ఈ మోటార్ సైకిల్ పూసుబాక గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే దుకాణాదారుడిది. సత్యనారాయణ కొడుకు గణేష్ మోటార్ సైకిల్ మీద తమ గ్రామానికి వస్తూ పోలీసులను చూసి మోటార్ సైకిల్‌ను వదిలేసి పారిపోయాడు. ఆ మోటార్ సైకిల్‌ను దొంగిలించి నక్సలైట్లదని పోలీసులు ప్రకటించారు.

ఇలా అయిదు మంది ప్రాణాలను తీసిన పోలీసులు మరో అయిదుగురు వ్యక్తులను మాయం చేశారు. ఇందులో ఇద్దరు సింగం గ్రామస్తులు కాగా ఇద్దరు పూజారికాంకేర్ గ్రామస్తులు.

ఇంకా ఈ సందర్భంగా కొన్ని ఇండ్లను తగులబెట్టారు. కోళ్లు, పావురాలను ఎత్తుకెళ్లారు. 33 వేల రూపాయలను ఎత్తుకెళ్లారు. మంచి బట్టలనుసైతం ఎత్తుకెళ్లారు.

దంతెవాడ జిల్లాలోని కట్టెకళ్యాణి ఏరియాలో దూలాల్, బండి అనే డి.ఎ.కె.ఎం.ఎస్. సంఘ నాయకులను మాయం చేశారు. ఇంకా సెప్టెంబర్ నెలలో బీజాపూర్ జిల్లాలోని మద్దేడ్ ఏరియా గ్రామాలైన బెల్లం నేంద్ర, గొట్టోడులపై అక్టోబర్ 14న దాడిచేసి 15 ఇండ్లను కాలబెట్టారు. గంగులూరు ఏరియాలోని మన్‌కేలి, కోర్మ గ్రామాల్లోను కొన్ని ఇండ్లను తగులబెట్టారు. సెప్టెంబర్ ఆఖరులో దంతెవాడ జిల్లాలోని దర్భ ప్రాంతంలోనూ కొన్ని ఇండ్లను తగులబెట్టారు. నవంబర్ 9న కిష్టారం ఏరియా పాలోడు, టెట్టెమడుగు గ్రామాలపై దాడి చేసి ఏడుగురు ప్రజలను చంపారు. నల్గురు మహిళలను అత్యాచారం చేశారు. 92 ఇండ్లను కాలబెట్టారు. ఇదే రోజున బీజాపూర్ జిల్లాలోని నేషనల్‌పార్క్ ఏరియా కచలారం గ్రామంపై దాడి చేసి ఇద్దరు పురుషులను చంపేశారు.

అలాగే డిసెంబర్ 2న ఇదే గ్రామంపై దాడి చేసి ఆ గ్రామానికి పని మీద వెళ్లిన బుద్రాం అనే సమీప కొరంజల్ గ్రామస్తుడిని పట్టుకొని కాల్చి చంపారు. ఇతను సంఘనాయకుడు. ఇదే సందర్భంగా కుమ్మాల్ అనే కచలారం గ్రామానికి చెందిన సంఘనాయకుడిని పోలీసులు పట్టుకెళ్లారు. పైన పేర్కొన్న ఘటనలు సమాచారం వున్నవి మాత్రమే. ఇంకా సమాచారానికి అందని ఘటనలు మరెన్ని వున్నాయో.

ఇలా మొత్తంగా ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ప్రకటించిన తర్వాత ఆగస్టు 10 నుండి మొదలయిన దాడిలో డిసెంబర్ 2 వరకూ దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లో ప్రభుత్వ సాయుధ బలగాలు 52 మందికి పైగా ప్రజలను దారుణంగా హత్య చేశాయి. వీరిలో ఏడుగురు మహిళలు, ఒక బాలిక, ఒక బాలుడు (పొజ్జాల్) వున్నారు. పోలీసులు పొట్టన పెట్టుకున్న వారిలో ఇద్దరు మాత్రమే (కారం సోమ్లి, మడకం రాజు) వృత్తి విప్లవకారులు. వీరిద్దర్ని కూడా నిరాయుధంగా వున్నప్పుడే పట్టుకొని కాల్చిచంపారు. ఇక మిగిలినవారంతా అమాయక గ్రామీణులే. కాగా పలువురు గ్రామీణులను పోలీసులు మాయం చేశారు. తొమ్మిది మంది మహిళలను అత్యాచారం చేశారు. ఎందరినో కొట్టారు. తుపాకులతో కాల్చి గాయపర్చారు. 13 ఏళ్ల మాడివి భీమె కూడా గాయపడ్డం గమనార్హం. ఇక తొమ్మిది నెలల పాపను పోలీసులు పట్టుకొని పరమ క్రూరంగా హింసించడం, గాయపర్చడం వారి అమానుషత్వానికి పరాకాష్ట.

ప్రభుత్వం తలపెట్టిన దాడి ప్రారంభంలో వుండగానే ఇంతటి అమానుషకాండ జరిగింది. ఇక దాడి ఉధృతం అయితే ఇక్కడ ఆదివాసీ జాతి హననం జరుగుతుందనడంలో సందేహంలేదు. సామ్రాజ్యవాదులకూ, బహుళజాతి సంస్థలకూ ఇక్కడి అటవీ సంపదను ధారాదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నందువల్లే, ఈ అడవి మాదే అని నినదిస్తున్నందువల్లే ఈ ఆదివాసీ ప్రజానీకంపై పాలకవర్గాలు ఇంతటి అమానుషకాండను తలపెట్టినయి. ఈ ప్రజలకు అండగా నిలబడ్డందుకే మావోయిస్టు పార్టీపై కక్షగట్టింది. స్వాతంత్ర్యం వచ్చిందని ప్రకటించుకొని 60 ఏళ్లు దాటిపోయినా ఏనాడూ ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిని పాలకవర్గాలు పట్టించుకోలేదు. కానీ ప్రస్తుతం 'అభివృద్ధి' జపం చేస్తూ, అభివృద్ధికి ఆటంకంగా వుంది కనుక మావోయిస్టు పార్టీని అణచివేస్తామని ప్రకటిస్తోంది. నిజానికి నేడు దేశం ముందు ఎన్నో పెను సవాళ్లు వున్నాయి. రోజు రోజుకు పేదరికం పెరిగిపోయి ప్రజల జీవన ప్రమాణాలు అడుగంటుతున్నాయి. నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి చావులు, అనారోగ్యం, అవిద్య, అభద్రత, అవినీతి, ఆహార కొరత, కరువు, నీటి ఎద్దడి వంటి ఎన్నో సమస్యలతో ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం దేశాన్ని కుదుపుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమస్యలను పరిష్కరించే శక్తీ, చిత్తశుద్ధి ఈ రెండూలేని పాలకవర్గాలు ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం నక్సలైట్ సమస్యను భూతద్దంలో పెట్టి చూపిస్తూ వామపక్ష తీవ్రవాదం మాత్రమే నేడు దేశం ముందున్న పెను సవాల్‌గా దుష్ప్రచారం చేస్తున్నది. మావోయిస్టు పార్టీని అణచివేసే సాకుతో పెద్ద ఎత్తున ప్రభుత్వ సాయుధ బలగాలు ఈ ప్రాంతంలోకి అడుగుపెట్టి ఇక్కడి ప్రజల్ని విచక్షణారహితంగా చంపుతూ, సర్వం విధ్వంసానికి పాల్పడుతూ, ఒక భయానక, బీభత్స వాతావరణాన్ని సృష్టించి, ఈ గడ్డ నుంచి ప్రజలను తరిమెయ్యాలనే కుటిల పథకాన్ని సామ్రాజ్యవాదుల అండదండలతో ప్రభుత్వాలు రచించాయి. ఈ పథకాన్ని ఓడించాల్సిన తక్షణ అవసరం నేడు దేశ ప్రజలూ, ప్రజాస్వామికవాదులందరిపైనా వుంది. ఈ అడవి మాదే అని నినదిస్తోన్న ఈ ఆదివాసీల పోరాటం కేవలం వాళ్లకు సంబంధించింది మాత్రమే కాదు, ఒక ప్రాంతానికే పరిమితమైనదీకాదు. దేశాన్ని దోచుకుంటున్న సామ్రాజ్యవాదులకూ, దళారీ పాలకులకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన ఈ పోరాటం దేశ సార్వభౌమత్వానికీ, స్వాతంత్ర్యానికీ, స్వావలంబనకూ, స్వయంప్రతిపత్తికి సంబంధించిన విషయం. కనుక ఈ పోరాటానికి మద్దతుగా నిలబడడం, ఈ పోరాటంలో భాగం కావడం, ఈ పోరాటంపై పాలకవర్గాలు తలపెట్టిన దమనకాండను వ్యతిరేకించడం ప్రజల ముందున్న కర్తవ్యం. ❍

# కోకవాడ సామూహిక హత్యాకాండను ఖండించండి!

శత్రువు తన బహుముఖ దాడులలో భాగంగా గత ఏప్రిల్ నుండి దర్భ డివిజన్‌లో సి.ఆర్.పి.ఎఫ్., జిల్లా బలగాలు, ఎస్పీవోలు, కోయ కమాండో బలగాల ద్వారా గ్రామాలపై దాడులు చేసి సంఘాలలో పని చేస్తున్నారని, పార్టీకి సహకరిస్తున్నారని ప్రజలను హింసించడం, వేధించడం, అరెస్టు చేసి జైలుకు పంపడం, బూటకపు ఎదురుకాల్పుల్లో చంపడం సాధారణ విషయంగా మారింది. ముఖ్యంగా గ్రామాల్లో తన ఇన్ఫార్మర్ నెట్ వర్క్‌ను పెంచుకొని దాని ద్వారా పార్టీని, దళాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఇలాంటి పరిస్థితిలో శత్రువును దెబ్బ తీయాలనే ఎత్తుగడల ఎదురుదాడి కేంపెయిన్‌లో భాగంగా కోకవాడ గ్రామ పరిసరాల్లోకి జూన్ 20న పి.ఎల్.జి.ఎ. శత్రువును రప్పించి చేసిన ఆంబూష్‌లో 11 మంది సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు చావగా 8 మంది గాయపడ్డారు.

ఈ దెబ్బతో పిచ్చెత్తిన పోలీసులు కనిపించిన ప్రతి వ్యక్తిని చంపాలనే లక్ష్యంతో మరునాడు (జూన్ 21) ఉదయం కోకవాడ పరిసర గ్రామాలకు వచ్చారు. ఈ సమయంలో కోకవాడ గ్రామానికి చెందిన ఒక ముసలి రైతు రోజు మాదిరిగానే సమీపంలోని పొలాల్లో పశువులను మేపుతుండగా పోలీసులు అతనిపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో అతని బర్రె చనిపోగా ఆ రైతు గాయాలతోనే పరుగెత్తి ప్రాణాలు దక్కించుకున్నాడు. అలాగే బస్తర్ జిల్లా దర్భా బ్లాక్ సొతునార్ గ్రామానికి చెందిన దేవూరాం (40) వాగా (30) లకుమా(35) సుకాలు (35) భీమా సంపత్ (32) అనే అయిదుగురు రైతులు పక్కనే గల ఒడిషాలోని బేజావాడ గ్రామంలో జరిగే సంతలో ఎడ్లు కొనుక్కురావడానికి పోయి, ఎడ్లు దొరకక పోవడంతో చేపలు పట్టే వలలు కొనుక్కుని తిరిగి వస్తుండగా వారిని కోకవాడ సమీపంలో పట్టుకొని పోలీసులు నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారు. ఇదే సొతునార్ గ్రామానికి చెందిన కములూ (40) పూసుపాక గ్రామం నుండి ఈతకల్లు కొనుక్కొచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో అమ్మి జీవనం సాగించేవాడు. ఇతను కూడా ఆ రోజు ఉదయం పూసుపాక వెళ్తుంటే ఆంబుష్ స్థలానికి ఒకటిన్నర కిలో మీటర్ల దూరంలో ఆయనను కాల్చి చంపి శవాన్ని తెచ్చి ఆంబుష్ స్థలంలో పడేశారు.

ఇదే విధంగా దంతెవాడ జిల్లా చిందిగఢ్ బ్లాక్ కిందర్‌వాడ గ్రామానికి చెందిన రాంవిలాల్ (30)ను పొలంలో వడ్లు అలికి తిరిగి వస్తుండగా పట్టుకొని కాల్చి చంపారు. ఈ విధంగా అమాయక ప్రజలను దారుణంగా చంపి, అంబూష్ పార్టీపై పోలీసులు తిరిగి చేసిన ఫైరింగ్‌లో ఏడుగురు నక్సలైట్లు చనిపోయారని బుకాయించారు.

చనిపోయిన ఏడుగురి శవాలను తోంగుపాల్ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి, చనిపోయింది నక్సలైట్లని బయటి ప్రపంచాన్ని నమ్మించడానికి, శవాలకు మిలటరీ డ్రెసులు తొడగడానికి ఏర్పాట్లు చేస్తూ, అన్ని శవాలకు నక్సల్ అని స్టిక్కర్ అంటించారు.

ఈ వార్త ఆ ప్రాంతంలోని గ్రామాలకు, మృతుల కుటుంబాలకు వెంటనే వ్యాపించింది. వెంటనే చనిపోయిన వారిలో తమ వారు, తమకు తెల్సినవారు ఎవరన్నా ఉన్నారేమో అని చూడడం కొరకు వివిధ గ్రామాల ప్రజలు, మృతుల కుటుంబసభ్యులు తోంగుపాల్ పోలీసుస్టేషన్‌కు వెళ్లారు. అయితే శవాలను ప్రజలు చూడకుండా పోలీసులు అడ్డుకొని ముందుకు వస్తే కాల్చేస్తామని బెదిరించారు. అయినా ప్రజలు భయపడకుండా ముందుకు వెళ్లి శవాలను గుర్తించారు. మృతుల్లో నక్సలైట్లు లేరనీ వారందరూ సాధారణ రైతులనీ వారిని అన్యాయంగా చంపారని పోలీసులతో వాదనకు దిగి శవాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనితో గత్యంతరం లేని పోలీసులు అప్పటి వరకు మృతులు నక్సలైట్లు అని నమ్మించడానికి చేసే ఏర్పాట్లను ఆపుకొని శవాలను మృతుల కుటుంబ సభ్యులకు ఇచ్చారు.

మరునాడు (22న) శవాలకు దహన సంస్కారాలు అయిపోయిన తర్వాత అన్ని పార్టీల నాయకులు కలిసి చర్చించుకొని ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా 23న బంద్ పాటించాలనీ, ఈ ఘటనపై న్యాయవిచారణ జరిపి దోషులను శిక్షించాలనే డిమాండ్‌తో 29న తోంగుపాల్ పోలీస్ స్టేషన్ ముట్టడించి రోడ్డు దిగ్బంధనం చేయాలని నిర్ణయించుకొన్నారు.

దీని ప్రకారం 23న బస్తర్ జిల్లాలోని కేశ్లూర్, తోంగుపాల్, కామానార్, వేంగుర్, దర్భా, దంతెవాడ జిల్లాలోని తోంగుపాల్, చిందిగఢ్, కుకనార్, సుకుమా బ్లాక్‌లలో బంద్ సంపూర్ణంగా జరిగింది. దుకాణాలు, హోటళ్లు పూర్తిగా మూసేశారు. ప్రత్యేకించి జగదల్‌పూర్ నుండి 15 కిలోమీటర్ల దూరంలో గల తోంగుపాల్ బ్లాక్ కేశ్లూర్‌లో అన్ని దుకాణాలు, హోటళ్లు స్వచ్ఛందంగా మూసేశారు. పోలీసులు వచ్చి బెదిరించినా తెరవకుండా బంద్‌కు మద్దతు ఇచ్చారు. దర్భా బ్లాక్‌లోని నామా, పెదరాసులలో వారపు సంతలు కూడా బంద్ అయ్యాయి.

*(తరువాయి 11వ పేజీలో....)*

# 2009-10 కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు

# నయా ఉదారవాద సంస్కరణలకు, వినాశనానికి రహదారులు

ఆంధ్ర ప్రదేశ్‌లో లాగే కేంద్రంలో కూడా పాత ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వచ్చింది. కొత్తదల్లా ఆర్థిక మంత్రి మారడమే. కానీ ఆర్థిక మంత్రులిద్దరూ కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే. రెండవ దఫా అధికారంలోకి వచ్చిన యు.పి.ఎ. ప్రభుత్వం ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో తన కొత్త ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ ద్వారా 2009-10 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇది కొత్త తరహా బడ్జెట్ అంటే, కాంగ్రెస్ కొత్త విధానాలను అవలంభించిందను కోవాలా? అటువంటిదేమీ జరగలేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఆరవ బడ్జెట్ అంతే. ఆమ్ ఆద్మీ (సగటు మనిషి) బడ్జెట్ అంటున్న ఈ బడ్జెట్ పథకం ప్రకారం కార్పోరేట్లకు, సట్టా వ్యాపారులకు, ఉన్నత మధ్య తరగతికి పంచ భక్ష్య పరమాన్నాలు పంచి, సగటు మనిషికి గుప్పెడు మెతుకులు కూడా దొరకకుండా పచ్చి దగా చేసిన బడ్జెట్. అతి త్వరలో ఈ బడ్జెట్ దుష్పరిణామాలు సంభవిస్తాయి. కార్పోరేట్లకు పన్ను రాయితీలు ప్రకటించి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు తలుపులు బార్లా తెరిచి, రక్షణ కేటాయింపులను విపరీతంగా పెంచివేసిన బడ్జెట్ ఇది. ఆమ్ ఆద్మీ బడ్జెట్ అంటున్న ఈ బడ్జెట్ ఖచ్చితంగా పాలకవర్గాలకు మేలు చేసి, సగటు మనిషికి చిప్ప చేతికిచ్చేదే. ఇది పైకి చూడ్డానికి స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు ఆమ్ ఆద్మీకి మేలు చేసే బడ్జెట్ లాగానే కన్పిస్తుంది. కానీ కోటీశ్వరులకు కావాల్సినన్ని తాయిలాలు అందిస్తున్నది. బడ్జెట్‌లోని ప్రధాన ప్రతిపాదనలను పరిశీలిస్తే ఆమ్ ఆద్మీ నోట్లో మట్టిగొట్టి, ప్రపంచీకరణ, ఉదారీకరణ, ప్రవైటీకరణలకు అనుకూలమైన నయా ఉదారవాద ఎజెండాను అమలు చేసే కుట్ర స్పష్టంగా కన్పిస్తుంది. 2009-10 బడ్జెట్‌ను పరిశీలించే ముందు ఈ ప్రభుత్వ ఆర్థిక విధానానికి సంబంధించిన మౌలికాంశాల్ని చూద్దాం.

బడ్జెట్ సమావేశాలకు ముందు రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తన ప్రసంగంలో యు.పి.ఎ. ప్రభుత్వ సంస్కరణలనుకూల విధానాలను స్పష్టంగా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆదేశాలకు తలొగ్గుతూ యు.పి.ఎ. ప్రభుత్వం తన వందరోజుల పాలన ఎజెండాను సమర్పించింది. అందులో ప్రధానంగా నయా ఉదారవాద సంస్కరణలు, మావోయిస్టులు లక్ష్యంగా అంతర్గత భద్రతా యంత్రాంగాన్ని పటిష్టం చేసే రెండు కీలకమైన పథకాలున్నాయి. ప్రపంచవ్యాప్త ఆర్థిక సంక్షోభంతో ప్రస్తుత ఆర్థిక సంస్కరణల విధానం అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు గురవుతున్నది. కానీ, 2009-10 బడ్జెట్ సమర్పణకు నాలుగు రోజుల ముందు యు.పి.ఎ. ప్రభుత్వం సమర్పించిన 2008-09 ఆర్థిక సర్వే అది అమలు చేయబోయే ఆర్థిక విధానాలను వెల్లడిస్తున్నది. అందుకే, దీని మీద బడ్జెట్ సమావేశాల్లో ఎక్కువ రభస జరక్కుండా ముందుగానే సమర్పించింది.

ప్రణబ్ ముఖర్జీ తన బడ్జెట్ ప్రసంగంలో ఆమ్ ఆద్మీ బడ్జెట్‌గా చూపించడానికి చాలా తెలివిగా సంస్కరణల మీద ఎక్కువగా నొక్కి చెప్పకుండా దాటవేశాడు. కాని 2008-09 ఆర్థిక సర్వే కాంగ్రెస్ అమలుచేయబోయే విధానాలకు స్పష్టమైన నిదర్శనం. ఇంకా ఆర్థిక సర్వే 'అన్నింటా వృద్ధి' అని పాత పాటే పాడింది. 2008-09 ఆర్థిక సర్వేలోని రెండవ అధ్యాయంలో సవాళ్ళు, విధాన ప్రతి స్పందన, మధ్యంతర ప్రతిపాదనలు", "ద్రవ్యలోటు లేని నూతన లక్ష్యం", పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా సంవత్సరానికి కనీసం 25 వేల కోట్ల రూపాయలు సృష్టించే పథకం లాంటి పెద్ద పెద్ద శీర్షికలున్నాయి. ఇందులో బ్యాంకు నిబంధనల సవరణ బిల్లు 2005, పెన్షన్ నిధుల క్రమబద్దీకరణ, అభివృద్ధి అధికార బిల్లు 2005, ముందస్తు కాంట్రాక్టుల (క్రమబద్దీకరణ) సవరణ బిల్లు 2006, బీమా నియమాల (సవరణ) బిల్లు 2006 వంటి వాటిని కూడా కలిపి చెప్పింది. ఇంకా బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల వాటాధనాన్ని పెంచటం ( 49 శాతం వరకూ), విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెంచటం, రక్షణ రంగ పరిశ్రమల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 49 శాతం వరకు పెంచడం, ముందస్తు కాంట్రాక్టుల మీద నిషేధాన్ని ఎత్తివేయడం, (ఇది ఆహార ధాన్యాల సట్టా వ్యాపారానికి, అదుపు లేని ధరల పెరుగుదలకు కారణమవుతుంది), బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని పెంచి పెద్ద యెత్తున విదేశీ బ్యాంకుల ప్రవేశానికి ద్వారాలు తెరవటం, పాత చమురు బావులను ప్రైవేటు రంగానికి అప్పగించటం, అణు ఇంధన రంగంలోకి విదేశీ పెట్టుబడులతో సహా ప్రైవేటు కార్పోరేట్లను ఆహ్వానించటం, ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడుల ఉపసంహరణను వేగిర పరచే దివాలాకోరు చట్టాన్ని తీసుకురావటం వంటి సలహాలు కూడా 2008-09 ఆర్థిక సర్వేలో వున్నాయి. ప్రజావ్యతిరేక రోడ్ మ్యాప్ అయిన 2008-09 ఆర్థిక సర్వేలోని పథకాలకు తోడు యు.పి.ఎ. ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలని చూస్తున్న వాటిలో మరికొన్ని దుర్మార్గమైన పథకాలు కూడా వున్నాయి. అవి:

1. బీమా, రక్షణ రంగాల్లో 49 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ద్వారాలు తెరవటం

2. రైల్వేలు, బొగ్గు, అణు ఇంధన రంగాలపై ప్రభుత్వ ప్రత్యేక నియంత్రణను తొలగించటం

3. నవరత్న సంస్థలు కాని లాభదాయకమైన సంస్థల్లో 10 నుండి 15 శాతం వాటాలు అమ్మటం. నష్టాల్లో కూరుకున్న సంస్థల నుండి ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరించటం

4. ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడులు వుపసంహరిచటం ద్వారా 25 వేల కోట్ల రూపాయలు సమీకరించడం

5. 10 నుండి 12 గంటల పనిదినానికి సంబంధించిన పారిశ్రామిక చట్టాల సవరణ, రోజు కూలీ విధానాన్ని చట్టబద్ధం చేయటం

6. ఆదాయపు పన్ను మీద అధిక పన్ను, రుసుము తొలగించటం

7. చక్కెర, ఎరువులపై సబ్సిడీల ఎత్తివేత

8. అంచెలవారీగా కిరోసిన్‌పై సబ్సిడీ ఎత్తివేత

9. ధనిక మధ్య తరగతి కుటుంబాలకు సబ్సిడీకి 6 నుండి 8 గ్యాస్ సిలిండర్లు ఇవ్వటం

10. పెట్రోలు, డీజిల్ ధరలపై నియంత్రణ ఎత్తివేత

ఇదీ యు.పి.ఎ. ప్రభుత్వం అమలు చేయబోయే విధ్వంసకర విధానాల స్వరూపం. అదే విధంగా భారత దేశంలో మావోయిస్టుల నిర్మూలనే ప్రధానంగా, దేశ అంతర్గత భద్రతను పటిష్టం చేయటం అని యుపిఎ ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్న అంశం దాని నయా ఉదార విధానంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది.

సంస్కరణలు ఏ స్థాయిలో అమలు పరచబోతున్నారనేది బడ్జెట్ ప్రసంగంలో వివరించకుండా పథకం ప్రకారం దాటవేశారు. ప్రజానుకూల బడ్జెట్‌గా చూపుతున్న 2009–10 బడ్జెట్‌లో ఆర్థిక సంస్కరణలకు సంబంధించి, దుర్మార్గమైన

---

*(.....9వ పేజీ తరువాయి)*

29 నాడు పోలీసు స్టేషన్ దిగ్బంధనం కార్యక్రమానికి చిందిగఢ్, కువ్వకొండ, కట్టెకళ్యాన్, దర్భా, తోంగుపాల్ బ్లాక్‌ల నుండి 8 వేల మంది ప్రజలు హాజరయ్యారు. ఇందులో మృతుల భార్యా పిల్లలూ, బంధు మిత్రులతో సహా అన్ని పార్టీల, సముదాయాల నాయకులు పాల్గొన్నారు. మృతుల భార్యా, పిల్లలూ, పలువురు నాయకులు పోలీసుల దారుణ హత్యాకాండను ముక్త కంఠంతో ఖండిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపు జాతీయ రహదారి బంద్ అయింది. అనంతరం రాష్ట్ర గవర్నర్‌కు డిమాండ్ల పత్రం అందజేశారు.

కోంట ఎమ్మెల్యే కోవాసీ లక్మా, దంతెవాడ ఎమ్మెల్యే మాడావి భీమా, చిత్రకోట ఎమ్మెల్యే బైదురాం కశ్యప్ ముగ్గురూ కల్సి కోకవాడ ఘటనపై న్యాయ విచారణ జరపాలని ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రజలు పెద్ద ఎత్తున కదిలి ఈ ఘటనను ఖండించడంతో రాజ్యం దోషిగా బహిర్గతమవడంతో బూర్జువా రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేకించి అధికార పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు కూడా ఈ ఘటనను ఖండించ వల్సిన అనివార్యత ఏర్పడింది.

కోకవాడ బూటకపు ఎదురుకాల్పుల ఘటనను ఖండిస్తూ దీనిపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ హత్యాకాండకు నిరసనగా జూలై 7న నిరసన దినం పాటించాలని మావోయిస్టు పార్టీ దర్భా డివిజనల్ కమిటీ తరుపున పిలుపునివ్వడం జరిగింది. అయితే ఇది బంద్‌గా అమలు జరిగింది. రెండు రోజులు కిరందూల్–విశాఖ రైలు నడువలేదు. బస్సులు కూడా బంద్ అయ్యాయి. ఈ బంద్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అయింది.

నక్సలైట్ల పేరుతో ప్రజలపై ఎంతటి దమనకాండను అమలు జరిపినా, చివరికి హత్యలు చేసినా అడిగేవాళ్లు ఉండరనే ధీమాతో పోలీసులు ఈ హత్యలను చేశారు. అయితే తమ హత్యాకాండ బహిర్గతమై, ప్రజల్లో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగడంతో తాము కావాలని రైతులను చంపలేదని నక్సలైట్లతో జరిగిన కాల్పుల్లో ప్రమాదవశాత్తు తూటాలు తగిలి రైతులు చనిపోయారని బుకాయింపు ప్రకటన చేశారు.

కోకవాడ, మదన్‌వేడ ఆంబుష్‌ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మాన్‌పూర్, సుకుమాలను పోలీసు జిల్లాలుగా ఏర్పాటు చేస్తామనీ కోబ్రా కమాండోలను దించుతామని, అదనపు అర్ధ సైనిక బలగాలు, బి.ఎస్.ఎఫ్. బెటాలియన్లను మోహరిస్తామని ప్రకటించింది. మీడియాలో నక్సలైట్లు టెర్రరిస్టులని ప్రచారం చేస్తూ జూన్ 22న పార్టీపై దేశవ్యాప్తంగా నిషేధం ప్రకటించింది. అంటే రాబోయే కాలంలో శత్రువు ప్రజలపై మరిన్ని సింగారం, కోకవాడలాంటి సామూహిక హత్యలు కొనసాగించి ప్రజలను భయాందోళనకు గురిచేయడం ద్వారా ఉద్యమాన్ని బలహీనపరచాలని కలలు కంటున్నాడు.

కానీ అణచివేత ప్రతిఘటనకు దారి తీస్తుందనే చారిత్రక సత్యానికి కోకవాడ సంఘటన తాజా ఉదాహరణగా నిలుస్తుంది.

విధానం వుంది. ఇది ఆర్థిక సర్వేలో సూచించిన చమురు ధరలపై నియంత్రణ తొలగింపు, ఇష్టానుసారంగా చమురు ధరల పెంపు, అంచలవారీగా ఎరువులపై సబ్సిడీ ఎత్తివేత, ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ వంటి నష్టదాయక విధానం. ఆర్థిక వృద్ధి కోసం ఈ బడ్జెట్ బయటి (విదేశీ) పెట్టుబడులకు ద్వారాలు బార్లా తెరిచింది. 'సంస్కరణలు ఒక అంశం కాదు, అదొక క్రమం' అని ప్రణబ్ ముఖర్జీ తెలివిగా దాటవేస్తున్నాడు. ఆ విధంగా ఇక ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ నిరాటంకంగా సాగుతుంది. ద్రవ్య విధానాన్ని 13వ ఆర్థిక సంఘం సిఫారసుల తర్వాత తిరిగి నిర్వచిస్తారు. చమురు ధరలపై నియంత్రణ తొలగింపును నిపుణుల కమిటీకి అప్పగించటం, ఎరువుల సబ్సిడీల ఎత్తివేతకు ప్రత్యక్ష యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం, స్టాక్ ఎక్స్ఛేంజిల్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహానికి తలుపులు బార్లా తెరవటం వంటివన్నీ యధేచ్ఛగా కొనసాగిస్తారు.

## బడ్జెట్ ప్రతిపాదనలు

యు.పి.ఎ. ప్రభుత్వం ఇంతకు ముందెన్నడూ లేనంత పెద్ద మొత్తంలో 10 లక్షల 28 వేల 032 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. ద్రవ్యలోటు అంచనా 6.8 శాతం. ప్రభుత్వ ఆదాయ, వ్యయాలు చూస్తే ఈ బడ్జెట్ ప్రధానంగా కార్పోరేట్, ఉన్నత మధ్య తరగతి వర్గాలకు అనుకూలంగా వుండి, ఆర్థిక వ్యవస్థను దారుణమైన స్థితికి నెట్టటం ఖాయం. పన్నులు, రెవెన్యూ ద్వారా ప్రభుత్వానికి సమకూరే ఆదాయం 66 శాతం కాగా, మిగతా 34 శాతానికి గాను పెద్ద యెత్తున అప్పుల బేరసారాలపై ఆధారపడాలి. బడ్జెట్‌లో సంస్కరణల ప్రతిపాదనలు స్పష్టంగా కన్పిస్తుంటే, దీన్ని ఆమ్ ఆద్మీ బడ్జెట్‌గా చూపించటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి కేటాయింపు 36 వేల 750 కోట్ల రూపాయలకు పెరిగింది. 50 శాతం మంది గ్రామీణ మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో వున్నారని ఆర్థిక మంత్రి చెప్పాడు. అయితే వీటికి బడ్జెట్‌లో కేటాయింపులు తెగ్గోశారు. బడ్జెట్‌లో భూమి, అటవీ సంబంధ సమస్యల గురించిన ఊసే లేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికి మూడు రూపాయలకు కిలో బియ్యం అందిస్తామని చెప్పారు. కానీ బడ్జెట్‌లో దీనికి కేటాయింపులేమీ లేకుండా ఎలా ఇస్తారో ఆర్థిక మంత్రికే తెలియాలి. వ్యవసాయ రుణాలు సరిగా చెల్లించే రైతులకు వడ్డీ మాఫీ చేస్తామని చెప్పారు కానీ పంట బీమాకు ఎటువంటి పథకాలు ప్రకటించలేదు. కరువు కాటకాలకు గురైన ప్రాంతాలకు ప్రత్యక్ష సహాయలేమీ లేవు. పేదవర్గాలకు ఏవో కొన్ని పాక్షిక ప్రయోజనాలు విదల్చటం తప్ప, ఆమ్‌ఆద్మీ బడ్జెట్ ఆర్థిక సంస్కరణలకే కట్టుబడి వుందనేది స్పష్టం. ఆ పాక్షిక కేటాయింపులైనా చాలా వరకు వాస్తవ రూపం దాల్చలేదు. మధ్యతరగతి వర్గాలకు, సీనియర్ సిటిజన్లకు యిచ్చిన నామమాత్రపు పన్ను విరామాన్ని కార్పొరేట్లకు యిచ్చిన పన్ను పెంపుదల రద్దు, ఫ్రింజ్ బెనిఫిట్ టాక్స్ (కంపెనీ ఉన్నతోద్యోగులకు ఇచ్చే కారు అలవెన్స్, ఇంటి అలవెన్స్ లాంటి ఇతర చిల్లర ఖర్చుల మీద పన్ను) రద్దులు మింగి వేశాయి. పైగా ధనిక వర్గాలు ఉపయోగించే సెట్ టాప్ బాక్స్‌లు, ఎల్.సి.డి. టీవీల వంటి ఉత్పత్తుల మీద ప్రత్యేకమైన పన్నులు రద్దు చేశారు. బడ్జెట్‌లో మౌలిక వసతుల రంగానికి ఎక్కువ కేటాయింపులు జరిగాయి. దివాళా స్థితిలో వున్న ఇనుము, ఉక్కు, సిమెంట్ పరిశ్రమల్ని గట్టెక్కించటానికే ఈ కేటాయింపులనేది స్పష్టమే. రోడ్లు, విమానాశ్రయాలు, టెలికాం, విద్యుత్ రంగాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టే 10 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేటాయింపులు చేయటం ద్వారా ఇనుము, ఉక్కు, సిమెంట్ పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్‌లో ప్రాధాన్యత యిచ్చారు. 10 నుండి 15 శాతం పెరిగిన కనీస ప్రత్యామ్నాయ పన్నుతో కంపెనీలు అసహనానికి గురికాకుండా వాస్తవ పన్నుల మీద 10 సంవత్సరాల పాటు ముందస్తు రాయితీలు కల్పించారు. 2009–10 బడ్జెట్ ప్రతి విషయంలోనూ కార్పోరేట్లను పెద్ద మొత్తంలో సంతృప్తి పరచింది.

ఆమ్ ఆద్మీ బడ్జెట్‌గా చూపుతున్న ఈ బడ్జెట్ నుండి వాస్తవానికి బాగా ప్రయోజనం పొందింది కార్పోరేట్ వర్గాలే. కానీ, వ్యవసాయరంగాన్ని ఉద్ధరిస్తున్నట్లు హంగామా చేస్తున్నారు. పారిశ్రామిక వర్గాలు బాగా సంబరపడిపోతున్నాయి. బోంబే డైయింగ్ కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరక్టర్ నెస్ వాడియా ఈ బడ్జెట్‌ను సమతూకం గల బడ్జెట్ అని , పొద్దార్ హెరిటేజ్ ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ సరోజ్ పొద్దార్ బడ్జెట్‌లో " గ్రామీణ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత" ఇవ్వటం వల్ల వినియోగ వస్తువులకు గిరాకీ పెరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడటంలో ఆశ్చర్యం లేదు. అలాగే ఫ్యూచర్ గ్రూప్ సంస్థకు చెందిన కిషోర్ బియానీ, ఫిక్కీ అధ్యక్షుడు హరీష్ పతి సింఘానియా, సి.ఐ.ఐ. అధ్యక్షుడు వేణు శ్రీనివాసన్, ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు ఛైర్మన్ కె.వి. కామత్ తదితరులు కార్పోరేట్ అనుకూల బడ్జెట్ పట్ల మితిమీరిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ చమురు అన్వేషణ, పైప్‌లైన్ నిర్మాణ రంగంలోని హైడ్రో కార్బన్ (చమురు, గ్యాస్) సంస్థలను కావలసినంతగా సంతోష పెట్టింది. కానీ ప్రత్యేకించి పెట్రోల్, డీజిల్ ధరలపై రిటైల్ చమురు వ్యాపారుల ప్రశ్నలకు ఎటువంటి సమాధానం ఇవ్వకుండానే దాట వేసింది. అంతే గాక, గ్యాస్ పుత్పత్తిదారులకు( ప్రధాన లబ్దిదారుడు ముఖేష్ అంబానీ) ఏడు సంవత్సరాల పన్ను విరామం ప్రకటించింది.

ఆమ్ ఆద్మీ బడ్జెట్‌గా చెప్పుకుంటున్న బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయంపై ప్రభుత్వానికి ఎంతో శ్రద్ధ వున్నట్లు ఆర్థిక మంత్రి చూపించ దలిచాడు. వంద రోజుల ఉపాధి హామీ పథకం (సంవత్సరం పొడుగునా గ్రామీణ ఉపాధి హామీ కాదు) ఆచరణలో ఘోరమైన వైఫల్యం. బడ్జెట్ సరళీకరణ చుట్టూనే

తిరిగింది తప్ప సామాన్య ప్రజల (ఆమ్ ఆద్మీ) దుర్భర దారిద్ర్యానికి ఎలాంటి పరిష్కారాన్నీ చూపలేదు.

## ప్రభుత్వ నిర్ణయాలతో ఆమ్ ఆద్మీ ముసుగు బట్టబయలవుతుంది

వాస్తవాల్ని మరుగుపరిచి బడ్జెట్‌లో సామాన్య ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నించారు. 2008-09 ఆర్థిక సర్వే ప్రతిపాదించిన నయా ఉదారవాద సంస్కరణలు భారత ప్రజలపై దాడిచేయటం ఖాయం. బడ్జెట్ సమర్పణ అనంతరం అతి త్వరలోనే పబ్లిక్ రంగ సంస్థల నుండి పెట్టుబడులు వుపసంహరించే ఎజెండాకు యు.పి.ఎ. ప్రభుత్వం దృఢంగా కట్టుబడి వుంది. 2009-10 ఆర్థిక సంవత్సరానికి పెట్టుబడుల వుపసంహరణ ద్వారా 1,120 కోట్ల రూపాయలు సమీకరించాలని ప్రభుత్వం తలపెట్టింది. ఈ పెట్టుబడుల ఉపసంహరణకు వెనువెంటనే గురయ్యేవి రైల్ ఇండియా, టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీసెస్ లిమిటెడ్, కొచ్చిన్ షిప్ యార్డ్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, సట్లెజ్ జల విద్యుత్ నిగమ్ లిమిటెడ్ సంస్థలు. జూన్ 4న పార్లమెంటు ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ పెట్టుబడుల వుపసంహరణపై ప్రభుత్వ విధానం గురించి స్పష్టం చేసిందని ఆర్థిక మంత్రి జూన్ 14న చెప్పాడు.

ఇప్పటికే బ్యాంకులను ప్రైవేటీకరించాలనుకుంటున్న ప్రభుత్వ ప్రయత్నాలను బ్యాంకు ఉద్యోగుల ఉద్యమాలు అడ్డుకుంటున్నాయి. అయినా నూటికి నూరు శాతం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను కాస్త కాస్త ప్రయివేటు రంగానికి కట్టబెడుతూనే వచ్చారు. ఇప్పుడు 51 శాతం ప్రభుత్వం చేతిలోనే వుంటుందని చెబుతున్నారంటే అది నామక ప్రభుత్వ రంగ సంస్థే. బోర్డు మీద అలాగే రాసి వుంటుంది. 49 శాతం ప్రయివేటు రంగం చేతిలోనే వుంటుందని గమనంలో వుంచుకోవాలి. బ్యాంకింగ్ రంగం తర్వాత ఇన్సూరెన్స్ రంగాన్ని వధ్యశిల మీదకు తీసుకొని పోవడానికి కత్తులు నూరుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై బడ్జెట్ ఉపన్యాసంలో ప్రణబ్ ముఖర్జీ గోడమీది పిల్లి వాటంగా మాట్లాడినా చర్చకు ఇచ్చిన జవాబుతో అంతా తయారైనట్లే.

మూడు నెలల్లో ప్రణాళిక రెడీ అవుతుందని ప్రకటించారు. కార్పోరేట్‌ల ఒత్తిడి అలాంటిది. ఈ లెక్కన వచ్చే అయిదేళ్లలో వుద్యోగులు, కార్మికులు తిరుగుబాటు చేయకపోతే ప్రభుత్వరంగం బోర్డు తిప్పేయటం ఖాయం. ఇప్పటికే ఒ.ఎన్.జి.సి., బి.హెచ్.ఇ.ఎల్., ఎన్.టి.పి.సి., ఐ.ఒ.సి., సెయిల్ లాంటి లాభం ఆర్జిస్తున్న సంస్థల మీద కార్పోరేట్ల కళ్లు పడ్డాయి. రైల్వేలో కూడా ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టారు.

2008-09లో ప్రభుత్వ సెక్యూరిటీల ద్వారా వాస్తవంగా పుట్టిన అప్పు 2 లక్షల 21వేల 472 కోట్ల రూపాయలు. 2009-10 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ సెక్యూరిటీల ద్వారా 3 లక్షల 77 వేల 757 కోట్ల రూపాయల అప్పు సంపాదించాలనేది లక్ష్యం. అప్పుల మీద ఆధారపడిన మొత్తం ఆర్థిక విధానం, అప్పుల మీద బతుకీడ్చే ప్రభుత్వ మదుపులు మొదలైనవి పశ్చిమదేశాల ఆర్థిక వ్యవస్థలను, ప్రత్యేకించి అమెరికా ఆర్థిక వ్యవస్థను ఇప్పటికే దెబ్బతీశాయి. పెద్ద యెత్తున అప్పులు తేవటం, పెరుగుతున్న చెల్లింపుల సంక్షోభం, ప్రధానంగా విదేశీ సంస్థాగత పెట్టుబడుల (ఎఫ్.ఐ.ఐ.) మీద మితిమీరి ఆధారపడటం లాంటివి బలహీనమైన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయి. దీనికారణంగా సామాన్య ప్రజల నెత్తిన వివిధ రకాల పన్నుల రూపంలో మోయలేని భారాన్ని మోపుతారు. ద్రవ్యోల్బణాన్ని సున్నాకు తగ్గిస్తామని బాకాలూదుతున్నప్పటికీ, చుక్కలనంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు కోట్లాది ప్రజానీకాన్ని దుర్భర దారిద్ర్యంలోకి నెడుతాయి.

## భారీ రక్షణ వ్యయం

ఆర్థిక విమర్శకులు, వివిధ రాజకీయ పార్టీలు కూడా బిలియన్ డాలర్ల ప్రశ్న అయిన భారీ రక్షణ వ్యయాన్ని గురించిన ప్రశ్నను వదిలేయటం వింతల్లోకెల్లా వింత. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ఈ భారీ రక్షణ వ్యయానికి సంబంధించిన వివరాల్ని కావాలనే తెలివిగా దాటవేశాడు. 2009-10 బడ్జెట్‌లో సాయుధ బలగాలకు 33 వేల 809 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని, ఇది గత సంవత్సరం సవరించిన అంచనా వ్యయం 24 వేల 439 కోట్ల రూపాయల కంటే 33 శాతం ఎక్కువనీ, ఇది ప్రధానంగా తూర్పు, మధ్య భారత దేశంలోని వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఉద్దేశించిందని జూలై 09 టెలిగ్రాఫ్ పత్రికలో నిషిత్ డోలాభట్ రాశాడు.

పశ్చిమ బెంగాల్‌లోని లాల్‌గఢ్‌లో పోలీసు-పారామిలిటరీ బలగాల ఉమ్మడి చర్యలు జరుగుతుండగానే సి.ఆర్.పి.ఎఫ్. సిబ్బందికి ఒక లక్ష గృహాల నిర్మాణం, సైన్యానికి యిచ్చినట్లు రిస్క్ అలవెన్స్, అంతర్జాతీయ సరిహద్దుల చుట్టూ భద్రత కోసం 2 వేల 200 కోట్ల రూపాయలకు పైగా కేటాయింపులు చూస్తే యు.పి.ఎ. ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటనేది స్పష్టమవుతుంది.

మావోయిస్టుల మీద యుద్ధానికి "కీలకమైన మౌలిక సౌకర్యాల మెరుగుదల" కోసం రాష్ట్రాలకు సహాయంగా బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలు కేటాయించారు. సి.ఆర్.పి.ఎఫ్. బలగాల శిక్షణ కోసం కేటాయింపులు 50 శాతం (208 కోట్ల రూపాయలకు) పెంచారు. పోలీసు బలగాలకు కేటాయింపులు పెంచటంపై భారత విదేశీ గూఢచార సంస్థ 'రా' (ఆర్.ఎ.డబ్ల్యు.) మాజీ కార్యదర్శి "ఇందులో తప్పేం లేదు" అని వాఖ్యానించాడు. ఫిబ్రవరి-09 మధ్యంతర బడ్జెట్‌లో నవంబర్ 26 వంటి ఘటనలు పెరిగే అవకాశాన్ని సాకుగా చూపి కేటాయింపులు పెంచటానికి

ప్రయత్నించగా, 2009–10 బడ్జెట్‌లో ప్రత్యేకించి లాల్‌గఢ్ తిరుగుబాటు, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, ఇంకా ఇతర రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రాబల్యం పెరగటాన్ని చూపించి, మావోయిస్టుల మీద యుద్ధమే ప్రధానంగా అంతర్గత భద్రతను పటిష్టం చేయడానికంటూ భారీ కేటాయింపులు చేశారు. యు.పి.ఎ. ప్రభుత్వ ప్రాధామ్యాల్లో మావోయిస్టు వ్యతిరేక చర్యలే ముఖ్యమైనవని హోంమంత్రి పి. చిదంబరం మొదటి వంద రోజుల యాక్షన్ ప్లాను నొక్కి చెప్పింది.

ఆర్థిక సంస్కరణలకు మళ్లీ తెర లేచింది. ఈ బడ్జెట్ ఆ దిశగా వేసిన ముందడుగు. సంస్కరణలంటే దేశ ఆర్థిక జీవనంలో ప్రభుత్వ పాత్రను రాను రాను తగ్గించి, విదేశీ, స్వదేశీ కార్పోరేట్లకు, సామ్రాజ్యవాదులకు దేశాన్ని అమ్మివేయటం. యూజీన్ ఫార్మా చెప్పిన సమర్థవంతమైన మార్కెట్, మిల్టన్ ఫ్రీడ్ మాన్ ప్రవచించిన సట్టా వ్యాపార స్తంభన వంటి నయా వుదారవాద సిద్ధాంతాలను ఆచరించి పాశ్చాత్య పెట్టుబడిదారీ కేంద్రాలు, ముఖ్యంగా అమెరికా ఘోరమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. కానీ, భారతదేశం ఇంకా అవే నయా వుదారవాద సిద్ధాంతాలను పట్టుకొని వేలాడుతానంటోంది. 2008–09 ఆర్థిక సర్వే కొద్దిగా కినీషియన్ సిద్ధాంతాన్ని రంగరించి, సైనికీకరణ జరపటాన్ని నొక్కి చెపుతున్నది. ఇక 2009–10 బడ్జెట్ రానున్న కాలంలో ఈ దేశాన్ని ఘోరమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టటం ఖాయం.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ అంకెలు ఘనంగా చూపించారు. 1 లక్షా 3 వేల 485.33 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రజల ముందుకు తెచ్చింది. ఇందుకు వనరులనూ ఘనంగా చూపుతున్నారు. కష్ట సాధ్యమైన రాబడి లక్ష్యాన్ని పెద్ద భూతద్దంలో పెట్టి చూపుతున్నారు. భారమంతా కేంద్రం మీద వేసి భరోసాగా మాట్లాడుతున్నారు. కలిసొచ్చిన పథకాలకు కేటాయింపుల మోత సంక్షేమం, వ్యవసాయానికి కోత, ఆరోగ్యానికి చేయూత... గృహ నిర్మాణానికి వాత... ఇంచుమించు ఓటాన్ అంకెల తిరగబోత... స్థూలంగా ఇదీ... మరోసారి లక్ష కోట్ల పైచిలుకు భారీ సంఖ్యతో ముందుకొచ్చిన రోశయ్య మార్కు బడ్జెట్–2009!!

గత ఎన్నికల్లో ఓట్లు సంపాదించి పెట్టిన పథకాలకు తప్ప, అన్నింటికీ కేటాయింపుల్లో కోతలు పెట్టారు. నిరుటి బడ్జెట్లో 48 వేల కోట్ల రూపాయల పైచిలుకు ప్రణాళికా వ్యయ అంచనాలు – సవరణ దశలో ఏడు వేల కోట్లదాకా కోసుకుపోయాయి. ఈ బడ్జెట్లో మరింత కోతలు విధించారు. కాంగ్రెస్ వారికి, కావలిసిన వారికి మేపడానికి సాగునీటి ప్రాజెక్టులకు బాగానే కేటాయింపులు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు 5 వేల కోట్లు ఇస్తామన్న వారు 18 వందల కోట్లతో సరిపెట్టారు. ఇన్నింటికీ కోతలు పెట్టి సుమారు 2 వేల 400 కోట్ల రెవెన్యూ మిగులు చూపించటం రోశయ్య తరహా జిమ్మిక్కు. 16 వేల కోట్లకు పైగా పెరిగిన ద్రవ్యలోటు బడ్జెట్లో అసలైన లోగుట్టు.

ఆర్థిక, సాంఘిక, సాధారణ సేవారంగాలకు యివ్వాల్సిన ప్రాధాన్యతలన్నీ గాలికి కొట్టుకుపోయాయి. రంగాలవారీ కేటాయింపుల్లో వ్యవసాయానికి మొండి చెయ్యే. వ్యవసాయానికి ఏడు గంటల నుంచి తొమ్మిది గంటలకు ఉచిత విద్యుత్తు పెంచుతున్నట్లు వాగ్దానాలు, హామీలు గుప్పించటం తప్పితే ఏటికేడాది, పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలను తగ్గించటంగానీ, వ్యవసాయదారుల్ని ఆదుకునే చర్యలు గానీ బడ్జెట్‌లో ఏమీ లేవు. రైతు పక్షపాతిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికీ, వ్యవసాయానికీ చేసిన కేటాయింపుల్లో కోతలు చూస్తేనే ఎవరి పక్షమో అర్థమవుతుంది. నిరుటితో పోల్చితే గ్రామీణాభివృద్ధి పైనా 13 వందల కోట్లకు పైగా వాటా హరించుకుపోయింది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలు, అల్ప సంఖ్యాకుల సంక్షేమ వ్యయమూ తగ్గుముఖం పట్టింది. కార్మిక, ఉపాధి కల్పన రంగానికి ఉద్దేశించిన వనరుల్లోనూ తెగ్గోతే. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల దృష్ట్యా నగరానికి కేటాయింపులు పెంచుకున్నారు. విద్యకు కేటాయింపులు 10 వేల కోట్లను దాటాయి. ప్రాథమిక విద్యకు 4 వేల కోట్లు పెంచి, 8 వేల 655 కోట్లు కేటాయించారు. అయితే ఇదంతా పాఠశాల విద్య మీద ప్రభుత్వానికి ప్రేమ అనుకుంటే పొరపాటే. ఆ మొత్తంలో 80 శాతం కేంద్ర పథకాల నుంచి వచ్చేదే. తన వంతుగా పాఠశాలలకు అవసరమైన సిబ్బంది, ఇతరత్రా వసతుల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం నోరెత్తటం లేదు. ప్రజారోగ్యంపై చెప్పింది ఎక్కువ, చేసింది తక్కువ. మొత్తం బడ్జెట్‌లో దీనికి కేటాయింపు 3.69 శాతమే. ప్రజారోగ్యానికి కేటాయింపుల్లో తమిళనాడు (9 శాతం), కర్నాటక (11 శాతం), కేరళ (14శాతం)లు ఎంతో ముందున్నాయి. ఏటికేడాది పల్లెల్లో, ఆదివాసీ ప్రాంతాల్లో మరీ మాట్లాడితే మహానగరం మధ్యలో వేలాది అనారోగ్య మరణాలు పెరుగుతున్నా నీటి సరఫరా, పారిశుధ్య కేటాయింపుల్లోనూ కోతలు పెట్టారంటే, ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వానికి వున్న నిబద్ధత ఏమిటో స్పష్టమవుతున్నది. ఆరోగ్యశ్రీకి కేటాయింపులు పెంచి కార్పోరేట్ ఆస్పత్రుల పట్ల ప్రేమను చాటుకున్నారు తప్ప, సామాన్యుల ప్రజారోగ్యం గురించి ఈ ప్రభుత్వానికి పట్టింపేమీ లేదనేది తేటతెల్లమవుతూనే వుంది.

ఆహార సబ్సిడీకి కేటాయింపులు పెంచామంటున్నారు గానీ, సబ్సిడీ ఆహారం దారితప్పి అక్రమార్క పందికొక్కులకు విందు భోజనం అవుతుంటే అడ్డుకునే చర్యలేమీ లేవు. ఆర్భాటానికి కొనసాగిస్తున్న అంతంత మాత్రపు మధ్యాహ్న భోజనానికి, హాస్టల్ విద్యార్థుల భోజనంలోని గుడ్డుకు కూడా కోతలు పడ్డాయి. నిత్యావసరాల ధరలు నింగినంటుతున్నా గొర్రె తోక బెత్తెడే అన్నట్లు విద్యార్థుల స్కాలర్ షిప్పులు ఎన్నాళ్లైనా అంతే వుంటాయి. చుక్కలనంటే ధరలు దింపటానికి, కరువు,

# బిజెపి సంక్షోభానికి హిందూత్వ ఎజెండానే మూలం

# హిందూత్వ పట్టు బిగించడానికే జస్వంత్‌సింగ్ బహిష్కరణ

లోక్‌సభలో 116 రాజ్యసభలో 50 స్థానాలు కల్గి 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలున్నాయంటున్న బి.జె.పి.లో ప్రస్తుత సంక్షోభాన్ని అర్థం చేసుకోవడానికి మూడు విషయాలను పరిశీలించవలసి వుంటుంది. మారుతున్న జాతీయ అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా సైద్ధాంతికంగా రాజకీయంగా అది మారకపోవడం ఒక కారణం, దేశంలో భౌగోళిక, సామాజిక, రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించలేని బి.జె.పి వ్యూహాలు రెండవ కారణం. అద్వానీకి ఆ పార్టీని సమైక్యంగా నడిపే నిర్మాణ దక్షత, రాజకీయ విజ్ఞతతో కూడిన కర్తృత్వ నిపుణత, శక్తి సామర్థ్యాలు కొడిగట్టాయని అర్థమయ్యాక తదుపరి నాయకులెవరు అనే ప్రశ్నతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం మధ్య బహిర్గతంగానే జరుగుతున్న అధికార కుమ్ములాటలు మూడో కారణం. ఇక అన్ని చోట్ల అదే స్థాయిలో దాని వెన్ను దన్ను అయిన ఆర్.ఎస్.ఎస్. ఛాందసవాద తిరోగమన భావజాలం ఆధిపత్యం, జోక్యందారీ విధానం కూడా తోడయింది.

1999 ఎన్నికల్లో బి.జె.పి.కి ఏది ఉపయుక్తంగా వుందో అది నేడు లేదు. 2009 ఎన్నికల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలికి చతికిలబడిన వైనాన్ని కళ్లారా చూశాం. ఎన్నికల లెక్కల్లోనే చూస్తే 1984లో కేవలం రెండు సీట్లే వచ్చినా ధైర్యంగా వుంది. 1989లో 85 సీట్లు గెలుచుకుంది. 1999లో జరిగిన 13వ లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని 339 సీట్లకు పోటీ చేసి 182 సీట్లు గెలుచుకోగలిగింది. బాబ్రీ మసీదు విధ్వంస మత రాజకీయాలు, కరసేవకుల, సన్యాసుల సాధువుల అండదండలతో హిందూ ఓట్ల శాతం పెరిగి బాగా లాభించింది. అప్పుడు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగింది. కానీ 2004 నాటికి ఆ ప్రభావాలు తగ్గి సామ్రాజ్యవాదుల పాదసేవలో భారత దేశాన్ని రెండవ దశ సంస్కరణలతో దివాళా తీయించిన బి.జె.పి. భారత దేశం వెలిగిపోతుందని ప్రచారార్భాటం ఎంత చేసినా 14వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో ఆర్థిక రాజకీయ సంక్షోభం

---

వరదలతో సర్వం కోల్పోయిన అన్నార్తుల ఆకలి తీర్చడానికి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవు. కాదంటే మెనూ మార్చి దొడ్డు బియ్యం తినమనే 'నీతి'వాక్యాలు వల్లిస్తారు.

ఇక ప్రజల్ని ఆదుకోవడానికే ప్రభుత్వం వుందంటూ దండుకుంటున్న పన్నులు, సుంకాల్లో పెరుగుదల చూస్తే కండ్లు చెదిరిపోతాయి. రాష్ట్ర స్థాయిలో వసూలు చేస్తున్న పన్నులు 2004–05 నీటికి 16 వేల కోట్లు కాగా, ప్రస్తుత బడ్జెట్‌లో ఆ రాబడి 40 వేల 664 కోట్ల రూపాయలు! తాగునీరు కరువైన జనానికి సారా నీళ్లు పూటుగా తాగించి ఆబ్కారీ రాబడి పెంచుకుంటున్న సర్కారు కొత్త పన్నులు లేవంటూనే ఎప్పటికప్పుడు సుంకాల రాబడి లక్ష్యాలు పెంచుకుంటూ పోతోంది. ప్రజలనెత్తిన పన్నుల దెబ్బలు వేస్తోంది. రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పుల భారం లక్షా పదివేల కోట్లకు మించి పోయింది. మూడేళ్ల నాటి ఆర్థిక సర్వే రాష్ట్రం ఎంత వెనకబడి వుందో తేల్చి చెప్పింది. నిరుటి లక్ష కోట్ల బడ్జెట్ తర్వాత తాగునీరు సైతం దొరకని దుస్థితి నుంచి ఎన్ని ఊళ్లు గట్టెక్కాయి? సగటు పౌరుడి జీవన ప్రమాణాలు ఏ మేరకు మెరుగుపడ్డాయి? ఈ బడ్జెట్ బ్రహ్మాండమేదో బద్దలుగొడుతుందని వెర్రిగా భ్రమించేవారెవరూ లేరు. " ఓట్ల కోసం తియ్యటి మాటలు చెబుతారు. పప్పు కొందామంటే చేతకావడం లేదు. ధరలింతగా మండిపోతుంటే వాడేం చేస్తున్నాడండీ రాజశేఖర్ రెడ్డి, పడుకున్నాడు?" ఇది బడ్జెట్ మీద ఆమ్ ఆద్మీ స్పందన.

ప్రతియేటా రూపొందించే కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు పాలకవర్గాల దోపిడీని సానుకూలం చేసేవే. ఈ దోపిడీని ఎదిరిస్తూ పెరుగుతున్న ప్రజల ప్రతిఘటనను అణచివేయడానికి రకరకాల సాకులతో దోపిడీ పాలకవర్గాలు తమ రక్షణ కేటాయింపులను కూడా ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటున్నాయి. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లోని లక్షా నలభై వేల కోట్ల రూపాయల రక్షణ కేటాయింపులను నిజమైన ప్రజా అభివృద్ధికి మళ్లిస్తే, అంతటి భారీ వ్యయాలు ప్రతి సంవత్సరం ప్రజా సంక్షేమానికి వెచ్చిస్తే ఈ దేశంలో పేదరికాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. కానీ దోపిడీ మీదనే బతుకు వెళ్ల దీసే పాలక వర్గాలు ఆ దోపిడీకి అడ్డంకులు తొలగించుకోవడానికే లక్షలాదికోట్ల ప్రజాధనాన్ని వెచ్చిస్తాయి తప్ప, ప్రజా సంక్షేమానికి పైసా కూడా నిజాయితీగా వెచ్చించవు. ఆమ్ ఆద్మీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పేరుతో ప్రతియేటా రూపొందించే భారీ బడ్జెట్‌లు పాలక వర్గాల దోపిడీకి సాధికారత కల్పించేవే తప్ప మరొకటి కాదు. అందుకే బూటకపు స్వాతంత్ర్యం వచ్చి అరవై ఏండ్లు దాటినా వంద బడ్జెట్‌లు వచ్చినా ప్రజల బతుకులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడగానే వుంటాయి.

ప్రజలు సృష్టించే బ్రహ్మాండమైన సంపద వాస్తవంగా ప్రజలకు పంపిణీ అయ్యే వ్యవస్థలోనే ప్రజానుకూలమైన బడ్జెట్‌లు రూపొందుతాయి. ❑

చీకట్లలో మగ్గిపోయిన ప్రజల చేతుల్లో పరాజయం పాలయింది. ఇక 2009 ఎన్నికల్లో బీహార్, హర్యానాలలో తప్ప ప్రాంతీయ పార్టీలతో పొత్తులు లేవు. ఒడిషాలో బి.జె.డి.తో తలబిరుసుగా వ్యవహరించి దూరం చేసుకున్నది. గుజరాత్ గాయాలు దేశాన్ని సలుపుతున్నాయి. 2009 ఎన్నికల వేళ వరుణ్ గాంధీ వ్యాఖ్యలు, మన్ మోహన్ సింగ్‌పై అద్వానీ వ్యాఖ్యలు ప్రాంతీయ పార్టీలు పడకలేశాయనడం, వ్యక్తి కేంద్ర బిందువుగా అద్వానీని ప్రధాన అభ్యర్థిగా ప్రకటించడంతో పాటు 2014నాటి ప్రధానిగా నరేంద్రమోడీని ప్రకటించడం, ఒడిషా కోందమాల్ అల్లర్లు, జనాకర్షణ కల్గిన కళ్యాణ్ సింగ్, ఉమాభారతిలాంటి వాళ్ల దూరం కావడం, అవినీతి పాలకులుగా పేరుపడ్డ ఆంధ్ర ప్రదేశ్‌లో చంద్రబాబు, తమిళనాడులో జయలలితలాంటి వారితో జతకట్టిన చరిత్ర, వయసు మళ్లిన వారే సారధులుగా కొనసాగడం, బి.జె.పి. అంతర్గత కుమ్ములాటలు, అవినీతిలో నాయకుల పాత్ర పెద్ద చర్చగా మారిపోయింది. కాంగ్రెస్ అధికారంలో వుండి చేసిన అవినీతి కుంభకోణాలు, నూతన అణు ఒప్పందాలు, ఆర్థిక సంక్షోభం, ప్రజా వ్యతిరేక విధానాల వలన, సామ్రాజ్యవాద అనుకూల విధానాల వలన కరువు, ఆకలి, ఆర్థిక మాంద్యం లాంటి తీవ్ర సమస్యలతో ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక ఓటుకు సిద్ధపడి వుండగా ఆ పరిస్థితి వినియోగించుకోలేని దుస్థితిలో బిజెపి గొంతులోతు సంక్షోభంలో కూరుకునిపోయింది. అప్పుడూ దాని ఎజెండా మారలేదు. అద్వానీ ఎన్నికల ప్రచారంకన్నా లక్ష్మీ మిట్టల్, అంబానీలాంటి బిలియనీర్లతో చర్చల్లోనే భవిష్యత్ భారతాన్ని నిర్మిస్తూ కలలు కంటున్నాడు. 443 సీట్లకు పోటీ చేసినప్పటికీ కేవలం 116 సీట్లు వచ్చాయి. అద్వానీకి కళ్లు బైర్లు కమ్మి రాజీనామా చేశాడు. ఆర్.ఎస్.ఎస్. ప్రముఖులు కన్నీళ్లు తుడిచి తిరిగి గద్దె పైనే కూర్చుండబెట్టి సర్దుబాటు చేశారు. ఇంకా సర్దుతూనే వున్నారు.

ఇందులో భాగంగానే జస్వంత్‌సింగ్ రాసిన పుస్తకం లేపిన దుమారాన్ని కూడా చూడాలి. ముందుగా జస్వంత్‌సింగ్ గురించి వచ్చిన ఆరోపణల్ని చూస్తే... చిత్తోర్‌గఢ్‌కు చెందిన రాజవంశంలో జస్వంత్‌సింగ్ పుట్టాడు. బి.జె.పి. రాజకీయాల్లో పనిచేయడానికి సైన్యంలో అధికారి ఉద్యోగాన్ని వదిలి వచ్చి 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో పని చేస్తున్నాడు. బి.జె.పి. ప్రభుత్వంలో వాజ్‌పాయ్ కేబినెట్‌లో విదేశాంగ, ఆర్థిక, రక్షణ శాఖల మంత్రిగా వుండడంతోపాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా వున్నాడు. 15వ లోక్‌సభకు కూడా పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ నుండి గూర్ఖా జన ముక్తి మోర్చా (జి.జె.ఎం.) మద్దతుతో గెలిచి పార్లమెంటరీ పబ్లిక్ అక్కౌంట్స్ శాఖ ఛైర్మన్‌గా పని చేశాడు. బి.జె.పి.లో మొదటి నుండి వాజ్‌పాయ్, షెకావత్‌ల పక్షాన వుండి ఉదారవాదిగా పేరు తెచ్చుకున్నాడు. ఈయనకు ఆర్.ఎస్.ఎస్. నేపథ్యం లేదు. బి.జె.పి.ని ఆర్.ఎస్.ఎస్. గైడ్ చేయడాన్ని, అద్వానీకి, ఆయన అనుకూల సెక్షన్‌ను, హిందూత్వ ఎజెండాను వ్యతిరేకిస్తాడని చెబుతారు. బిజెపి రెండవ శ్రేణి నాయకత్వపు అధికార కుమ్ములాటల్లో ఒక పక్షానికి బలమైన ప్రతినిధిగా జస్వంత్‌సింగ్‌ను చెప్పుకోవాలి. జస్వంత్‌సింగ్ అద్వానీ రాజ్‌నాథ్ సింగ్‌లను అనేక సందర్భాలలో ప్రశ్నించడం కనబడుతుంది. అలాగే 2009 ఎన్నికల వ్యూహాన్ని వ్యతిరేకించాడు. ఎన్నికల ఫలితాలు వచ్చాక సమీక్షించాలన్నాడు. బాధ్యత వహించాలన్నాడు. బిజెపి అగ్రశ్రేణికి అది మింగుడు పడలేదు. అరుణ్‌జైట్లీని రాజ్యసభ నాయకుడిని చేయడాన్ని వ్యతిరేకించాడు. గుజరాత్ అల్లర్లకు నరేంద్ర మోడీని దోషిగా నిలబెట్టి తొలగించాలన్నాడు. హిందూత్వ ఎజెండాకు కాలం చెల్లిందన్నాడు. ఇవన్నీ యిలా వుండగా పార్టీ హిందూ సిద్ధాంతానికి భిన్నంగా ముస్లిం అనుకూల వైఖరితో జిన్నాపై ఒక పుస్తకం 'జిన్నా–ఇండియా పార్టిషన్, ఇండిపెండెన్స్' (ఈ పుస్తకాన్ని గుజరాత్ మోడి ప్రభుత్వం నిషేధిస్తే, అక్కడి హైకోర్టు నిషేధాన్ని తొలగించింది) రాశాడు. అందులో ' జిన్నా అద్వితీయ దేశ భక్తుడు, ఆయన వలన దేశం ముక్కలు కాలేదు, అందుకు నెహ్రూ అనుసరించిన కేంద్రీకృత రాజకీయ విధానాలను నిందించాలి. నిష్కారణంగా జిన్నాను దెయ్యాన్ని చేసి పటేల్ లాంటి మన రాజకీయ నాయకులు చిత్రించారు. జిన్నా వ్యక్తిత్వాన్ని, రాజీ లేని రాజకీయ మూర్తిత్వాన్ని ఆరాధిస్తాను. నేడు దేశ ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న ముంబయి మహా నగరాన్ని తీర్చి దిద్దాడు, అది ఆయన పెట్టిన భిక్షే. జిన్నాపై హిందూ ద్వేషి అని బురద జల్లినా తాను హిందూ ద్వేషిని కానని నిరూపించుకునే ప్రయత్నం చేశాడ'ని రాశాడు. ముస్లిములు భారత దేశంలో అభద్రతా భయంతో వున్నారని కూడా రాశాడు. ఇవన్నీ బి.జె.పి.కి ఆర్.ఎస్.ఎస్.కు హిందూత్వ వాదులకు ముఖ్యంగా ముస్లిం మత వ్యతిరేకులకు మింగుడు పడడం కష్టమే. దీనిని సాకుగా చూపించి ఒకే దెబ్బతో జస్వంత్ సింగ్‌లాంటి వారిని వదిలించుకోవడంతోపాటు అటువంటి హిందూత్వ ఎజెండాను ఎదిరించే బి.జె.పి.లోని ఆర్.ఎస్.ఎస్. వ్యతిరేక శక్తులకు హెచ్చరికగా వుండడానికి, సిమ్లాలో ఆగస్టు 19న జరిగిన చింతన్ బైఠక్ సమావేశం ప్రారంభంలోనే పార్లమెంటరీ ఎన్నికల్లో ఓటమికి కారణాల విశ్లేషణ, సంశ్లేషణ పక్కన బెట్టి జస్వంత్‌సింగ్‌ను (ముందుగానే రావొద్దని చెప్పి) ఎటువంటి షోకాజ్ నోటీస్ ఇవ్వకుండానే పార్టీ నుండి తొలగించారు. ఐదేళ్ల క్రితం 2005లో అద్వానీ పాకిస్తాన్ వెళ్లి జిన్నా గురించి అనుకూలంగా జిన్నా దేశభక్తుడని మాట్లాడినందుకు చాలా గందరగోళం జరిగింది గానీ బహిష్కరించలేదు. ఈ పరిణామాలను పరిశీలిస్తున్న వారు, పుస్తకాన్ని చదివిన మేధావులు, చింతన్ బైఠక్‌లో వున్న 20 మంది గానీ బి.జె.పి. నాయకులు, ఆర్.ఎస్.ఎస్.

ప్రముఖులుగానీ ఆ పుస్తకాన్ని చదవలేదని ఆ రాసిన దానిలో కాంగ్రెస్ వ్యతిరేకతే ప్రధానమని, పటేల్‌ను ప్రధానం చేసి విమర్శించలేదని అంటున్నారు. దేశ విభజనకు సంబంధించిన విషయాలను విశేష పరిశోధన చేసిన హిస్టరీ ప్రొఫెసర్ ఆయేషా జలాల్, ఇతర స్కాలర్లు కూడా అయిదు సంవత్సరాలు శ్రమించి జస్వంత్ రాసిన పుస్తకాంశాన్ని సమర్థిస్తున్నారు. ఆమె ముస్లింలకు సమాన హక్కులు ఉండాలనేది జిన్నా అభిమతమనీ, కేంద్రానికి విస్తృతాధికారాలు అన్న నెహ్రూ విధానాలను వ్యతిరేకించాడనీ. ముస్లింలతో అధికారాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ వ్యతిరేకించడంతో ప్రత్యేక పాకిస్తాన్‌కు మొగ్గ చూపాడని రాసింది. హిందూ ముస్లిం ఐక్యతకు కృషి చేస్తానని, రాజకీయ పార్టీలన్నీ ప్రైవేటు కంపెనీలని ఏ రాజకీయ పార్టీలోను చేరి బానిసను కాను అంటున్న జస్వంత్‌సింగ్ గూర్ఖాజనవిముక్తి సంఘటన్‌తో కలిసి భవిష్యత్ వ్యూహాన్ని నిర్ణయిస్తానంటున్నాడు. అధికారంలో వున్నంత కాలం రాని సిద్ధాంత, రాజకీయ విభేదాలు, పరస్పర దూషణలు ఇప్పుడు బహిరంగమై ఆశ్చర్యపరుస్తున్నాయి. జస్వంత్ భవిష్యత్‌ను వేచి చూడాల్సిందే. పాకిస్తాన్ బూచి, కాశ్మీర్ వివాదం, ముస్లిం వ్యతిరేకత, జిన్నాపై దుష్ప్రచారంలతో హిందూత్వ ఎజెండాతో అఖండ భారత్, దేశభక్తి నినాదాలతో బి.జె.పి., ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్‌లు హిందూ ప్రజలపై ఆధిపత్యాన్ని కొనసాగించడానికి చేస్తున్న రాజకీయాలేననేది స్పష్టమే. పచ్చి ముస్లిం వ్యతిరేకతతో దేశంలో 15 శాతంగా వున్న ముస్లిం ఓట్లను చేజార్చుకోవడమే కాకుండా హిందూమతోన్మాదంతో సంకుచిత ధోరణితో ముస్లింల హక్కులు కాలరాచివేస్తున్నారు. ఇందుకు గుజరాత్ మారణకాండ, బాబ్రీ మసీదు విధ్వంసం చెరగని గుర్తులు. క్రిష్టియానిటీ మిషతో ఒడిషాలోని కోందమాల్‌లో ఆదివాసీలపై మారణకాండ జరిపారు. శాంతియుతంగా జీవిస్తున్న ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఒక మత ప్రజల్ని ఓట్ల బ్యాంకుగా మార్చుకునే రాజకీయాలను ప్రజలు గ్రహించి ఓడిస్తున్నారు. ఇంత ముస్లిం వ్యతిరేకతను మూట గట్టుకుంటూ క్రిష్టియన్ మతంపై దాడులు చేస్తూ ఆదివాసులను, బ్రాహ్మణాధిపత్యంతో ఇతర కులాలను దూరం చేసుకుంటున్న బి.జె.పి.కి హిందూ ఓట్లల్లో 25 శాతం కూడా రావడంలేదు. కొన్ని సామాజిక వర్గాలకు దూరంగా పరిమితమై పోతున్న బి.జె.పి. సామాజిక ప్రాతినిధ్యాన్ని లోక్‌సభలో ఎలా ప్రతిబింబిస్తుంది? ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిషాలాంటి దక్షిణ భారత రాష్ట్రాల్లో, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలిసి 165 సీట్లకు ఒకే ఒక్క సీటు గెలుచుకున్న బి.జె.పి. భౌగోళికంగా, రాజకీయంగా కూడా దేశం మొత్తానికి ప్రాతినిధ్యం అందించగలదా? పార్లమెంటు సభ్యులే లేరు కాబట్టి సాధ్యం కాదు.

అవినీతి కుంభకోణాల చరిత్ర, కాంగ్రెస్‌తో పోటీ పడే విధంగా నేర చరిత్ర, కోటీశ్వరుల పార్టీగా మిగిలిపోతున్న పరిస్థితికి తోడు నిజాయితీ కొరవడిన అంశాలు బయట పడుతున్నాయి. 1999లో ఎయిర్‌లైన్స్ ప్రయాణీకుల కిడ్నాప్ సందర్భంగా కేబినెట్ నిర్ణయం మేరకు మసూద్ అజార్‌తో పాటు మరి కొంతమందిని విడుదల చేసిన కాందహార్ నిర్ణయం తనకు తెలియదని ఆనాటి హోం మంత్రి అద్వానీ మాట్లాడటం అబద్ధమాడడమే. ఇప్పుడు లిబర్హాన్ కమిటీ రిపోర్ట్‌లో బాబ్రీ మసీదు కూల్చిన విషయం పార్లమెంటులో చర్చ జరుగుతోంది. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకునే బిజెపిలో ఆ క్రమశిక్షణ అడ్రస్ కనబడడంలేదు.

లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపిని కుదిపిన నిరాశా నిస్పృహలు జూన్ 20,21లలో ఢిల్లీలో జరిగిన కార్యవర్గం ఆత్మశోధనతో పరిష్కారం కాలేదు. ఆగస్ట 19–21ల మధ్య జరిగిన సిమ్లా మేధో మథనంలోనూ పరిష్కారం కాలేదు. హిందూత్వ ఎజెండానే ప్రమోట్ చేసే ఆర్.ఎస్.ఎస్. నాయకుడు మోహన్ భగవత్ కూడా బి.జె.పి.కి శస్త్ర చికిత్స చేయాలంటున్నాడు. అందులో భాగమే జస్వంత్‌సింగ్ బహిష్కరణ. ఈ పరిస్థితిని ఊహించే యశ్వంత్ సిన్హా క్రియాశీల రాజకీయాల నుండి తానే దూరంగా వున్నాడు. అరుణ్‌శౌరి చాలా కాలంగా దూరంగానే వున్నాడు. ఇప్పుడు హర్యానా ఓం ప్రకాశ్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్‌దళ కూడా దూరమయ్యింది. మిగిలింది ఒక్క బీహార్ నితిష్ కుమార్ జనతాదళ్ (యు), పంజాబ్ అకాలీదళ్, శివసేన. అవి కూడా రాష్ట్రాల్లో అధికారాన్ని నిలబెట్టుకోడానికే. ఇలా సంకీర్ణాల ప్రభుత్వాన్ని ఏర్పరిచే అవకాశాలు కోల్పోతుంది. ప్రజల్లో మెజారిటీ నుండి, ఇతర రాజకీయ పార్టీల నుండి, కొన్ని ప్రాంతాల నుండి దూరమై ఒంటరిగా నిలిచిపోయే బి.జె.పి. భవిష్యత్ అగమ్యమే.


గుజరాత్ నేపథ్యానికి సరిపడిన మోడి ప్రయోగం, హిందూత్వ ఎజెండా దేశంలో మరెక్కడా సరిపడలేదు. వ్యతిరేక ఫలితాలే వచ్చాయి. అయినా బి.జె.పి. ప్రధాన నాయకత్వం అదే హిందూత్వ ఎజెండాను మరల మరల మెరుగులు దిద్ది ప్రయోగిస్తూ ప్రజల్ని సమిధలను చేస్తూ 2014 ఎన్నికల్లో గెలవాలనుకుంటే బి.జె.పి. వినాశనాన్ని చవిచూడక తప్పదు.

1999లో అధికారంలోకి తెచ్చిపెట్టిన హిందూత్వ ఎజెండా సామ్రాజ్యవాద సంస్కరణలకు ఆటంకం కాలేదు. ఇప్పటికీ సామ్రాజ్యవాదం ఆయాదేశాల్లోని అన్ని రకాల ఫండమెంటలిజాల్ని వాడుకోగలిగిన స్థితిలోనే వుంది. ప్రపంచీకరణ విధానాలకు హిందూత్వం ఆనాడు వుపయోగపడింది.

## ఆబాలగోపాలానికి అండదండగా నిలిచి ఆప్తుడయిన విజ్ఞాన ఖని, కార్యశీలి

# డొక్టర్ బాలగోపాల్‌కు వినమ్ర నివాళి

బహుముఖ ప్రజ్ఞతో ప్రజల ఎడల అచంచల విశ్వాసంతో ముప్పయి సంవత్సరాల పాటు అవిశ్రాంతంగా పీడిత ప్రజల పక్షాన నిలిచి రాజ్యానికి వ్యతిరేకంగా బలమైన వుద్యమాలను నిర్మించి హక్కుల కోసం ఉక్కు సంకల్పం, అంకితభావంతో పని చేసి వుద్యమ పరిధిని విస్తరించిన మానవతావాది బాలగోపాల్ ఆకస్మిక మరణం ఊహించని విషాదం.



ఎన్‌కౌంటర్ అనే మాట ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంత సుపరిచితమో బాలగోపాల్ అంతే సుపరిచితుడు. 'ఎన్‌కౌంటర్లతో' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుఖ్యాతి గాంచితే ఆ ఎన్‌కౌంటర్లను ప్రశ్నించి బాలగోపాల్ ప్రఖ్యాతి గాంచాడు. 80వ దశకంలో రాడికల్ ఉద్యమాలకు చిరునామాగా నిలిచిన పట్టణం ఓరుగల్లు. ఆ పట్టణంలో వున్న కాకతీయ యూనివర్సిటీ కారల్ మార్క్స యూనివర్సిటీగా పేరుగాంచింది. ఆ తర్వాత ఆ పట్టణమూ, ఆ యూనివర్సిటీ క్రూర నిర్బంధానికీ చిరునామా అయ్యాయి. ఎరుపు రంగును చూస్తేనే రాజ్యం మండిపడింది. జేబుకు ఎర్ర పెన్ను పెట్టుకున్నందుకో, చేతిలో ఎర్ర రుమాలు పట్టుకున్నందుకో ఎందరో అమాయకులు రాజ్య క్రూరత్వానికి బలైన గాథలు ఎన్నెన్నో. ఆ నిర్బంధం మధ్యలోనే ఒక ధిక్కారపు స్వరం మొలకెత్తడం యాధృచ్చికం కాదు, అదొక చారిత్రక ఆవశ్యకత. ఆ ఆవశ్యకత బాలగోపాల్ రూపంలో రంగం మీదికి వచ్చింది.

బాలగోపాల్‌ది అనంతపురం జిల్లా కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామం. 1952 జూన్ 10న బళ్లారిలో పుట్టాడాయన గణితంలో విశేషమైన ప్రతిభను కనబరిచిన ఆయన కాకతీయ యూనివర్సిటీలో పిహెచ్.డి చేసి 1981లో అదే యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయ్యాడు. అదే సమయంలో ఆయనపై అక్కడి ఉద్యమాల ప్రభావం పడింది. రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ ఉద్యమ అణచివేత పేరుతో జరుగుతున్న హక్కుల హననం ఆయన్ని తరగతి గదులకే పరిమితమై ఉండనివ్వలేదు. అప్పటికే రాష్ట్రంలో రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆంధ్ర ప్రదేశ్ పౌర హక్కుల సంఘం(ఎ.పి.సి.ఎల్.సి.)లో ఆయన క్రియాశీలక భాగస్వామి అయ్యాడు. 1983లో ముప్పయ్యేళ్లు నిండిన నవయవ్వనంలో ఎ.పి.సి.ఎల్.సి. ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడు. 1988 వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాడు.

అది రాష్ట్రంలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణాలో నెత్తురు వరదలుగా పారిన కాలం. ప్రభుత్వ అప్రకటిత యుద్ధంలో కమాండో బలగాల పదఘట్టనలో పల్లెలు కంపించిన కాలం. ఈ రాజ్య హింసను ప్రశ్నిస్తూ ఎ.పి.సి.ఎల్.సి. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన కాలం. ఈ ఆందోళనలన్నింటికీ బాలగోపాల్ నేతృత్వం వహించాడు. స్వయంగా ప్రతి పల్లెనూ

---

హిందూత్వ ప్రయోగాన్ని గుర్తించిన భారత ప్రజలు దానిని మరల తలకెత్తుకోవడం దగ్గరే సమస్య వుంది. ఇది జాతీయంగా బి.జె.పి. పరిష్కరించుకోవాలి. మరి బి.జె.పి.కి మరో పరిష్కారం వుందా? ఇంకోలా మారితే కూడా బి.జె.పి.కి ఆర్.ఎస్.ఎస్. వాసన పోతుందా? ఇక అంతర్జాతీయంగా ఆధునికత, విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి మార్కెట్ సంబంధాలు బలపడుతున్న నేపథ్యంలో ఇంకా రాముడు సీత అంటూనో, పాకిస్తాన్ బూచిని చూపించో ప్రాంతీయ పార్టీల అండతోనే గెలవాలనుకోవడం సాధ్యమా? సుస్థిర, కేంద్రీకృత అధికారానికి గ్యారంటీనిస్తూ ప్రపంచీకరణకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ వుండగా సామ్రాజ్యవాదం ఇంత జబ్బు పడ్డ బి.జె.పి.వంటి తిరోగామి శక్తిని ప్రమోట్ చేస్తుందా? సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు అనుగుణంగా ఎదగని ఏ పార్టీని అది ప్రమోట్ చేయదనేది అందరికీ తెలిసిందే. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షంగా వున్న బి.జె.పి. బలహీనతలే కాంగ్రెస్ గెలుపుకు ప్రధాన కారణం. ఆ బలహీనతల నుండి బయటపడగలదా? బయట పడలేదన్నదే నిజం. గొంతు లోతు సంక్షోభంలో కూరుకుపోయి కూడా పరాజయం క్షోభే కానీ సంక్షోభం కాదన్న వెంకయ్య నాయుడు మాట నిజమా? కాదని చరిత్ర తేల్చేసింది.

తిరిగాడాయన. కడుపుకాలిన ఎందరో తల్లిదండ్రులకు అండగా నిలిచాడు. నిరాడంబర జీవన శైలితో, సాదాసీదాగా జనంలో ఒకడిగా వుండే ఆయన ఎందరికో ఆప్తుడయ్యాడు. ఈ క్రమంలో ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేసి పూర్తికాలం ఉద్యమానికి అంకితమయ్యాడు. అలా ఎందరో దృష్టిలో ఆయన బంగారు భవిష్యత్‌ను కాలదన్నుకొని ముళ్లబాటను ఏరి కోరి ఎంచుకున్నాడు.

మేధావులు చదువులకూ, రాతలకూ, చర్చలకూ పరిమితమైతే రాజ్యం వాళ్లకు జేజేలు కొడుతుంది. అవార్డులను సైతం ఇస్తుంది. కానీ అదే మేధావులు ప్రజల పక్షాన నిలబడితే, ప్రజల కోసం పనిచేస్తే రాజ్యమెంత మాత్రమూ ఉపేక్షించదు. అలాగే బాలగోపాల్‌నూ ఉపేక్షించలేదు. ఎన్నోసార్లు అరెస్టు చేసింది. దొంగ సంస్థల పేర్లతో కిడ్నాప్ చేసింది. మరణం అంచుల వరకూ లాక్కెళ్లింది. అయినప్పటికీ బాలగోపాల్ ప్రజల పక్షం నుంచి వైదొలగలేదు.

90వ దశకంలో ఆయన ఎ.పి.సి.ఎల్.సి.తో విభేదించాడు. నక్సల్స్ హింసను కూడా ఖండించాలనే చర్చను లేవనెత్తాడు. మార్క్సిజం పట్ల అవిశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. మార్క్సిజంలో ఖాళీలున్నాయన్నాడు. 98లో ఆయన పౌరహక్కుల సంఘం నుంచి వైదొలిగి మానవ హక్కుల సంఘాన్ని స్థాపించి దానికి చివరి వరకూ సారథ్యం వహించాడు.

విప్లవోద్యమంతో కొన్ని విషయాల్లో విభేదించినా, విప్లవోద్యమానికి వ్యతిరేకంగా రాసినా, మాట్లాడినా చివరి వరకూ ప్రజల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలకు నేతృత్వం వహించాడు. అడుగడుగునా రాజ్యాన్ని ప్రశ్నిస్తూనే వున్నాడు.

రాజ్యహింసను ప్రశ్నించడంతో ప్రారంభమైన ఆయన ఆ తర్వాతి కాలంలో విస్తృతమయిన పోరాటాల్లో భాగస్వామి అయ్యాడు. స్వయంగా నాయకత్వం వహించాడు. ఆదివాసుల భూమి సమస్య, అనారోగ్య సమస్య, బాక్సైట్ సమస్యల నుండి స్వయం ప్రతిపత్తి సమస్య వరకు జరుగుతున్న అన్ని పోరాటాల్లో బాలగోపాల్ పాల్గొన్నాడు. కారంచేడు, చుండూరులతో పాటు దళితులపై సాగుతున్న అన్ని రకాల అణచివేతల్ని ప్రశ్నించడంలో ముందున్నాడు. పరిశ్రమల్లో, బొగ్గుగనుల్లో కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాడు. మహిళల సమస్యలకు గొంతునిచ్చాడు. అండగా నిలిచాడు. మైనారిటీల హక్కుల కోసం పాటుపడ్డాడు. చట్టాన్ని, రాజ్యాన్ని దాని నిరంకుశ విధానాలను అన్ని రకాలుగాను ఎదిరించి నిలిచి పోరాడాడు. నిర్వాసితుల సమస్య, పర్యావరణ సమస్య, ఫాక్షన్ దాడుల సమస్య, నదీ జలాల వివాద సమస్య, పత్రికా స్వేచ్ఛ సమస్య... అన్నింటా తానుండి సూటిగా పీడిత ప్రజల పక్షం వహిస్తూ వుద్యమించేవాడు. ఈ సమస్యలపై వ్యాసాలు పరంపరగా రాశాడు. పీడితులు ఎక్కడున్నా అది ఇరాక్, పాలస్తీనా, కాశ్మీర్, గుజరాత్, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్ ఏ ప్రాంతమైనా కావొచ్చు, వాళ్ల బాధలకు బాలగోపాల్ స్పందించాడు. వాళ్ల పోరాటాలకు సంఘీభావం ప్రకటించాడు. నేడు ఆయన హఠాన్మరణంతో అన్ని సెక్షన్ల పీడిత ప్రజలు తమ ఆత్మీయ మిత్రుడిని కోల్పోయామని బాధపడుతున్నారు. రైతులు, కార్మికులు, ఆదివాసీలు, దళితులు, మహిళలు మైనారిటీల ప్రజలే కాదు. వివిధ వృత్తుల వారు, వుద్యోగులు, మేధావులు బాలగోపాల్ నిరంతర కృషి, లక్ష్యం ఎడల పట్టుదలను ఎత్తి పడుతున్నారు. ఆయన అంకిత భావానికి, విజ్ఞాన కృషికి, ఉద్యమ పథానికి మార్గదర్శకత్వాన్ని అందించడాన్ని గొప్పగా చెబుతున్నారు.

పౌరహక్కుల ఉద్యమంలో పని చేస్తున్నప్పటి నుండే చట్టాన్ని, న్యాయ శాస్త్రాల లోతుపాతులను, తర్కాన్ని అవగాహన చేసుకున్న బాలగోపాల్, ఆ తర్వాత లా చదివి 1997 నుండి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు మొదలు పెట్టి ప్రజా న్యాయవాది అయ్యాడు. ఒక న్యాయవాదిగా బూటకపు ఎదురు కాల్పులకు వ్యతిరేకంగా పోరుసల్పాడు. ఎన్‌కౌంటర్లలో పాలు పంచుకున్న పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలంటూ జరిగిన పోరాటంలో విజయం సాధించాడు.

ప్రజా ఉద్యమాలు ఎదురు దెబ్బలు తిని బలహీనపడిన నేటి తరుణంలో మానవ హక్కుల బాధ్యత పెరిగిందని అనంతపురంలో ఇటీవల జరిగిన మానవ హక్కుల వేదిక మహాసభల్లో ఉద్ఘాటించాడు.

బాలగోపాల్‌ది అద్భుతమైన రచనా శైలి. ఎన్నో సమస్యలపై ఆయన విస్తృతమైన రచనలు చేశాడు. రాజకీయ, ఆర్థిక విశ్లేషణతో ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో పలు వ్యాసాలు రాసి దేశవ్యాప్తంగా ఎందరో పాఠకులకు సుపరిచితుడయ్యాడు. విప్లవోద్యమంపై ఆయన చేసిన రచనలు కొన్ని రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశాలయ్యాయి. ఆయన మంచి సాహితీ విమర్శకుడు. జీవితంలోని ఖాళీలను పూరించడమే సాహిత్యం పని అన్నాడు.

బాలగోపాల్ ప్రజల మనిషి, హక్కుల కార్యకర్త, నాయకుడు, ప్రజల న్యాయవాది, సామాజికోద్యమాలకు అండ దండ. అలుపెరుగని అవిశ్రాంత కృషీవలుడు. ఆయనలో నిరాడంబరత, అకుంఠిత దీక్ష, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలు ఎన్నదగినవి. ఎన్నో అంశాల్ని తన బుద్ధి బలంతో, మానవీయ కృషితో సాధించి విజయుడిగా నిలిచాడు. ఆయన సామాజిక కార్యకర్త. ఆయన వ్యక్తి కాదు. సమూహంలోనున్న ఒకానొక సమూహం. ఆయనకు 'క్రాంతి' వినమ్ర నివాళిని అర్పిస్తోంది.

# ప్రపంచశాంతికి పెద్ద అవరోధం అమెరికా!
# ఆ దేశ అధ్యక్షుడికే నోబెల్ శాంతి బహుమతి!!

ఇప్పుడు నోబెల్ కమిటీ చేస్తున్న వింతైన శాంతి ప్రయోగమిది. జైదీ బూటుకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చిన అమెరికా మాజీ అధ్యక్షుడు జూనియర్ జార్జిబుష్‌కు ఈ బహుమతి ప్రకటించనందుకు సంతోషిద్దాం. ప్రపంచాన్ని యుద్ధాల్లో ముంచెత్తుతున్న స్థితిలో ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లలో అత్యధిక సంఖ్యలో సైన్యాన్ని మోహరించి నిత్యం దాడులు, మరణాలు రక్తపాతం జరుగుతుండగా సెప్టెంబర్ 11 సాకుతో 44 దేశాలలో కొత్తగా ప్రత్యేక భాగాల్లో సైనిక స్థావరాలతో 60 వేల సైన్యాలను కొనసాగిస్తుండగా, ఇంకా బాల్కన్ దేశాల రక్తపాతానికి, పశ్చిమాసియాలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు, స్వాత్‌లోయలో పాకిస్తాన్ వాయువ్య ప్రాంతంలో దాడులకు ప్రత్యక్షంగా పరోక్షంగా నాయకత్వాన్ని అందిస్తున్న అమెరికాకు అధ్యక్షుడు ప్రపంచ శాంతిదూతగా బహుమతిని అందుకోవడం అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. దీన్ని ప్రపంచ వింతల్లో వింతగానూ, ఈ దశాబ్దపు పెద్ద ఫార్సుగానూ, జోక్‌గాను విమర్శకులు భావిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ఒబామా ఎన్నిక 2008 నవంబర్ 4న జరిగింది. నోబెల్ బహుమతికి నామినేషన్ల గడువు 2009 ఫిబ్రవరి 1న ముగిసింది. 2009 జనవరి 20న ఒబామా అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాడు. రెండు వారాలు కూడా పూర్తి కాకముందే నోబెల్ శాంతి బహుమతికి నామినేషన్ రావడం, కమిటీ 203 పేర్లలో చివరికి వచ్చిన ఆయన పేరునే ఎంపిక చేయడం చూస్తే ఆ కమిటీ అనుసరిస్తున్న ప్రమాణాలనే మనం ప్రశ్నించాల్సి వస్తుంది. గతంలోను అమెరికా అధ్యక్షులకు ఇదే బహుమతి ప్రధానం చేసి విమర్శలకు గురయిన కమిటీ మరల ఇప్పుడు అమెరికా పక్షపాతాన్ని సామ్రాజ్యవాద అగ్ర రాజ్య దాసోహాన్ని ప్రకటించుకుంది.

1895లో ఈ అవార్డును నెలకొల్పిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో ప్రపంచశాంతి బహుమతిని ఎలాంటి వారికి ఇవ్వాలో రాశాడు. వివిధ దేశాల మధ్య సోదర భావం నెలకొల్పడానికి ఆయుధపోటీ నిర్మూలనకు లేదా గణనీయమైన తగ్గింపుకు ఎవరు ఉత్తమంగా కృషి చేస్తారో, ప్రపంచంలో శాంతియుత వాతావరణం ఏర్పడ్డానికి పాటు పడతారో అటువంటి వారికి ఇవ్వాలన్నాడు. ఇవేవీ ఒబామా వ్యక్తిగతంగా చేయలేని పనులు, అమెరికా అగ్ర రాజ్యమే ఆయుధాలను ప్రపంచమంతా గుట్టలు గుట్టలుగా పేర్చి అమ్ముతూ అనేక రకాల యుద్ధాలను ప్రేరేపిస్తోంది. ఇప్పుడు జరుగుతున్న మిలటరీ ఒప్పందాలు, అణు ఒప్పందాలు, సంయుక్త యుద్ధ విన్యాసాలు అందులో భాగమే. ఈ ప్రయత్నాలు చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ఒబామా శాంతి కాముకుడా? శాంతి విధ్వంసకుడా?

ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌కు, ఆఫ్ఘనిస్తాన్ ఆల్‌ఖైదా నాయకుడు సెప్టెంబర్ 11 దాడుల సూత్రధారి బిన్ లాడెన్‌కు ఆ శాంతి బహుమతినిస్తే, ప్రపంచ సామ్రాజ్యవాద మీడియా పనిగట్టుకుని దాడులు చేయవచ్చు, కానీ ఒక సెక్షన్ సంతోషించి వుండేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇప్పుడు ఒబామాకిచ్చిన శాంతి బహుమతి ప్రపంచ ప్రజల అశాంతిని సుస్థిరం చేయడానికేననేది నిర్వివాదాంశం. అసలు అమెరికా అగ్ర రాజ్య అధ్యక్షులుగా వున్నవారికి అటువంటి అర్హత వుంటుందా? ఇది అందరినీ తొలుస్తున్న ప్రశ్న.

ఒబామా ఏం చేశాడని నోబెల్ బహుమతి పురస్కారం అని అమెరికా ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ మండి పడుతుంటే, ప్రపంచనేతగా అమెరికా తన శక్తిని పుంజుకోవడానికి అని డెమొక్రాట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శాంతి, మానవ హక్కుల కోసం నిజంగా పాటుపడుతున్న వారిని కించ పరిచేలా ప్రెసిడెంట్ పలుకుబడి పనిచేయడం విచారకరమని రిపబ్లికన్ జాతీయ కమిషన్ ఛైర్మన్ మిషెల్లీ స్టెల్లీ వ్యాఖ్యానించాడు. నోబెల్ కమిటీ ఛైర్మన్ థోరోజర్న్ జాగ్లాండ్ రాజీనామా చేయాలని నార్వే ప్రతి పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

గతంలో 108 మందికి ప్రపంచ శాంతి బహుమతిని ఇచ్చినా ఇలా సాంప్రదాయానికి భిన్నమైన విధంగా చేయలేదు అని పోలెండ్ మాజీ అధ్యక్షుడు 1983 శాంతి బహుమతి పొందిన లెక్‌వాలేసా ముక్కున వేలేసుకున్నాడు. ఒబామా అణ్వాయుధాలను తగ్గించలేదు. సైన్యాన్ని వెనక్కి రప్పించలేదు. ఆఫ్ఘన్, సోమాలియాలలో దాడులు ఆపలేదు. పైగా ఆఫ్ఘన్‌కు మరో 30 వేల సైన్యాన్ని పంపిస్తున్నాడు. పాలస్తీనా సమస్య ఇన్ని రోజులు గడిచినా పరిష్కారం కాలేదు. ఇరాన్, ఉత్తర కొరియాలలో అణు వివాదం సమసి పోలేదు. ఇంతే కాదు ఒబామాకు అమెరికాలోను చుక్కెదురే. ఆరోగ్య సంస్కరణలను, ఆర్థిక సంస్కరణలను ప్రజలు ఆమోదించడంలేదు. శాంతి బహుమతిని వ్యతిరేకించే వారి సంఖ్య అధికం. నోబెల్ కమిటీ ఛైర్మన్‌తో సహా సమర్థించేవారు అతడి వాగ్దానాలకే ఇచ్చారన్నారు. ప్రోత్సహించడానికేనన్నారు. నోబెల్ కమిటీ ముందస్తు ప్రయోగాలు ఫలిస్తాయా? చర్చలతో శాంతి నెలకొల్పుతానంటే నమ్ముతామా? అంత అజ్ఞానమా? వందల

# భోపాల్ విషాదానికి 25 ఏళ్లు!

ప్రపంచంలోనే అత్యంత దారుణమైన పారిశ్రామిక దుర్ఘటన 1984 డిసెంబర్ 5న మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగింది. ఈ పట్టణంలోని అమెరికాకు చెందిన యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ పురుగు మందులను ఉత్పత్తి చేసేది. యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా ఈ ఫ్యాక్టరీనుంచి మిథైల్ ఐసో సైనేట్ అనే గ్యాస్ లీక్ కావడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది. ఈ దుర్ఘటనలో అధికారిక లెక్కల ప్రకారమే 15వేల 274 మంది ప్రాణాలు కోల్పోయారు, 5 లక్షల 74 వేల మంది ఈ విషపూరిత వాయువు ప్రభావంతో వ్యాధుల బారిన పడ్డారు. ఈ విష వాయువు అక్కడి పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల ఆ తర్వాత పుట్టిన ఎందరో పిల్లలు అంగవైకల్యంతో, రకరకాల వ్యాధి పీడితులుగా పుట్టారు. ఇప్పటికీ ఇటువంటి పిల్లలు పుడుతూనే వున్నారు. ఇప్పటికీ ప్రజలు రకరకాల వ్యాధులకు గురవుతూనే వున్నారు. అంతలా ఇన్నేళ్లుగా ఆ పీడకల అక్కడి ప్రజానీకాన్ని వెంటాడుతూనే వుంది.

ఇరవై అయిదేళ్ల క్రితం ఈ దుర్ఘటన చోటు చేసుకున్నప్పుడు అత్యంత సంచలనం రేగింది. సభ్య సమాజం తీవ్రంగా స్పందించింది. పలు సంస్థలు బాధితుల పక్షాన గళమెత్తాయి. అనేక ఆందోళనలు జరిగాయి. అయినప్పటికీ తమ నిర్లక్ష్యంతో ఇంత మంది ప్రాణాలను బలిగొన్న, ఇన్ని జీవితాల్లో అల్లకల్లోలం సృష్టించిన ఫ్యాక్టరీ యజమానులకు గానీ అధికారులకు గానీ ఎవ్వరికీ ఇంత వరకూ శిక్ష పడలేదు. ఆనాటికి ఛైర్మన్‌గా వున్న వారెన్ అండర్సన్‌ను ఇప్పటికీ అరెస్ట్ చేయలేదు. స్థానిక కోర్టు అతడి అరెస్టుకు వారెంట్లు జారీ చేసినా సిబిఐ స్పందించడం లేదు. ఇంత మంది ప్రజల బతుకులను దుర్భరం చేసిన ఆయన అమెరికాలో హాయిగా విలాసాల్లో మునిగితేలుతున్నాడు. అంతే కాదు బాధితులకు ఇంత వరకూ సరైన నష్ట పరిహారం చెల్లించలేదు.

పర్యావరణంలోని కాలుష్య ప్రభావాన్ని తగ్గించడానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ప్లాంటు స్థలం నుండి విష పూరిత వ్యర్థాలను ఇప్పటికీ తొలగించలేదు. ఇప్పటికీ ఈ ఫ్యాక్టరీకి మూడు కిలోమీటర్ల దూరంలోని భూగర్భజలాల్లో క్రిమిసంహారక, లోహ పూరిత విషపదార్థాలున్నాయని 'సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్' సంస్థ చేసిన తాజా పరిశీలనలో వెల్లడయింది.

ఇప్పటికీ బాధితులు, బాధితుల పక్షాన కొన్ని సంస్థలు నష్ట పరిహారం, విష వ్యర్థాల తొలగింపు, దోషులకు శిక్ష...వంటి డిమాండ్లతో పోరాడుతూనే వున్నారు. ఈ ఇరవై అయిదేళ్ల సందర్భంగా భోపాల్‌లో ఆందోళనలూ, ఫోటో ప్రదర్శనలూ విరివిగా జరిగాయి. భోపాల్ గ్యాస్ పీడిత మహిళా ఉద్యోగ సంఘటన, భోపాల్ గ్రూప్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ యాక్షన్ వంటి సంస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ తమ ఆందోళనను కొనసాగిస్తామని ప్రకటించాయి. ఇంత మందిని బలిగొని ఇంత సంచలనాత్మకమై ఇందరి దృష్టిలోకి వచ్చిన ఈ సంఘటనలోనే బాధితులకు కనీస న్యాయం జరగలేదంటే ఇక మరెన్నో సంఘటనల్లో బాధితుల పరిస్థితి గురించి ఊహించుకోవచ్చు.

బాధితుల మొరను కనీసం పట్టించుకోని మన్మోహన్, దుర్ఘటన జరిగిన ఇరవై అయిదేళ్ల సందర్భంగా భోపాల్ మృతులకు నిస్సిగ్గుగా 'నివాళి'ని అర్పించాడు.

నిజానికి పెట్టుబడిదారులకూ, బహుళ జాతి సంస్థలకూ, సమస్త దోపిడీ వర్గాలకు దాస్యం చేసే భారత ప్రభుత్వం నుంచి బాధితులకు న్యాయాన్ని ఆశించలేం.

మిలిటెంట్ పోరాటమే భోపాల్ బాధితుల ముందు వున్న ఏకైక మార్గం. భోపాల్ బాధితులకు సంఘీభావం ప్రకటించడం, వారి పక్షాన ఉద్యమించడం ప్రజలందరి కర్తవ్యం.

వేల సంవత్సరాల చరిత్ర చెప్పిన పాఠాలను విస్మరిస్తే ఎలా? అగ్ర రాజ్యం, ఆయుధాలున్న వాడు, నయా వలస విధానాన్ని అనుసరిస్తున్నవాడు ప్రపంచ పర్యావరణ విధ్వంసకుడు ప్రపంచీకరణను వ్యూహాత్మకంగా కొనసాగిస్తున్నవాడు ఆ చర్యలను శాంతి కోసం చేస్తాడా? ప్రపంచ ప్రజల ప్రధాన శత్రువు అమెరికా అయితే ఆ దేశ అధ్యక్షపీఠం మీద కూర్చున్న వాళ్లెవరైనా శాంతిని చిత్తశుద్ధితో కోరుకుంటారని భ్రమించే మూర్ఖులుంటారా? ఉంటారేమో. నార్వేలో వున్న నోబెల్ కమిటీ వారే సెలవియ్యాలి.

ఒబామాకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వడాన్ని నిరసిద్దాం

యుద్ధోన్మాద అమెరికాను వ్యతిరేకిద్దాం. ప్రతిఘటిద్దాం.

❑

రెక్టిఫికేషన్ క్యాంపెయిన్‌లో భాగంగా అధ్యయనం కోసం - 6

# సాదాగా జీవించడాన్ని, కష్టపడి పోరాడటాన్ని పట్టుదలతో కొనసాగించండి

మార్చి, 1957

1

మన పార్టీ, ఒక తప్పుల్ని సరిదిద్దుకొనే ఉద్యమాన్ని ఆవిష్కరించబోతోంది. ఇది పార్టీ లోపలి వైరుధ్యాలను, అంతేగాక, పార్టీకి ప్రజలకు మధ్య వైరుధ్యాలను విమర్శ ఆత్మ విమర్శల ద్వారా పరిష్కరించుకునే ఒక పద్ధతి. ఈసారి ఉద్యమం, పెత్తందారీతత్వం, ఒంటెత్తు పోకడ, స్వీయ మానసికతత్వం అనే మూడు చెడు శైలులపై ఎక్కుపెట్టబడుతుంది. తప్పుల్ని సరిదిద్దుకునే ఉద్యమం ద్వారా సాదాగా జీవించడం, కష్టపడి పోరాడటం అనే పార్టీ సాంప్రదాయాన్ని ముందుకు తీసికెళ్లడానికి మనం తప్పనిసరిగా కృషి చేయాలి. విప్లవంలో మన విజయం తర్వాత, మన కొందరి కామ్రేడ్స్‌లో విప్లవ సంకల్పం క్షీణిస్తోంది, వారి విప్లవోత్సాహం తగ్గుముఖం పడుతోంది, ప్రజలకు హృదయపూర్వకంగా సేవ చేయాలనే చైతన్యం మందగిస్తోంది. మన శత్రువులకు వ్యతిరేకంగా పోరాడిన రోజుల్లో ప్రదర్శితమైన చావుని లెక్కచేయని చైతన్యం కూడా అదే విధంగా మందగిస్తోంది. అదే సమయంలో, వారు పదవుల కోసం, ప్రాచుర్యం కోసం రొదచేస్తున్నారు, తమ తిండి గురించి, కట్టుబట్టల గురించి చాలా శ్రద్ధ వహిస్తున్నారు, జీతాల కోసం పోటీ పడుతున్నారు. పేరు ప్రఖ్యాతుల కోసం, స్వంత లాభాల కోసం వెంపర్లాడుతున్నారు. ఈ ధోరణులన్నీ పెరుగుతున్నాయి. గత సంవత్సరం, కేడర్లకు గ్రేడుల నిర్ణయం జరుగుతున్నపుడు, కొందరు ఏడ్చి గోల గోల చేశారని నేను విన్నాను. ప్రజలకు రెండు కళ్లున్నాయి. లేవా? వాటిలో వూరే నీటి చుక్కలనే కన్నీరు అంటాం. గ్రేడింగు తమ వాంఛలకు అనుగుణంగా లేకపోతే, వారి చెంపల మీద కన్నీటి ధార ప్రవహిస్తుంది. చియాంగ్ కై-షేక్ వ్యతిరేక యుద్ధకాలంలో గానీ, అమెరికాను ప్రతిఘటించి, కొరియాకు తోడ్పడే ఉద్యమ కాలంలోగానీ, వ్యవసాయ సంస్కరణ కాలంలో కానీ విప్లవ ప్రతీఘాతకులను అణచివేసే వుద్యమ కాలంలోగానీ, సోషలిజాన్ని నిర్మించేటపుడు కానీ, వారు కన్నీరు కార్చలేదు. కానీ, వారి వ్యక్తిగత ప్రయోజనాలు దెబ్బతినగానే, కన్నీరు ఏరుల్లాగా ప్రవహించనారంభించాయి. ఎవరో మహానుభావుడు మూడు రోజులపాటు తిండి తినలేదని కూడా నేను విన్నాను. ఎవరైనా గానీ, మూడు రోజుల పాటు తిండి తినకపోతే పెద్దగా పోయేదేమీలేదు గానీ, అది ఒక వారందాకా కొనసాగితే, కొంత ప్రమాదకరమవుతుందని నేనంటాను. క్లుప్తంగా, పేరు ప్రతిష్ఠల కోసం, పదవుల కోసం పెనుగులాడడం, జీతాలు తిండి కట్టుబట్టలు, సౌఖ్యాలను పోల్చి చూసుకోవడం అనే ధోరణి పుట్టుకొచ్చింది. తమ వ్యక్తిగత ప్రయోజనాల దృష్ట్యా నిరహార దీక్ష పట్టడం, కన్నీళ్లు పెట్టుకోడం అనే దాన్ని ప్రజలలోని ఒక రకమైన వైరుధ్యం కింద భావించవచ్చు. ' లింగ్ చుంగ్ రాత్రి పారిపోతాడు'[1] అనే ఒక ఒపేరాలో " హృదయం బద్ధలైతే తప్ప మగాడు అంత తేలికగా కన్నీరు పెట్టడు" అనే గేయం వుంది. వీరు సరిగ్గా అటువంటి మగాళ్లేనని మన కామ్రేడ్స్‌లో కొందరి గురించి (బహుశా మహిళలు కూడా) చెప్పచ్చు. గ్రేడింగ్ విషయం వచ్చేదాకా, వారంతా తేలికగా కన్నీరు కార్చరు. అటువంటి ప్రవర్తన కూడా తప్పనిసరిగా సరిదిద్దబడాలి, అది సరిదిద్దబడనక్కర్లేదా? ఊరికే కన్నీరు కార్చడం సరైంది కాదు. అయితే, ఒకరి హృదయం బద్దలైనపుడో? కార్మికవర్గ, శ్రమజీవి ప్రజాబాహుళ్య భవిష్యత్తు అపాయంలో వున్నప్పుడు, అపుడు కొంత కన్నీరు కార్చవచ్చు. నీకు ఏ ర్యాంకు ఇవ్వబడినప్పటికీ, నీకు తప్పు గ్రేడ్ ఇవ్వబడినప్పటికీ, నీవు కన్నీరు పెట్టకూడదు, వాటిని లోపల్నే అట్టిపెట్టేయ్యాలి. ఈ ప్రపంచంలో చాలా అన్యాయం వుంది. నీకు తగిన గ్రేడు లభించి ఉండకపోవచ్చు. అయితేనేం, అది స్వల్ప విషయం, కాబట్టి దాన్ని గురించి గొడవ పెట్టుకోవడం అనవసరం, నీకు తినడానికి సరిపడేంత తిండి వున్నంత కాలం నీవు సంతృప్తిగా వుండాలి. మనదొక విప్లవ పార్టీ కదా, అందుచేత, ఎవరూ ఆకలితో చావడాన్ని మనం అనుమతించం. ఆకలికి అలమటించి చావనంత కాలం, ఎవరైనాసరే, విప్లవ కృషిని ఒనర్చాలి, కష్టపడి పనిచేయాల్సి వుంటుంది. నేటి నుండి పదివేల సంవత్సరాల తర్వాత కూడా కష్టపడి పనిచేయాల్సే వుంటుంది. కమ్యూనిస్టు కష్టపడి పనిచేసి, అర్ధ మనస్కంగా గానీ, లేదా ముప్పావు మనసుతోనో కాక, నిండు మనసుతో ప్రజలకు సేవ చేయాలి. తమ విప్లవ సంకల్పం క్షీణిస్తున్న వారు, తప్పుల్ని సరిదిద్దుకునే వుద్యమం ద్వారా తమ చైతన్యాన్ని పునరుజ్జీవింప చేసుకోవాలి.

2

మనం విప్లవ యుద్ధాలకాలంలో ప్రదర్శించిన శక్తిని, ఆ విప్లవోత్సాహాన్ని, ఆ చావుని లెక్క చేయని చైతన్యాన్ని మనం కొనసాగించాలి. విప్లవ కృషిని కడకంటా కొనసాగించాలి. చావును లెక్క చేయకపోవడం అంటే ఏమిటి? 'నీటి అంచు' అనే నవలలో, చావును లెక్క చేయని మూడవ సోదరుడు షిఅయు అని పిలవబడే ఒక పాత్ర వుంది. సరిగ్గా మనం అనుకుంటున్న చైతన్యమే అతడికి వుంది. ఈ చైతన్యంతోనే గతంలో మనం విప్లవాలు చేశాం. మనిషికి ఒకే జీవితం వుంటుంది, మహా అయితే, అరవై డెబ్బై, ఎనభై లేదా తొంభై ఏళ్లు బతకవచ్చు. కనీసం మీరు పనిచేయగల్గినంత కాలం మీరు ఎంతో కొంత

# ప్రజారాశులతో సన్నిహిత సంబంధాలను కొనసాగించండి

-మావో

పనిచేయాలి. విప్లవోత్సాహంతోను, చావుని లెక్క చేయని చైతన్యంతోనూ మీరు పనిచేయాలి. కొందరు కామ్రేడ్స్‌కు ఈ ఉత్సాహం, ఈ చైతన్యం లోపించింది. వారి పురోగతి ఆగిపోయింది. ఇది మంచి పరిణామం కాదు. వారిలో బోధన నిర్వహించాలి.

యావత్తు పార్టీ రాజకీయ, సైద్ధాంతిక కృషిని దృఢ పర్చుకోవాలి. ఈనాటి సమావేశంలో వున్న అనేక మంది కామ్రేడ్స్ సైన్యానికి చెందినవారు. సైన్యంలో వ్యవహారాలు ఎలా వున్నాయి? శాంతి కాలంలోని రాజకీయ కృషికి, యుద్ధకాలంలోని రాజకీయ కృషికి మధ్య కొంత తేడా లేదా? యుద్ధకాలాల్లో ప్రజారాశులతో సన్నిహిత సంబంధాలు పోతపోసుకోబడాలి, అధికారులు, సైనికులతోనూ సైన్యం ప్రజలతోను తప్పనిసరిగా మమేకమైపోవాలి. అటువంటి సమయాల్లో, మనకు కొన్ని లోటుపాట్లు వుంటే, ప్రజలు మనల్ని క్షమిస్తారు. ఇపుడు శాంతి కాలం. మనం పోరాడాల్సిన సమరాలేవీ లేవు. మనం చేయాల్సిందల్లా తర్ఫీదు పొందడమే. ప్రజారాశులతో సన్నిహిత సంబంధాలను పట్టుదలతో కొనసాగించకపోతే, వారికి సహజంగానే మన లోటుపాట్లను క్షమించడం కష్టమవుతుంది. మిలటరీ, ర్యాంకులు[2], తదితర పద్ధతులు ప్రవేశ పెట్టబడినప్పటికీ, ఇప్పటికీ పై ర్యాంకులలోని వారు, తమ కింద పనిచేసే వారిలో ఒకరుగాను, కేడర్లు సైనికులతో ఒకరుగాను మసలుకోవాలి, కిందస్థాయివారు తమ పై స్థాయి వారిని విమర్శించడానికి, సైనికులు కేడర్లను విమర్శించడానికి అనుమతి ఇవ్వబడాలి. ఉదాహరణకు, విమర్శలను ప్రవేశపెట్టడానికి అవకాశం కల్గచేసేందుకు గానూ పార్టీ సమావేశాన్ని నిర్వహించవచ్చు. "మూడు చెడుగుల" వ్యతిరేక ఉద్యమంలో " మనం చాలా ఏళ్లపాటు ఆజ్ఞలు జారీ చేస్తుండడం మనకు బాగానే వుంది, ఇపుడు కొంత కాలంపాటు, పోనీ ఒక వారం రోజుల పాటు మనల్ని విమర్శించడానికి మనకింద పనిచేసే వారికి అవకాశమిస్తే అది బాగుండదా?" అని కామ్రేడ్ చెన్ యి అన్నారు. అది బాగుంటుందని అతని ఉద్దేశ్యం. అతడన్న దానితో నేను ఏకీభవిస్తాను. మన కింద పనిచేసే వారికి మనల్ని విమర్శించడానికి ఒక వారం రోజుల పాటు అవకాశమివ్వండి. విమర్శలు ఆరంభమవబోయే ముందు కొన్ని సన్నాహాలు చేయండి, అపుడు ఏదో ఒక నివేదికను ప్రవేశపెట్టండి. ఇక అపుడు మీ లోటుపాట్ల గురించి కొంత చెప్పండి, అది మహా అయితే, ఒకటి, రెండు, మూడు లేదా నాలుగు అంశాలకు మించకపోవచ్చు. ఇక అపుడు కొన్ని అదనపు అంశాల గురించి మాట్లాడి, విమర్శలు చేయడానికై కామ్రేడ్స్‌ను మాట్లాడనివ్వండి. ప్రజానీకం నిష్పక్షపాతంగా వుంటారు. మన రికార్డును వారు సరకు చేస్తారు. కంపెనీ, ప్లటూను కమాండర్లు కూడా విమర్శలు చేయడానికి తమ సైనికులకవకాశమివ్వాలి. సంవత్సరానికొకసారి, అనేక రోజులపాటు విమర్శ మీటింగులు నిర్వహించడం అత్యుత్తమం గతంలో, మనం మన సైన్యంలో, ఈ రకం ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో పెట్టాం. అది, సత్ఫలితాలనిచ్చింది కూడా. మిలటరీ ర్యాంకులు, తదితర 23 పద్ధతులను అమలు చేయడం మూలంగా పై, కింది స్థాయిల మధ్యా, అధికారులు, సైనికుల మధ్య సైనికులకు ప్రజలకు మధ్య, సాయుధ బలగాలకు స్థానిక అధికారులకు మధ్య సంబంధాలను బెడిసిపోనీయకండి. పై స్థాయిలోని వారు, కింది స్థాయిలోని వారితో సన్నిహిత సంబంధాలను కొనసాగించాలనీ, అవి కామ్రేడ్లీ సంబంధాలుగా వుండాలనీ మళ్లీ చెప్పనక్కర్లేదు. కేడర్లు, సైనికులతో సన్నిహిత సంబంధాలను పోత పోసుకోవాలి, వారితో మమేకమవ్వాలి. సాయుధ బలగాలు కూడా అదే విధంగా ప్రజలతోనూ, స్థానిక పార్టీ మరియు ప్రభుత్వ సంస్థలతోనూ సన్నిహిత సంబంధాలను కొనసాగించాలి.

మన కామ్రేడ్స్ ఈ విషయాన్ని గమనించాలి: మీ ఉద్యోగం, మీ ఉన్నత పదవి లేదా సీనియారిటీల అధికారం మీద బతకవద్దు. సీనియారిటీ విషయానికి వస్తే, మనం అనేక సంవత్సరాలుగా విప్లవం చేస్తున్నాం, ఈ రికార్డు గుర్తింపులోకి వస్తుంది. అయినప్పటికీ మనం దానిమీద బతకకూడదు. నిజమే, నీవు అనేక సంవత్సరాల పాటు పనిచేసిన వెటరన్‌వే. అదంత వున్నాగానీ, నీవు పిచ్చిపన్లు చేసి, చెత్త వాగుడు వాగితే, ప్రజలు నిన్ను క్షమించరు. గతంలో నీవు ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ, నీది ఎంత పెద్ద పదవైనప్పటికీ, ఈ రోజున నీవు సరిగా పని చేయకపోతే, సమస్యలను సరిగా పరిష్కరించక తద్వారా, ప్రజల ప్రయోజనాలను దెబ్బ తీస్తే, వారు నిన్ను క్షమించరు. కాబట్టి మన కామ్రేడ్లు సీనియారిటీ మీద కాక, సమస్యలను సవ్యంగా పరిష్కరించడం మీద ఆధారపడాలి. ఇక్కడ సీనియారిటీ లెక్కలోకి రాదు. సవ్యతే లెక్కలోకి వస్తుంది. నీవు సీనియారిటీ మీద ఆధారపడలేవు. కాబట్టి నీవు ఎన్నడూ అధికారివే కాదు అన్నట్లుగా నీవు దాన్ని గురించి మర్చిపోవడమే మంచిది. అంటే, పెత్తందారు వేషాలను, బ్యూరాక్రటు వేషాలను పక్కకుబెట్టి పోజులు కొట్టడం ఆపేసి ప్రజల మధ్యకు, నీ కింద పనిచేసే వారి మధ్యకు పోవాలి. మన కేడర్లు, ప్రత్యేకించి మన పాత కేడర్లు ఈ అంశాన్ని తప్పనిసరిగా దృష్టిలో వుంచుకోవాలి.

# రోగగ్రస్త వ్యవస్థను మైక్రోస్కోప్‌లో చూపించిన స్వైన్ ఫ్లూ

ఇటీవలి కాలంలో స్వైన్ ఫ్లూ ప్రపంచవ్యాప్తంగా మృత్యుఘంటికలు వినిపించింది. మనదేశంలోనూ అనేక మంది మరణాలకు ఇది కారణమయింది. తుమ్మొచ్చినా దగ్గొచ్చినా స్వైన్ ఫ్లూనేమో అని హడలిపోయేలా పరిస్థితి విషమించింది. ఇది కేవలం ప్రజల శారీరక మానసిక అనారోగ్యాల, ఆందోళనల సమస్యగానే మారలేదు. సామాజిక, ఆర్థిక రంగాలనూ ప్రభావితం చేసింది. పిల్లలను బడికి పంపాలంటే భయం, పెద్దలు ఆఫీసులకో, పనులకో పోవాలంటే భయం, ప్రయాణాలు చేయాలంటే భయం, పెళ్లిళ్లు పేరంటాలూ, సినిమాలూ, షికార్లకూ పోవాలంటే భయం, నల్గురు కూడిన చోటికి పోవాలంటే భయం... ఎక్కడికి వెళ్తే ఏం అంటుకుంటుందోననే ఆందోళన. ఇంటికి ఎంత ఆత్మీయులు వస్తున్నారన్నా భయమే– హెచ్1 ఎన్1ను మోసుకొస్తున్నారేమోనని. పలు నగరాల్లో కొద్దిరోజులు పాఠశాలలూ, కార్యాలయాలనూ మూసేశారు కూడా. ఈ పరిస్థితి షేర్ మార్కెట్‌నూ, విదేశీ పెట్టుబడులనూ ప్రభావితం చేసింది. ప్రపంచవ్యాప్తంగాస్వైన్ ఫ్లూ మూల్యం 80 వేల కోట్ల డాలర్లు వుండవచ్చుని ఒక అంచనా.

ఇంతగా ప్రజలను భయ భ్రాంతులను చేసిన స్వైన్ ఫ్లూ పట్ల మన పాలకులు అత్యంత వుదాసీనంగా వ్యవహరించారు. మార్చి నెలలోనే మెక్సికోలో మొదలైన ఈ వైరస్ వేగంగా వుత్తరార్థ గోళమంతా వ్యాపించింది. దక్షిణార్థ గోళానికీ వ్యాపిస్తుందని రెండున్నర నెలల ముందే ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించినప్పటికీ మన దేశం నిమ్మకు నీరెత్తినట్టుగా వుంది. మిగతా దేశాలు వ్యాక్సిన్లూ, మందులనూ సిద్ధం చేసుకుంటుంటే మన దేశం పట్టనట్టే వుండిపోయింది.

నిజానికి మన దేశంలో ఏ అంటువ్యాధయినా యిట్టే వ్యాపించడానికి అన్ని అవకాశాలూ వున్నాయి. అత్యధిక మెజారిటీ ప్రజానీకం పేదరికం అనే అతి పెద్ద వ్యాధి పీడితులు. ఫలితంగా పోషకాహార లోపంతో రోగనిరోధక శక్తి తగ్గిపోయి ఏ ఇన్ఫెక్షన్ అయినా త్వరగా సోకుతుంది. దీనికి తోడు తినే తిండి, నీరు, గాలి అన్నీ కలుషితమయిపోవడం... చిన్న చిన్న యిళ్లల్లో లేదా మురికివాడల్లో కిక్కిరిసినట్టుగా వుండడం... ఈ కారణాలన్నింటి వల్లా వ్యాధులు పుట్టడమూ, వ్యాపించడమూ చాలా సులువు. ఇదంతా పాలకులు ఎరిగినదే అయినా ప్రజల బాగోగుల పట్ల పాలకులకెందుకు పట్టింపు వుంటుంది?

దేశవ్యాప్తంగా ఏ నివారణ చర్యలూ తీసుకోని కేంద్ర సర్కార్ బాటలోనే, స్వైన్ ఫ్లూ కేసు మొట్ట మొదట నమోదయిన ఆంధ్రప్రదేశ్ సర్కారూ నడిచింది. నివారణ పట్ల నిర్లక్ష్యం వహించిన పాలకులు స్వైన్ ఫ్లూ ప్రవేశించి స్వైర విహారం చేస్తున్నప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదు. మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోనే ఒక్క ఎర్రగడ్డ ఛాతీ ఆస్పత్రిలో మాత్రమే స్వైన్ ఫ్లూ పరీక్షలు చేశారు. ఇక్కడ కూడా పరీక్షలు పూర్తిగా చేసే అవకాశం లేదు. రక్తం వగైరా నమూనాలను సేకరించి ఢిల్లీలోని జాతీయ అంటువ్యాధుల నిరోధక సంస్థకు పంపించాల్సిందే. మొత్తం దేశానికి ఇదొక్కటే కేంద్రం. కాబట్టి ఫలితాలు ఆలస్యంగా 48 గంటలకు వస్తాయి.

ఇక చికిత్స విషయానికి వస్తే స్వైన్ ఫ్లూ చికిత్స చేయడానికి గుర్తింపు పొందిన ఆస్పత్రులంటూ రాష్ట్ర ఆరోగ్య శాఖ హైదరాబాద్‌లోని నాలుగు ఆస్పత్రుల జాబితాను ఇచ్చింది. కానీ కేవలం ఒక్క ఎర్రగడ్డ ఆస్పత్రిలో మాత్రమే చికిత్స చేస్తున్నారు. ఇక్కడ కూడా పది వెంటిలేటర్లు, ఇరవై పడకలు మాత్రమే వున్నాయి. దీనికి 17.60 లక్షల నిధులను కేటాయించామని ప్రభుత్వం సంతృప్తి చెందుతోంది. కేటాయించిన నిధులు ఎంత శాతం రోగులకు ఉపయోగంలోకి వస్తాయనే లెక్కలు పక్కన పెట్టినా వ్యాధి తీవ్రత ఈ స్థాయిలో ఉన్నపుడు ఈ నిధులు ఏ మూలకి చాలుతాయి? ఇక ఆయా జిల్లాల్లో దీనికి సంబంధించి

---

సాధారణంగా చెప్పాలంటే, కొత్త కేడర్లకు అంతగా ఈ అవలక్షణాలు లేవు. పాత కేడర్లు, కొత్త కేడర్లను సమాన స్థాయిలో చూడాలి. పాత కేడర్లు, అనేక తీర్లలో కొత్త కేడర్లంత మంచిగా లేరు, వారి నుండి నేర్చుకోవాలి.

వివరణలు

1. మింగ్ వంశకాలంలో రచించబడ్డ 'ఒక కత్తి కథ' అనే కుంచు ఒపేరాలో 'లిన్ చుంగ్ రాత్రి పారిపోయాడు' అనేది ఒక అంకం. కుంచు ఒపేరా, కియాంగ్స్, రాష్ట్రంలోని కున్‌షాన్‌లో పుట్టింది.

2. మిలటరీ ర్యాంకుల పద్ధతి 1955 సెప్టెంబర్‌లో ప్రవేశ పెట్టబడింది, 1965 మేలో రద్దుచేయబడింది.

* మొదటి భాగం, ట్సీనాన్‌లో 1957 మార్చ్ 18న జరిగిన పార్టీ కేడర్ల సమావేశంలోని ప్రసంగపు భాగం. రెండవది, అదే సంవత్సరం మార్చ్ 19న నాంకింగ్‌లో జరిగిన పార్టీ కేడర్ల సమావేశంలోని ప్రసంగపు భాగం.

ప్రభుత్వ పరంగా ఎటువంటి ఏర్పాట్లూ లేవు. ఈ పరిస్థితి ప్రజారోగ్యశాఖ దుస్థితికి నిలువుటద్దం పడుతోంది.

స్వైన్ ఫ్లూ ఇప్పుడిప్పుడే వదిలేది కాదనీ వచ్చే రెండేళ్లలో దేశంలోని మూడోవంతు జనాభాకు ఇది సోకే ప్రమాదం వుందని ఆరోగ్యశాఖ సెలవిస్తోంది. కానీ నివారణ చర్యల పట్ల మాత్రం ఆసక్తి చూపడం లేదు.

పైగా తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి స్వైన్ ఫ్లూను కూడా ఆరోగ్యశ్రీలో చేర్చామని గొప్పలు చెప్పుకుంటోంది ప్రభుత్వం. నిజానికి ఆరోగ్యశ్రీ పథకం పేరిట నిధులను కార్పోరేట్ ఆస్పత్రులకు తరలించి ప్రభుత్వ ఆస్పత్రులను దెబ్బతీయడంవల్లనే నేడు ప్రజారోగ్య వ్యవస్థ ఇంత అస్తవ్యస్తంగా తయారయింది. స్వైన్ ఫ్లూకు వైద్యం చేయడానికి 'ఆరోగ్య శ్రీ' ప్యాకేజీని లక్ష నుంచి లక్షన్నరకు పెంచాలని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ప్రతిపాదించింది. ఇప్పటికే ఈ పథకం పేరిట కోట్ల నిధులు పొందుతున్న కార్పోరేట్ ఆస్పత్రులకు మరింత లాభం చేకూర్చే ప్రతిపాదన యిది. పేద ప్రజల వైద్యాన్ని ఎన్నడూ పట్టించుకోని ప్రభుత్వాలు పేద ప్రజల వైద్యం పేరుతో కార్పోరేట్ ఆస్పత్రులకు మాత్రం కోట్ల రూపాయలను తాయిలాలుగా ఇస్తున్నాయి. ప్రభుత్వం నుంచి కోట్ల నిధుల రాయితీలను పొందుతున్న కార్పోరేట్ ఆస్పత్రులేవీ స్వైన్ ఫ్లూ చికిత్సకు ముందుకు రావడంలేదు. వైద్యాన్ని కేవలం వ్యాపారంగానే భావిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి ఆస్పత్రుల నుంచి మనం ప్రజాహితాన్ని ఆశించడం అవివేకమే అవుతుంది.

ఒకవైపు ఈ వ్యాధి చికిత్సావకాశాలు ఇంత అధమస్థాయిలో వుండగా మరోవైపు దేన్నయినా మార్కెట్ చేసుకొని లాభాలు గడించాలనుకునే పెట్టుబడిదారీ, వ్యాపార వర్గాలు స్వైన్ ఫ్లూను తమకు లాభాలపంట పండించే వనరుగా భావిస్తున్నాయి. ఈ వ్యాధిని నిరోధించే మందులనూ సేవలను అందిస్తామని ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టే డ్రై క్లీనింగ్ తయారు చేశామంటూ ఒక కంపెనీ బూటకపు ప్రచారం చేసుకుంది. ఇప్పటి వరకూ ఫ్లూ నిరోధానికి వినియోగించే వ్యాక్సిన్‌కు పెద్ద డిమాండ్ వుండేది కాదు. కానీ ప్రస్తుతం పెరుగుతున్న డిమాండ్‌ను లాభం చేసుకోవడం కోసం పలు బహుళజాతి కంపెనీలు ఈ వ్యాక్సిన్ తయారు చేయడానికి పోటీలు పడుతున్నాయి. ఈ వ్యాక్సిన్ తయారీ ఖర్చు ఒక డాలరుకు మించదు. కానీ ఈ కంపెనీలు ఆరు డాలర్ల ధరను నిర్ణయించాలని యోచిస్తున్నాయి. ఇక చేతులు కడుక్కునే సబ్బులూ, లిక్విడ్‌లూ, ముఖానికి కట్టుకునే ముసుగు(మాస్క్)లకు బోల్డు గిరాకీ పెరిగింది. ఈ మాస్క్‌లను కూడా విపరీతమైన ధరలకు అమ్ముతూ వ్యాపారులు లాభాలు చేసుకుంటున్నారు. ఇక పనిలో పనిగా నల్లబజారు వ్యాపారులు వున్న మందులను అక్రమ నిల్వలు చేస్తూ లాభాలు చేసుకుంటున్నారు.

స్వైన్ ఫ్లూ వల్ల నష్టపోయేది, కష్ట పడేది, చివరికి ప్రాణాలు కోల్పోయేది పేద, మధ్య తరగతి ప్రజలే. ఉన్నత వర్గాలు ఎన్ని డబ్బులైనా వెదజల్లి వైద్యాన్ని కొనుక్కోగలరు. శవాల మీద పేలాలు ఏరుకున్నట్లుగా కార్పోరేట్ ఆస్పత్రులూ, పెట్టుబడిదారీ, వ్యాపార వర్గాలు లాభాల పంట పండించుకుంటున్నారు. వర్గ సమాజంలో రోగాలు కూడా దోపిడీ సాధనాలుగా వుపయోగపడుతాయి. ఇటువంటి రోగాలను నిరోధించాలంటే ముందుగా ఈ రోగ గ్రస్త వ్యవస్థకు చికిత్స చేయాలి. దోపిడీకి స్థానంలేని సమాజం మాత్రమే రోగాలతో చిత్తశుద్ధితో పోరాడుతుంది. రోగాలను కనీస స్థాయికి తగ్గిస్తుంది.

**విప్లవ యుద్ధం :** యుద్ధ స్వభావం, దాని పరిస్థితులకు సంబంధించిన సాధారణ సూత్రాలతో పాటు, విప్లవవర్గ యుద్ధం కానీ, జాతీయ విప్లవ యుద్ధం కానీ, దాని స్వంత, నిర్దిష్టమయిన పరిస్థితులు, స్వంత, నిర్దిష్టమైన స్వభావం కల్గి వుంటుంది. కనుక యుద్ధ సాధారణ సూత్రాలతో పాటు, విప్లవ యుద్ధం, నిర్దిష్ట సూత్రాలు కల్గి వుంటుంది. విప్లవ యుద్ధం యొక్క నిర్దిష్ట పరిస్థితులు, దాని స్వభావం తెలుసుకుంటే తప్ప, దాని ప్రత్యేక సూత్రాలు అర్థం చేసుకుంటే తప్ప, ఆ విప్లవ యుద్ధాన్ని నడుపలేవు. అందులో విజయాన్ని సాధించనూ లేవు.

- మావో

# వడ్డద అమర వీరనారులకు విప్లవ జోహార్లు!

శ్రీకాకుళం–కోరాపుట్ ఉమ్మడి డివిజన్ పరిధిలోని రాయగఢ జిల్లా కొలనార్ బ్లాక్ వడద గ్రామంలో 2009 ఆగస్ట్ 12న గెరిల్లా దళంపై ఎపి గ్రేహౌండ్స్ నాయకత్వంలో జరిగిన క్రూరదాడిలో కామ్రేడ్స్ పోతనపల్లి సుభద్ర (స్వర్ణ, విజయ), రాజేశ్వరి (దివ్య), ఆరతి (జీవని)లు వీరోచితంగా పోరాడుతూ ప్రాణత్యాగం చేశారు. వారి అమరత్వాన్ని ఎత్తిపడుతూ వారి ఆశయసాధనలో దృఢంగా ముందుకు సాగుతామని శపథం చేస్తూ ఈ అమరవీరనారులకు అరుణారుణ జోహార్లను అర్పిద్దాం.

## సిక్కోలు ఉద్యమాల వనం ఉద్దానంలో వికసించిన పోరుమల్లె పోతనపల్లి సుభద్రకు విప్లవ జోహార్లు!

శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతం ఉద్యమాల వనంగా పేరుగాంచింది. ఉద్దానం ప్రాంతంలోని బొడ్డపాడు గ్రామానికి తొలి శ్రీకాకుళ సాయుధపోరులో సుస్థిరమైన స్థానం వుంది. కామ్రేడ్ తామాడ గణపతి, తామాడ చినబాబు, సుబ్బారావు పాణిగ్రాహి, మదనాల దుష్యంత్, పి.యు.సి. అప్పారావు, దున్న గోపాలరావు, బైనపల్లి పాపారావు, సరస్వతి, అంకమ్మ వంటి వీరయోధులను పోరుకు అందించిన పల్లె అది. వాళ్ల వారసత్వాన్నే కొనసాగిస్తూ మలి శ్రీకాకుళ పోరులో కామ్రేడ్స్ పోతనపల్లి పారమ్మ (చిట్టక్క), పోతనపల్లి రుక్మిణి (అరుణ)లు అమరులైనారు. అలాంటి పోరుపల్లెలో 35 సంవత్సరాల క్రితం పురుడు పోసుకుంది మన పోతనపల్లి సుభద్ర (స్వర్ణ, విజయ).

కామ్రేడ్ సుభద్ర చిన్నప్పటి నుండీ విప్లవ రాజకీయాల పట్ల ప్రభావితమై గ్రామంలో జరిగే ప్రతి విప్లవ కార్యక్రమంలో భాగమైంది. ఆమెకు చిన్నప్పటి నుండే ఆట, పాట అంటే ప్రాణం. అందుకే గ్రామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక బృందంలో సభ్యురాలైంది.

శ్రీకాకుళ సాయుధ పోరాటం తాత్కాలికంగా సెట్‌బ్యాక్ అయ్యాక ఆ గ్రామంలో విప్లవ పార్టీలతో పాటు విప్లవం పేరు చెప్పుకునే అనేక పార్టీలు ఆవిర్భవించాయి. ఒక విధంగా చెప్పాలంటే దేశంలో విప్లవ పార్టీలు, విప్లవ పార్టీల పేరిట చెలామణీ అయ్యే ఇతర పార్టీలు బొడ్డపాడు గ్రామంలోనూ వున్నాయి. కామ్రేడ్ స్వర్ణ 1990కు ముందు లిబరేషన్ పార్టీలో పని చేసింది. తర్వాత ఆ పార్టీ దివాళాకోరు రాజకీయాలను ఎండగట్టి అప్పటికే ఆ ప్రాంతంలో వివిధ ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న పీపుల్స్‌వార్ పార్టీలో భాగమయింది. 1990 ప్రారంభం నుండి పార్టీ రాజకీయాలను ప్రచారం చేయడంలో ముందు నిలిచింది. 1990 మేలో వరంగల్‌లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం కావడానికి కృషి చేసింది. తరువాత హైదరాబాద్‌లో జరిగిన మండల రిజర్వేషన్ సభలకు గానీ, శ్రీకాకుళంలో రాడికల్ యువజన మహాసభలకు గానీ ప్రజలను కదిలించడంలో తన కృషి మరువలేనిది.

1990 నుండి పూర్తికాలం కార్యకర్తగా మారి అంచెలంచెలుగా తన రాజకీయ జీవితాన్ని అభివృద్ధి చేసుకుంది. 1990 చివర్లో జిల్లా కమిటీ నిర్ణయంలో భాగంగా కామ్రేడ్ వెంపటావు సత్యం, ఆదిబట్ల కైలాసం నాయకత్వంలో ఆనాడు జరిగిన శ్రీకాకుళ ఆదివాసీ రైతాంగ పోరాటం జ్వాలలై ఉవ్వెత్తున ఎగసిపడిన ప్రాంతాన్ని ఆర్గనైజ్ చేయడం కోసం పంపబడిన తొమ్మిది మంది సాయుధ దళంలో సభ్యురాలైంది. ఎత్తయిన కొండలు, తెలియని స్థానిక ప్రజల భాష, అలవాటు లేని ఆహారం...ఇవన్నీ నాటి దళంకు పరీక్షా కాలమనే చెప్పాలి. విప్లవం పట్ల దృఢ సంకల్పంతో ఈ సమస్యలను అధిగమిస్తూ కామ్రేడ్ విజయ స్వర్ణక్కగా కొండబారిడి సవర ప్రజలలో చెరగని ముద్ర వేసింది.

1991 నుండి ఆదివాసీ రైతుకూలీ సంఘం నాయకత్వంలో ప్రజలు అనేక పోరాటాల్లో కదిలారు. ముఖ్యంగా ఆదివాసీ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే డిమాండ్‌తో వేలాది మంది ప్రజలు పార్వతీపురం ఐ.టి.డి.ఎ.ను చుట్టుముట్టారు. అలాగే స్థానిక షావుకార్లు ఫాయిదా, ఖండనల పేరుతో ఆదివాసీల పంటలను కారు చౌకగా దోచుకోవడానికి వ్యతిరేకంగా వందలాది మంది కదిలారు. ఈ పోరాటాల్లో కామ్రేడ్ స్వర్ణ పాత్ర ప్రముఖమైందనే చెప్పాలి.

1995లో ఏరియా కమిటీ సభ్యురాలిగా ప్రమోట్ అయి పాలకొండ దళంలో బాధ్యతలను కొనసాగించింది. భామిని, సీతంపేట, పాలకొండ, హిర మండలం ప్రాంతాలలో వున్న వందలాది ఎకరాల ఆదివాసేతరుల భూములను స్థానిక ప్రజలకు పంపిణీ చేయడంలో క్రియాశీల పాత్రను పోషించింది. 1995లో భామిని మండలం ఇప్పగూడ, మాసగూడ పరిధిలో వందల ఎకరాలలో వున్న ఆదివాసేతర భూస్వాముల జీడిపంటను కామ్రేడ్ స్వర్ణ నాయకత్వంలో వందలాది ప్రజలు

కదిలి స్వాధీనం చేసుకున్నారు. 2001 భామిని మండలంలో ఘనసర, నులకజోడు గ్రామాల్లో జరిగిన కరువు దాడుల్లో వందలాది మందిని కదిలించి కరువు దాడులను విజయవంతం చేసింది.

1998లో ఉద్దానంలో డిప్యూటీగా పనిచేసింది. 1999, 2000లలో దేవగిరి దళం డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. పార్టీ అవసరాల రీత్యా కామ్రేడ్ స్వర్ణను ఈస్ట్ డివిజన్‌కు బదిలీ చేస్తే అక్కడ పెదబయలు దళం కమాండర్‌గా కామ్రేడ్ గిరిజ పేరుతో ప్రజలను ఐక్యం చేయడంలో కృషి చేసింది.

1996లో తన జీవిత సహచరుడు, తను ఎంతగానో అభిమానించే ఆప్తుడు, ప్రేమ పాత్రుడైన కామ్రేడ్ మంగన్న ముఖలింగాపురం ఎన్‌కౌంటర్లో అమరుడైతే ఆ దుఃఖాన్ని దిగమింగుతూ తన ఆశయ సాధన కోసం దృఢంగా, నిబ్బరంగా ముందుకు సాగింది.

యుద్ధరంగాన శత్రువును ప్రతిఘటించడంలోనూ ఎంతో చొరవగా తెగువను ధైర్యాన్ని ప్రదర్శించేది. చినంటిజోల, డాబాగూడ, అయ్యప్పగూడ, కోపర్‌డంగ్ వంటి ఎన్‌కౌంటర్లలో శత్రువుతో వీరోచితంగా పోరాడి తన సహచర కామ్రేడ్స్‌ను కాపాడడంలో ముందు పీఠిన నిలబడింది. 1998 ఆగస్ట్ 9న జరిగిన కోపర్‌డంగ్ ఎన్‌కౌంటర్‌లో శత్రు తూటా తగిలి తీవ్రంగా గాయపడినా తన ప్రియతమ సహచరులు, పోరు గురువులు ఆ ఎన్‌కౌంటర్లో అమరులైనప్పటికీ ఆ బాధను దిగమింగుకుంటూ మరింత వర్గకసితో అనేక ఆటుపోట్లను, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిలబడింది. 1998లో ఈస్ట్ డివిజన్‌లో జరిగిన బొడిగడ్డ–బోడపాడు జంట రెయిడ్స్‌ను విజయవంతం చేయడంలో కామ్రేడ్ స్వర్ణ క్రియాశీలకంగా పాల్గొన్నది. 2009 జూన్ 18న జరిగిన పాలూరు ఆంబుష్‌లో అసాల్ట్ టీం సభ్యురాలిగా వుంటూ ఆ ఆంబూష్‌ను విజయవంతం చేయడానికి తన వంతు బాధ్యతను నెరవేర్చింది. 1992లో చినంటిజోల ఎన్‌కౌంటర్‌కు కారకుడైన జురుదుగూడ సుక్కు అనే ఇన్ఫార్మర్‌ను మొండెంఖల్ టౌన్ సెంటర్లో పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే చంపి ఇన్ఫార్మర్లకు హెచ్చరికగా నిలిచింది.

పార్టీ అవసరాల రీత్యా కామ్రేడ్ స్వర్ణ కొన్నాళ్లు టైలర్‌గానూ, మరి కొన్నాళ్లూ డాక్టర్‌గానూ పి.ఎల్.జి.ఎ.కూ, ప్రజలకూ తన సేవలందించింది. 2007 చివర్లో కోరాపుట్ ప్రాంతానికి బదిలీ అయ్యి ఎ.సి. సభ్యురాలిగా, డాక్టర్‌గా, ఆర్గనైజర్‌గా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ కోరాపుట్‌లో జరిగిన ప్రతి కార్యక్రమంలోనూ, ప్రతి పోరాటంలోను పాల్గొంది.

కామ్రేడ్ విజయది చాలా అనుభవంతో ప్రతి విషయాన్నీ చాలా నిశితంగా పరిశీలించే స్వభావం. 2009 మేలో జరిగిన శ్రీకాకుళం–కోరాపుట్ ఉమ్మడి డివిజన్ ప్లీనంలో ఉద్యమాన్ని లోతుగా సమీక్షించడంలో తన పాత్ర చాలా కీలకమైనది.

వర్గ యుద్ధంలో అనేక ఆటుపోట్లు, ఒడిదుడుకులు, అనారోగ్యాన్ని దృఢంగా ఎదుర్కుంటూ చివరి రక్తపు బొట్టు వరకూ విప్లవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ విజయ అనుభవాలు, త్యాగం నేటి తరం విప్లవకారులకు ఆదర్శం.

కామ్రేడ్ విజయ కలలుగన్న రాజ్యాన్ని సాధించే వరకూ, అమరుల ఆశయ సాధనలో తుది శ్వాస వరకు పోరాడుతామని... శపథం చేస్తూ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిద్దాం.

## ఉద్యమాల వనంలో గుభాళించిన పోరు పరిమళం కామ్రేడ్ దివ్య

కామ్రేడ్ దివ్యది కూడా శ్రీకాకుళం జిల్లాలోని వుద్యమాలవనం ఉద్దానం ప్రాంతమే. ఉద్దానం ప్రాంతంలోని అక్కుపల్లి గ్రామంలో 24 సంవత్సరాల క్రితం కామ్రేడ్ దివ్య జన్మించింది. ఈ గ్రామం బొడ్డపాడుకు అయిదు కిలోమీటర్ల దూరంలో వుంటుంది. తల్లిదండ్రులు పెట్టిన పేరు రాజేశ్వరి. తనది నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులకు రెండవ సంతానం. ఈ ప్రాంతానికున్న పోరాట నేపథ్యం వల్ల దివ్య కుటుంబంపైనా సహజంగానే ఆ ప్రభావం పడింది. అక్కుపల్లి గ్రామం నుండి ముగ్గురు కామ్రేడ్స్ అమరులు కావటం కూడా దివ్యను విప్లవ రాజకీయాల వైపు నడిపించింది. సూటిదనం, నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన తండ్రి ప్రభావం దివ్యపై బలంగా పడింది. ఆమె పదవ తరగతి వరకు చదువుకుంది.

తీవ్ర నిర్బంధం వలన దళాలు ఎత్తి వేయబడి 1+1గా ఆ ప్రాంతాన్ని ఆర్గనైజు చేస్తున్న కామ్రేడ్స్‌కు దివ్య పరిచయం అయింది. పీడిత ప్రజలపై ముఖ్యంగా మహిళలపై అమలవుతున్న అణచివేతను అర్థం చేసుకొని వీటన్నింటిని ఎదిరించాలనే దృఢ సంకల్పంతో దివ్య 2002 నవంబర్‌లో దళంలో చేరింది.

దళంలో చదువురాని కామ్రేడ్స్‌కు విద్యను నేర్పడంలో టీచరుగా మంచి పట్టు సాధించింది. ఒక సంవత్సరంలోనే టీచరుగా అందరి అభిమానాన్ని చూరగొన్నది. 2003 చివరిలో తను పార్టీ సభ్యత్వం పొంది కొండబారిడి ఏరియాలో సెల్‌మెంబర్‌గా పనిచేసింది. రాజకీయాలు నేర్చుకోవడంలో దివ్య ఎంతో ఆదర్శాన్ని చూపింది. దేశ రాజకీయాలను అధ్యయనం చేసేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, మంత్రుల వాళ్ల శాఖల వివరాలు అన్నీ దివ్యకు కొట్టిన పిండి. తనకే కాక తన కింది

వారికీ నోట్స్ తయారు చేసి ఇవ్వడం, క్విజ్‌లను నిర్వహించడం, అందరికీ నేర్పించడం నిరంతరం చేస్తుండేది. ఇలా రాజకీయ గురువుగా ప్రేమ పాత్రురాలై అందరికీ తలలో నాలుకైంది. కొండబారిడి ఏరియాలో పనిచేస్తూ ఏరియా సభ్యురాలిగా ఎదిగి ఆర్గనైజేషనల్ బాధ్యతలను చేపట్టింది. మహిళలను, విద్యార్థులను, రైతాంగాన్ని ఆర్గనైజ్ చేసే బాధ్యత చేపట్టి ఆ ప్రాంత సవర భాషను నేర్చుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించింది. తనకు కొండబారిడి ఏరియాలో తెలియని గ్రామాలు గానీ పల్లెలు గానీ లేనే లేవు. చెల్లెళ్లు, తమ్ముళ్లతో పాటు ఆ ప్రాంత ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరి అభిమానాన్ని చూరగొన్నది. కామ్రేడ్ దివ్య శారీరకంగా బలహీనంగా వున్నప్పటికీ రాజకీయంగా చాలా దృఢంగా వుండేది. కొండబారిడి ఏరియాలో తీవ్ర నిర్బంధం మధ్యలో దృఢంగా ఎదిగింది. అనారోగ్యంతో కూడా కొండలు ఎక్కుతూ దిగుతూ ఎంతో ఇబ్బందిని అధిగమిస్తూ నిలబడటం అందరికీ ఆదర్శం.

2005లో చిలకాం ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తనూ వుంది. అందరితో పాటు క్షేమంగా రిట్రీట్ అయింది. 2004లో లీగల్ పీరియడ్‌లో గిట్టుబాటు ధరల పోరాటంలో తన పాత్ర కీలకమైనది. పత్రికా ప్రకటనలు, బ్యానర్లు, పోస్టర్లు రాసి విస్తృతంగా ప్రచారం చేయటంలో ముందుండేది. ఏది రాయాల్సి వచ్చినా వేగంగా రాసి వాటిని కాపీలు చేసేది.

2008లో కమాండర్‌గా బాధ్యతలు చేపట్టి తీవ్ర నిర్బంధం మధ్యలో అనేక పోరాటాలు చేపట్టింది. చినంటిజోల భూస్వాముల పంటను ప్రజలు స్వాధీనం చేసుకోవడంలో, భామిని భూస్వాముల భూముల్లోకి ప్రజలను కదిలించడంలో, ఒరిస్సాలోని గుణుపూర్ బ్లాక్ బారిడిలో వందల ఎకరాల జీడితోటలు ఆక్రమించి పంపకాలు చేయడంలో, ఆంధ్ర ప్రాంత కమ్మ భూస్వాములను తరిమివేయటంలో, వందలాది మిలీషియాను కదిలించి ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేస్తున్న నాటుసారా, ప్రభుత్వ సారాలను బంద్ చేయించడంలో ప్రజలకు నాయకత్వం వహించింది. ఏరియాలో గేదెల ప్రకాష్ వంటి ఇన్ఫార్మర్లను ఖతం చేయటంలో పాల్గొన్నది. కోరాపుట్ జిల్లా నారాయణ పట్నం, పాలూరు ఆంబుష్‌లో పాల్గొన్నది. ప్రజా కోర్టులో ఎం.పి.పి. రమణమూర్తిని, గౌరీ దాస్ అనే లాయర్‌ను ప్రజల ముందు నిలదీసింది. కామ్రేడ్స్ సూర్యం, వెంకటయ్యల బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా కక్కిరిగుమ్మలో సెల్‌టవర్స్ పేల్చివేత, రైల్వే కమ్యూనికేషన్ ధ్వంసం చర్యలలో పాల్గొన్నది. తన తోటి వాళ్లు దిగజారి పోయినా, తనకు ప్రేమ పాత్రుడైన తండ్రి చనిపోయినా నిబ్బరంగా నిలబడింది.

2007 ఏప్రిల్లో సహచర కామ్రేడ్‌ను వివాహం చేసుకుంది. ప్రతి విషయాన్ని విశ్లేషించి, అర్థం చేయించే స్వభావంతో సూటిగా విమర్శిస్తూ అంతే సహకారాన్ని అందించేది. రాజకీయ కార్యకర్తగా ఎదుగుతూ ఆర్గనైజేషన్‌లో రాణిస్తూ ఎంతో ఆధారపడదగిన కామ్రేడ్‌ను కోల్పోవడం శ్రీకాకుళ ఉద్యమానికి తీరని నష్టం.

కామ్రేడ్ దివ్యలోని ఆదర్శాలను స్వీకరించి, ఆమె ఆశయ సాధనలో దృఢంగా ముందుకు సాగుదాం. అదే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి!

## పోరు చరితలో సజీవంగా నిలిచేపోయే కామ్రేడ్ జీవని

కామ్రేడ్ జీవని ఒడిషా రాష్ట్రం రాయగఢ జిల్లాలో నిరుపేద ఆదివాసీ కువ్వి తెగలో పుట్టింది. తల్లి దండ్రులు పెట్టిన పేరు ఆరతి. తండ్రి తాగుబోతు. పోడు వ్యవసాయం, కూలీ పనులే ఆ కుటుంబానికి జీవనాధారం. కూలీ చేసి సంపాదించేదంతా తండ్రి తాగుడుకే సరిపోయేది. ప్రధానంగా అంబలితోనే కడుపు నింపుకోవాల్సిన గడ్డు పరిస్థితి. వరి అన్నం తినడమంటే పండుగే. ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో భర్త పెట్టే బాధలు భరించలేక తల్లి, చిన్న కూతుర్ని తీసుకొని వేరే వ్యక్తితో వెళ్లిపోయింది. జీవని తన అన్నతో కలిసి తండ్రిని వదిలి కరండి అనే గ్రామంలో తన మేనత్త దగ్గరకు వెళ్లింది. ఈ క్రమంలో 2007లో ఆ ప్రాంతంలో పనిచేస్తున్న దేరువాడ దళం ఆ గ్రామంలో మీటింగు పెట్టి పాడిన పాటలకు సహజంగానే ఆటపాటల పట్ల తనకున్న ఆసక్తితో ఆకర్షితురాలయింది. అలా 2007 జూన్‌లో దళంలోకి రిక్రూట్ అయ్యింది. మేనత్త తన కొడుకుతో వివాహం చేయాలని, తిరిగి ఇంటికి తీసుకువెళ్లాలని ఎంత ఒత్తిడి తెచ్చినా ఏ మాత్రం లొంగక దృఢంగా నిలబడింది.

రిక్రూట్ అయిన కొంత కాలానికే పార్టీ అవసరాలరీత్యా కోరాపుట్ డివిజన్‌కు పంపిస్తే ఏ మాత్రం శషభిషలు లేకుండా వెళ్లింది. తనతో పాటే ఆ గ్రామం నుండి దళంలో చేరిన మరో మహిళా కామ్రేడ్, తన స్నేహితురాలు ఊగిసలాటకు గురవుతున్నప్పుడు ఎంతో చైతన్యంతో ఆమెను ఉద్యమంలో నిలబెట్టడానికి ప్రయత్నం చేసింది. చివరకు ఆమె దిగజారిపోయినా ధైర్యంగా నిలబడింది. చదువు నేర్చుకోవడమన్నా, ఆటపాటలు నేర్చుకోవడమన్నా జీవనికి చాలా ఆసక్తి. తనకున్న జ్ఞానంతోనే ప్రియతమ కామ్రేడ్ నిర్మలపై కువ్వి భాషలో పాట రాసింది. నాల్కో దామన్‌జోడి దాడిపై కూడా పాట రాసింది. పార్టీ ఏ పని అప్పగించినా క్రమశిక్షణతో బాధ్యతతో చేసింది. కలుపుగోలు స్వభావంతో, విప్లవం పట్ల వున్న అంకితభావంతో అందరికీ ఆప్తురాలయింది. 2008 డిసెంబర్‌లో పార్టీ సభ్యురాలయింది.

ప్రతిఘటనా-పోరాటాలు

# పి.ఎల్.జి.ఎ. సాహస దాడులు

## సప్తధార డ్యాం, గోవిందపల్లి పైన దాడులు

ఒడిషా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా మత్తిలి బ్లాక్ పరిధిలోని సప్తధార నదిపై నిర్మిస్తున్న డ్యాం పైన 2009 ఫిబ్రవరి 22న పి.ఎల్.జి.ఎ. ఏక కాలంలో అనేక టార్గెట్‌లపై దాడి చేసి ధ్వంసం చేసింది. జెలిటిన్ కూడా పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకుంది.

సప్తధార డ్యాం నిర్మాణం వలన పదమూడు గ్రామాలు నీటి ముంపుకు గురవుతాయి. డ్యాం ఎత్తు పెరిగే కొద్దీ నీటి ముంపు గ్రామాలు పెరుగుతాయి. గతంలో నిర్మించిన చిత్రకొండ, మాచ్‌ఖండ్, జ్వాలాపుట్ డ్యాంల నిర్మాణం వలన అనేక గ్రామాలు నీటి ముంపుకు గురయ్యాయి. ముంపు గ్రామ ప్రజలకు యింత వరకు ఎలాంటి నష్ట పరిహారం గానీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లుగానీ లేక ప్రజలు సర్వస్వం కోల్పోయి కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ముంపు గ్రామ ప్రజల బతుకులను ప్రత్యక్షంగా చూస్తున్న ఈ ప్రాంత పజలు ఈ డ్యాం నిర్మాణం వల్ల తమ బతుకులు కూడా చితికిపోతాయని గ్రహించి పార్టీ నాయకత్వంలో వందలాది మంది కదిలి డ్యాంపై దాడి చేసి ప్రొక్లైనర్లు, బుల్‌డోజర్లు సహా యితర వాహనాలను మొత్తం 15 వాహనాలను అగ్నికి ఆహుతి చేశారు.. ప్రజలకు ఉపయోగపడే సిమెంటు, ఇనుము, యితర వస్తువులను ప్రజలు స్వాధీనం చేసికొని తీసుకు వెళ్లారు. ఈ దాడిలో ఆరు క్వింటాళ్ల జెలిటిన్, రెండు వేల డిటొనేటర్లు, రెండు వందల మీటర్ల కార్డెక్స్ వైర్, ఒక సింగిల్ బ్యారెల్ తుపాకీని పి.ఎల్.జి.ఎ. స్వాధీనం చేసుకుంది.

గోవిందపల్లిలో వున్న ఎనిమిది టార్గెట్‌లపై ( కాంట్రాక్టర్ ఇల్లు, గ్యారేజీ, పోలీస్ అవుట్ పోస్ట్, ఫారెస్ట్ బంగ్లా, సోయి ఇల్లు, మూడు సెల్ టవర్లు) దాడి చేశారు. డ్యాం నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టరు ఇంటిని, అతని గ్యారేజీని, రెండు సుమోలు, ఒక క్రేన్, ఆరు మోటారు బైక్‌లను తగుల బెట్టారు. ప్రజా వ్యతిరేకి, కాంట్రాక్టర్ అయిన సోయిని ఖతం చేసి అతని ఇంటినీ, సుమో, ట్రాక్టర్, టిప్పర్‌లను తగుల బెట్టారు. ఈ ఘటనలన్నీ ఒకే రోజు జరగడంతో ప్రజల్లో మంచి ప్రభావం పడింది. డ్యాంల వల్ల నిర్వాసితులు అవుతున్న ప్రజలకు పార్టీ అండగా వుంటుందని ఈ ఘటనల ద్వారా భరోసా లభించింది. సెజ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా పార్టీ ప్రజలకు పిలుపునిచ్చింది. సప్తధార డ్యాంపై తర్వాత ప్రజలే స్వయంగా దాడిచేసి మిగిలివున్న వస్తువులన్నీ స్వాధీనం చేసుకొని తెచ్చుకున్నారు.

## నాల్కో సి.ఐ.ఎస్.ఎఫ్. క్యాంపుపై దాడి

ఏప్రిల్ 12–13న ఒడిషాలోని దామన్‌జోడి ప్రాంతంలో నాల్కో కంపెనీకి రక్షణగా వున్న సి.ఐ.ఎస్.ఎఫ్. క్యాంపుపై పి.ఎల్.జి.ఎ. వీరోచిత దాడికి పాల్పడింది. ఆదివాసీ ప్రాంతంలోని సంపదను దోచుకుంటూ అడవిపై ఆదివాసీల జన్మహక్కును ప్రశ్నార్థకం చేస్తూ కాలుష్యంతో వారి బతుకుల్లో చిచ్చుబెడుతున్న ఇటువంటి కంపెనీలపై ప్రజల్లో సహజంగా ఆగ్రహం వుంటుంది. ఆ ఆగ్రహం నుండి కంపెనీని కాపాడ్డానికి ఏర్పాటయిన ఈ క్యాంపుపై దాడి చేసి పెట్టుబడీదారులకూ, వారి సేవలో తరించి పోతున్న ఒడిషా రాష్ట్ర ప్రభుత్వానికీ, మొత్తంగానే దేశంలోని వనరులను బహుళజాతి కంపెనీలకు దోచిపెడుతున్న దేశ పాలకులకూ ఒక హెచ్చరికను చేయడంకోసం, శత్రు ఆయుధాలతో పి.ఎల్.జి.ఎ.ను బలోపేతం చేయడం కోసమూ ఈ దాడికి పి.ఎల్.జి.ఎ. పాల్పడింది.

ఈ క్యాంపుతో పాటు, నాల్కో కంపెనీకి చెందిన జెలిటిన్

---

ప్రజలలోకి చొరవగా వెళ్తూ తన ఆటపాటలతో ఆకర్షించేది. ప్రజల తలలో నాలుకగా మెలుగుతూ చెరిగిపోని ముద్ర వేసింది.

2008 మేలో కోరాపుట్ ప్రాంతంలో కంబర అనే గ్రామం దగ్గర దళం మకాంను శత్రువు చుట్టు ముట్టి దాడి చేసినపుడు అదే తొలి అనుభవం అయినప్పటికీ ఏ మాత్రం గందరగోళపడకుండా కమాండర్ కాషన్స్‌ను పాటిస్తూ తన కిట్టు, తుపాకీతో రిట్రీట్ అయింది. ఆ ప్రాంతంలో జరిగిన కరువు దాడులలోను, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలోను ఎంతో చురుగ్గా పాల్గొంది. దామన్‌జోడిలో నాల్కోపై మన పి.ఎల్.జి.ఎ. సాహసోపేత దాడి కోసం ప్రజలను కదిలించి తీసుకువచ్చే టీంలో సభ్యురాలిగా వుండింది.

శ్రీకాకుళం–కోరాపుట్ డివిజన్‌లో చిన్న వయసులోనే తన అమరత్వం ప్రజలను, పార్టీ శ్రేణులను వేదనకు గురి చేసింది. కళారంగంలో అభివృద్ధి అవుతూ, ఆధారపడదగ్గ కామ్రేడ్‌గా చురుగ్గా ఎదుగుతున్న కామ్రేడ్ జీవని అమరత్వం ఉద్యమానికి చాలా నష్టం. తను వదిలి వెళ్లిన ఆశయసాధన కోసం దృఢంగా పోరాడటమే తనకు అర్పించే నిజమైన నివాళి.

గోడౌన్‌కు కాపలా వున్న మెయిన్ పోస్టు, ఫైర్ ఇంజన్ ఆఫీస్, చెక్‌పోస్టు (గేట్) క్యాంటీన్ మొత్తం నాలుగు ఫోర్టిఫైడ్ టార్గెట్లపై ఒకేసారి దాడి చేసింది.

12న రాత్రి 9 గంటలకు మొదలైన ఈ దాడి 13న వుదయం 5 గంటల వరకూ హెూరాహెూరీగా కొనసాగింది. ఈ పోరాటంలో సి.ఐ.ఎస్.ఎఫ్.కు చెందిన 11 మంది జవాన్లు హతమయ్యారు, 9 మంది గాయపడ్డారు. శత్రువు నుండి 10 ఇన్సాస్‌లూ, ఒక ఎల్.ఎం.జి. ఇన్సాస్, రబ్బర్ తూటాలు కొట్టేది ఒకటీ, 16 వందల తూటాలు, తొమ్మిది బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లతో పాటు రెండున్నర టన్నుల జెలిటిన్ పి.ఎల్.జి.ఎ. స్వాధీనం అయింది.

ఈ దాడిలో రీజనల్ కంపెనీ–1, రీజనల్ కంపెనీ–2 బలగాలతో పాటు స్థానిక ఎ.ఒ.బి. బలగాలు కూడా పాల్గొన్నాయి. పి.ఎల్.జి.ఎ. బలగాలతో పాటు 250 మంది ప్రజలు కూడా సమరోత్సాహంతో పాల్గొని జెలిటిన్‌ను మోసుకువచ్చారు. ఈ దాడి పూర్తిగా విజయవంతం కాకపోయినప్పటికీ ఆదివాసీల సంపదను కొల్లగొడుతున్న దోపిడీ వర్గాలను ఉలిక్కిపరిచింది. అంతేకాదు పార్లమెంటుకు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఈ దాడి జరగడంతో ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్‌కు మంచి ఊపునిచ్చింది. రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేసింది.

అయితే ఈ దాడిలో పి.ఎల్.జి.ఎ.కు పెద్ద నష్టం సంభవించింది. దాడిని విజయవంతం చేయాలనే ఏకైక లక్ష్యంతో అత్యంత సాహసోపేతంగా పోరాడుతూ నలుగురు వీర కిషోరాలు– కామ్రేడ్స్ కీర్తి (ఒకటవ రీజనల్ కంపెనీ పిపిసిఎం), రాజు (ఎసిఎం–శ్రీకాకుళం డివిజన్ ) రఘు, సుఖురాం (ఒకటవ రీజనల్ కంపెనీ సభ్యులు)– ఈ దాడిలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి యావత్ పార్టీ, పి.ఎల్.జి.ఎ. శ్రేణులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఈ కామ్రేడ్స్‌కు వినమ్రంగా జోహార్లు అర్పిద్దాం.

## ఫోర్టిఫైడ్ పోలీసు స్టేషన్‌ల పేల్చివేత

ఎ.ఒ.బి. జోన్‌లోని మల్కన్‌గిరి కోరాపుట్ జిల్లాలలోని మొహపాదుర్, మాచ్‌ఖండ్, బాయిపరగుడ, రామగిరిలలో ఫోర్టిఫైడ్ స్టేషన్లను నిర్మించారు. మన ఉద్యమ ప్రాంతానికి ఆనుకొని వుండడంతో ముందుచూపుతోనే ఉద్యమం ఈ ప్రాంతానికి విస్తరించకుండా నిరోధించడం కోసం ఈ ఫోర్టిఫైడ్ స్టేషన్‌లను నిర్మించారు. వీటిలోకి పోలీసు బలగాలు రాకముందే ప్రజల మద్దతుతో ఈ ఫోర్టిఫైడ్ స్టేషన్లను ప్రజలతో కల్సి పి.ఎల్.జి.ఎ. పేల్చివేసింది.

2009 మే 30న మొహపాదుర్‌లో వున్న పాత పోలీస్ స్టేషన్‌తో పాటు కొత్తగా నిర్మించిన ఫోర్టిఫైడ్ స్టేషన్‌ను జెలిటిన్‌తో పేల్చి వేసి. ఫారెస్టు బిల్డింగ్‌ను ధ్వంసం చేశారు. సెల్ టవర్‌ను తగుల బెట్టారు.

2009 జూన్ 7న రామగిరి, బాయిపరగుడ, మాచ్‌ఖండ్ మూడు ఫోర్టిఫైడ్ స్టేషన్లను ఒకేరోజు పేల్చి వేయడంతో ఈ చర్య రాజకీయంగా మంచి ప్రభావం వేసింది. కొత్త ప్రాంతం అయినప్పటికీ ప్రజలు స్టేషన్లను పేల్చివేయడంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొన్ని రూములను బంకర్లను ప్రజలే గునపాలతో కూల్చి వేశారు. రామగిరిలో ఒక 9 ఎం.ఎం. పిస్టల్, ఒక ఎయిర్ పిస్టల్, ఒక బేస్ సెట్, 85 వేల డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. మాచ్‌ఖండ్‌లో ఒక బేస్ సెట్, డబ్బులు స్వాధీనం అయ్యాయి. బాయిపరగూడలో ఒక సింగిల్ బ్యారెల్ తుపాకీ, ఆరు బర్మార్లు, ఒక బేస్‌సెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొహపాదుర్లో, ఇద్దరు పోలీసులను, రామగిరిలో ఒకరిని బాయపరగూడలో ముగ్గుర్ని, మాచ్‌ఖండ్‌లో ఐదుగుర్ని అరెస్ట్ చేసి వాళ్లకు పార్టీ లక్ష్యాన్ని వివరించి దోపిడీ వర్గాలకు సేవ చేసే పోలీసు ఉద్యోగాలను మానుకోవాలని హితవు చెప్పి వదిలివేశారు.

## బ్యాంకుపై దాడి

ఖమ్మం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో వున్న స్టేట్ బ్యాంకుపై 2009 ఆగస్ట్ 8న పి.ఎల్.జి.ఎ. బలగాలు దాడి చేశాయి. ఎనిమిది మందితో వున్న యాక్షన్ టీం మధ్యాహ్నం రెండున్నర గంటలకు బ్యాంకుపై దాడి చేసి దాదాపు పది లక్షల రూపాయలనూ, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నది.

## లహిరి ఆంబుష్

మర్కనార్, టవ్వెటోలా వంటి వీరోచిత దాడులతో ప్రతిఘటనలో ఒక గుణాత్మకమైన ప్రగతిని సాధించిన గడిచిరోలి డివిజన్‌లో పి.ఎల్.జి.ఎ. మరొక సాహసోపేతమైన దాడి చేసి శత్రువుకు వెర్రి పుట్టించింది. 2009 అక్టోబర్ 8న మల్లెం పాదూర్–లహిరి మధ్య జరిగిన ఈ ఆంబూష్‌లో 17 మంది బలగాలను కోల్పోయి శత్రువు ఈ సంవత్సర కాలంలో మూడోసారి భారీ మూల్యం చెల్లించుకున్నాడు. ఇందులో సి–60 కమాండో బలగాలతో పాటు లహిరి ఎస్.ఐ. కూడా మట్టికరిచాడు. మొత్తం 17 మంది శత్రు బలగాలు హతం కాగా ఇద్దరు గాయపడ్డారు. మిగిలిన ఇరవై మంది ప్రాణాలరచేతిలో పట్టుకొని పారిపోయారు.

ఈ దాడి చారిత్రాత్మక ఉర్పల్ మెట్ట దాడితో పోల్చదగినది. వంద మందితో కూడిన పి.ఎల్.జి.ఎ. ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు దాదాపు గంటన్నర పాటు శత్రు బలగాలను తరుముతూ తొమ్మిది మందిని ఖతం చేస్తూ ముందుకు సాగాయి. చివరకు రోడ్డుకు సమీపంలోనే శత్రువును చుట్టుముట్టి కాల్పులు జరిపి మరో ఎనిమిది మంది కమాండోలను చంపేశాయి. మొత్తంగా ఉదయం పదకొండున్నర గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకూ మూడున్నర గంటల పాటు హోరా హోరీగా కొనసాగిన ఈ సమరం మైదాన ప్రాంతం (పొలం) లోనే జరిగింది. పైగా లహిరి పోలీసు స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలోనే జరిగింది. చివరకు పారిపోతున్న పోలీసులను పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్ పోలీసు స్టేషన్ దగ్గరి దాకా తరిమి వెనుదిరిగారు. అయినప్పటికీ పోలీసు స్టేషన్ నుండి ఒక్క పోలీసు కూడా బయటకు రావడానికి సాహసించలేదు.

ఈ దాడిలో మొత్తం 19 ఆయుధాలు– ఆరు ఏకేలు, తొమ్మిది ఎస్.ఎల్.ఆర్.లు, ఒక ఇన్సాస్ ఎల్.ఎం.జి., ఒక 2 ఇంచ్ మోర్టార్, రెండు 9 ఎం.ఎం. పిస్టల్స్– 14 వందల తూటాలు, రెండు వాకీటాకీలు పి.ఎల్.జి.ఎ. స్వాధీనం అయ్యాయి.

అయితే ఈ దాడిలో విప్లవోద్యమానికి ఒక పెద్ద నష్టం కూడా వాటిల్లింది. ఈ దాడిలో సాహసోపేతంగా పోరాడి విజయంలో తగిన పాత్రను పోషించిన గడిచిరోలి డివిజన్ కమాండర్ ఇన్ ఛీఫ్ కామ్రేడ్ మంగేష్‌ను పి.ఎల్.జి.ఎ. కోల్పోయింది. చివర్లో శత్రువును చుట్టుముట్టి కాల్పులు జరుపుతున్నపుడు సరైన కవర్లు లేని ప్రాంతం కాబట్టి ఒక చిన్న పొలం గట్టును చాటు చేసుకొని శత్రువుతో సమీపం నుంచి పోరాడుతుండగా శత్రు తూటా ముఖంలోంచి దూసుకుపోయి కామ్రేడ్ మంగేష్ నేలకొరిగాడు.

కామ్రేడ్ మంగేష్ కన్నుమూసిన కొద్ది సేపట్లోనే ఎనిమిది మంది శత్రు బలగాలను మట్టికరిపించి పి.ఎల్.జి.ఎ. ఆ యోధుడికి ధీటైన నివాళిని అర్పించింది.

# పోరాటాలు, సభలు, సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

## గుజ్జువాయి భూస్వాముల భూముల్లో పంటల స్వాధీనం

డివిజన్‌లోని విజయనగరం జిల్లా కురుపాం మండలం గుజ్జువాయి గ్రామానికి చెందిన ఆదివాసేతరులైన గంటి అప్పన్న, గంటి సుదర్శన్‌లు డేరింగుపాడు, చిన్నంటిజోల, డ్యాంగూడ, నేరూడుమాన్‌గూడ గ్రామాలకు చెందిన 40 ఎకరాల ఆదివాసీల భూములను ఆక్రమించుకున్నారు. ఈ గ్రామాల ప్రజలు ఎంతో కాలం నుండి ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదు. 1/70 చట్టం ప్రకారం ఆ భూములు ఆదివాసీలకు చెందాల్సినప్పటికీ ప్రభుత్వం సహజంగానే భూస్వాముల పక్షమే వహించింది. సి.పి.ఎం. స్థానిక నాయకుడు చిరంజీవి పోరాటం పేరు చెప్పుకొని ఈ పేద ఆదివాసీల నుండి 60 వేల రూపాయలు స్వాహా చేశాడు. ఒకసారి పట్టాలు ఇవ్వడానికి వచ్చిన రెవిన్యూ అధికారులను మండలాధ్యక్షుడు రమణమూర్తి అడ్డుకున్నాడు.

ఈ మోసాలతో విసిగిపోయిన ఆదివాసీలు మావోయిస్టు పార్టీ ద్వారానే తమకు న్యాయం జరుగుతుందని భావించి కొండబారిడి ఏరియా కమిటీ ముందుకు తమ సమస్యను తీసుకువచ్చారు. ఏరియా కమిటీ నేతృత్వంలో ఈ గ్రామాల ప్రజలు భూ పోరాట కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. దీని ఆధ్వర్యంలో 2008 అక్టోబర్ 1న ప్రజాకోర్టు నిర్వహించి మండలాధ్యక్షుడితో తప్పు ఒప్పించారు. గుజ్జువాయి సర్పంచ్ కూడా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజాకోర్టులో అంగీకరించాడు. అదే రోజు రాత్రి ఆ భూముల్లో ప్రజలు 25 జెండాలు పాతారు. 'ఈ భూములు మాకే చెందాలి' అని బ్యానర్లు కట్టారు. రెండు రోజుల తర్వాత విలేకర్లు వచ్చి సమాచారం సేకరించుకొని, ఫోటోలు తీసుకెళ్తుండగా పోలీసులు అడ్డుకొని బెదిరించి, తాము చెప్పినట్టు పత్రికల్లో వార్తలు రాయించుకున్నారు.

నవంబర్ 11న 50 మంది పోలీసులు వచ్చి సర్పంచ్‌ను తీసుకెళ్లి ప్రజలు పాతిన జెండాలు తీసేశారు. ఈ పోరాటం నుండి ప్రజలను పక్కదారి పట్టించడం కోసం నవంబర్ 27న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఎం.ఆర్.ఒ., ఎస్.ఐ. సహా కొందరు పోలీసులు వచ్చి ఈ గ్రామాల ప్రజలందరినీ సమావేశపరిచి, ప్రజలందరి ముందు గంటి అప్పన్న, సుదర్శన్‌లను తిట్టి ఆ భూములు ఆదివాసీలకే చెందుతాయని మాట్లాడారు. ఆదివాసీ ప్రజలకు పట్టాలు ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. ఇలా ప్రజల్లో భ్రమలు కల్పించారు. ఈ విషయం తెల్సిన దళం వెళ్లి ఈ గ్రామాల ప్రజలను సమావేశపరిచి ప్రజలను పోరాటం నుండి పక్కదారి పట్టించడానికే ప్రభుత్వ, పోలీసు అధికారులు ఈ నాటకం ఆడుతున్నారని అర్థం చేయించింది. వాస్తవాన్ని గ్రహించిన ప్రజలు పోరాటాన్ని కొనసాగిస్తామని, లేకుంటే తమ భూమి దక్కదని దృఢంగా ప్రకటించారు. డిసెంబర్ 1న ఈ గ్రామాలకు చెందిన రెండు వందల మంది స్త్రీ పురుషులు ఎర్రజెండాలు పట్టుకొని కదిలి వెళ్లి ధాన్యం కోసుకున్నారు.

దగ్గర్లోనే వున్న పోలీసులు ప్రేక్షకుల్లా వుండిపోయారే తప్ప ప్రజాశక్తితో తలపడే సాహసం చేయలేక పోయారు.

పాలకవర్గాల బూటకత్వాన్నీ, కుటిల ఎత్తుగడలను తిప్పికొట్టి సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని ఈ ప్రజలు మరోసారి నిరూపించారు.

## సుల్లిడి భూస్వాముల ఇంటిపై దాడి, ఆస్తుల స్వాధీనం

రాయగఢ జిల్లా రామన్న గూడ బ్లాక్ గోగుపాడు పంచాయితీ సుల్లిడి గ్రామంలో 15 సంవత్సరాల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన కమ్మ భూస్వాములు వచ్చి ఆదివాసీల భూములను ఆక్రమించుకున్నారు. ప్రశ్నించిన ప్రజలను అరెస్టు చేయిస్తామని రాజకీయ నాయకుల ద్వారా బెదిరించేవారు. 2002లో ఒకసారి దళం ఆధ్వర్యంలో ప్రజలు ఈ కమ్మ భూస్వాముల ఇళ్లపై దాడి చేసి, బియ్యం తదితర వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకొని, ట్రాక్టర్ వగైరాలను కాలబెట్టి ఊళ్లో నుంచి వెళ్లి పోవాలని హెచ్చరించారు. దానితో కొంతమంది వెళ్లిపోయారు గానీ సూర్య నారాయణ, నర్సమ్మలు మాత్రం వెళ్లిపోలేదు. వెళ్లిపోయిన వారి ఆక్రమణలో వుండిన భూములను రెండు సంవత్సరాలు ప్రజలు సాగుచేసుకున్నారు. అయితే ఆ తర్వాత దళం ఆ ప్రాంతానికి వెళ్లక పోవడంతో సూర్య నారాయణ, నర్సమ్మలు రాజకీయ నాయకుల అండతో ప్రజలను బెదిరించి ఆ భూములను తిరిగి ఆక్రమించుకున్నారు. ఈ విషయాన్ని మళ్లీ ప్రజలు దళం ముందుకు తీసుకురావడంతో అయిదు గ్రామాల ప్రజలను కదిలించి దళం భూ పోరాట కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నిర్ణయం మేరకు సూర్య నారాయణ, నర్సమ్మల ఇంటిపై 2008 అక్టోబర్ 28న పి.ఎల్.జి.ఎ. 60 మంది ప్రజలతో కలిసి దాడి చేసింది. ప్రజలు ఇంటిలోని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ భూస్వాములకు చెందిన రెండు ట్రాక్టర్లను, రెండు మోటార్ సైకిళ్లను, పొగాకు బేళ్లను కాల్చివేశారు. ఈ దాడి చేసిన అయిదు రోజుల తర్వాత వీరి ఆక్రమణలో వున్న 50 ఎకరాల భూముల్లో ఎర్రజెండాలను పాతి ఆ భూములను నాలుగు గ్రామాల ప్రజలు స్వాధీనం చేసుకొని పంచుకున్నారు.

ఈ పోరాటం సుల్లిడి ఏరియా ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది. ఈ ప్రభావంతో ఇతర గ్రామాల్లోని ప్రజలు కూడా కమ్మ భూస్వాములను తరిమి వేయడానికి సిద్ధమవుతున్నారు.

## భామిని భూములపై పోరాటం

జిల్లాలోని భామిని, బత్తిలి, సింగిడి మండలాలకు చెందిన 13 మంది షావుకార్లు ఆదివాసుల భూములను ఆక్రమించుకున్నారు. 1997 నుండి దళ ఆధ్వర్యంలో ప్రజలు పోరాటం చేస్తూ వున్నారు. కానీ పోలీసుల అండతో షావుకార్లు ప్రజలను బెదిరించి భూమిని తమ స్వాధీనంలోనే వుంచుకున్నారు. 2006లో ఆదివాసులు ఎర్రజెండాలు పాతి భూములను సాగుచేశారు. పంట వచ్చే సమయానికి వందలాది పోలీసులను కాపలా పెట్టుకొని షావుకార్లు పంటలను దౌర్జన్యంగా కోసుకున్నారు. అదే సమయంలో 24 మంది ఆదివాసులను అరెస్టులు చేసి అక్రమంగా కేసులు పెట్టారు. ఇప్పటికీ వీళ్ల కోర్టు చుట్టూ తిరుగుతూనే వున్నారు. 2008లో చుట్టుపక్కల ఏడు గ్రామాల ప్రజలు భూములకోసం మళ్లీ పోరాటానికి సిద్ధమై దళం ఆధ్వర్యంలో భూపోరాట కమిటీని పెట్టుకున్నారు. 2008, నవంబర్ 13న ఏడు గ్రామాల నుంచి వంద మందికి పైగా ప్రజలు సాంప్రదాయక ఆయుధాలు చేతబూని ఆ భూముల్లో ఎర్రజెండాలు పాతి, బ్యానర్లు కట్టి, పోస్టర్లు వేశారు. ఆ సమయంలో చుట్టుపక్కల గ్రామాలలో పోలీసులు వున్నారని తెలిసికూడా ప్రజలు ఖాతరు చేయలేదు. భూమి దక్కేవరకూ తమ పోరాటం ఆగదని ప్రకటించారు.

## భూస్వామి భూముల్లో ఎర్రజెండాలు

రాయగఢ జిల్లా గుణుపూర్ బ్లాక్ జగన్నాధపురం పంచాయితీ చిన్న బారిడి పరిధిలో గల 95 ఎకరాల భూమిని ( 75 ఎకరాలు జీడితోట, 20 ఎకరాల నీలగిరి, టేకు తోటలు) విశాఖకు చెందిన పృధ్వీరాజ్ ఆక్రమించుకున్నాడు. 1999లో దళం ఆధ్వర్యంలో చుట్టుపక్కల ఏడు గ్రామాల ప్రజలు ఆ భూమిలో జెండాలు పాతారు. రెండు సంవత్సరాలు పంటను కూడా స్వాధీనం చేసుకున్నారు. కానీ తర్వాత తీవ్ర నిర్బంధం వలన దళం ఈ ప్రాంతానికి వెళ్లలేదు. దానితో రాజకీయ నాయకుల, పోలీసుల అండతో పృధ్వీరాజ్ ఆ భూములను మళ్లీ తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. అప్పటి నుండి ప్రజలకు ఆ భూమిని సంవత్సరానికి రెండు లక్షల రూపాయలకు లీజుకు ఇస్తున్నాడు. కానీ జీడి పిక్కల రేటు పడిపోవడంతో ప్రతీసారీ ప్రజలు నష్టపోతున్నారు. లిబరేషన్ నాయకుడు తిరుపతి గొమాంగో సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తానని ప్రజల దగ్గర డబ్బులు తీసుకున్నాడు కానీ సమస్య పరిష్కారం కాలేదు.

ఇటువంటి మోసాలను గ్రహించిన ప్రజలు దళం ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలనుకున్నారు. నాలుగు గ్రామాల ప్రజలు దళం ఆధ్వర్యంలో భూ పోరాట కమిటీని ఏర్పాటు చేసుకుని 2008 డిసెంబర్ 9న ఈ భూమిలో ఎర్రజెండాలు పాతారు. ఈ సంవత్సరం లీజుకు తీసుకోవద్దని పంటను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

## సారావ్యతిరేక పోరాటం

కొండబారిడి ఏరియాలో నాటు సారా విపరీతంగా వుంది. అదే కాకుండా బీహార్ సారా, బ్రాందీ షాపులు వున్నాయి. వీటి వల్ల ఆదివాసీల జీవితాలు నాశనం అవుతున్నాయి. కాబట్టి ప్రజల నుండి ముఖ్యంగా మహిళల నుండి మద్యాన్ని బంద్ చేయాలనే డిమాండ్ వచ్చింది. దానితో కొండబారిడి ఏరియా కమిటీ మద్య నిషేధ పోరాటాన్ని చేపట్టింది. మొదట మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ  బంద్ చేయాలని వ్యాపారులను హెచ్చరించారు. కొన్ని గ్రామాలలో బహిరంగ సభలు పెట్టి గ్రామాలలో మద్య వ్యతిరేక పోరాట కమిటీలు పెట్టుకున్నారు. కొన్ని గ్రామాలలో సారా అమ్మిన వాళ్లు స్వయంగా ప్రజలూ, పార్టీ ముందు తప్పును ఒప్పుకున్నారు. చాలా గ్రామాలలో పోస్టర్లు, బ్యానర్లు చూసి బంద్ చేశారు. బంద్ చేయని గ్రామాల్లో సారా అమ్మేవాళ్ల పేర్లను ప్రకటించి పోస్టర్లు వేశారు. ఒడిషాలో గోగుపాడు, జగన్నాథ పురం, బూటింగ్, గొట్లభద్ర ఆంధ్రలో బిసివాడ వలసబల్లేరు, తిత్తిరి, గుజ్జువాయి, భామిని, మణింగి, బుర్జల, మడంకొండ పంచాయితీలలో విస్తృతంగా పోస్టర్లు వేశారు. ప్రజలే స్వయంగా పోస్టర్లు రాసి అంటించారు. కొన్నిచోట్ల మూడు నాలుగు గ్రామాల ప్రజలు కల్సి పక్క గ్రామాలకు వెళ్లి సారా దుకాణాలు బంద్ చేయించేవారు. దీంట్లో భాగంగానే ఒడిషాలో జగన్నాథపురం బీహార్ సారా ఫ్యాక్టరీని, ఆంధ్రలో సప్పగొత్తిలి బ్రాందీ షాపులు ధ్వంసం చేశారు. కొన్ని గ్రామాలలో సారా కుండలు పగులగొట్టారు. ఒక  గ్రామంలో బాలల సంఘం మహిళా సంఘానికి తెలియ జేయకుండానే స్వతంత్రంగా వెళ్లి సారా కుండలు పగులగొట్టింది. ఈ పోరాట ప్రభావం వల్ల గోగుపాడు, కేదారిపురం, సుల్లిడి, బామిని సెంటర్లలో బ్రాందీ షాపులన్నీ బంద్ అయ్యాయి. ప్రారంభం నుంచీ చివరి వరకూ ఈ పోరాటంలో మహిళలు అత్యంత చొరవగా పాల్గొన్నారు.  ఈ పోరాటం ఏరియా వ్యాప్తంగా మంచి ప్రభావాన్ని వేసింది.

## బీహార్ సారా ఫ్యాక్టరీ ధ్వంసం

కొండబారిడి ఏరియా పరిధిలోని రాయగఢ జిల్లా జగన్నాథపురం సెంటర్‌లో గౌరీదాస్ అనే బ్రాహ్మణుడు మూడు సంవత్సరాలకు సారా ఫ్యాక్టరీని లీజుకు తీసుకొని సారా వ్యాపారం చేస్తున్నాడు.

తమ బతుకులను నాశనం చేస్తున్న సారా వ్యాపారాన్ని బంద్ చేయాలని ప్రజలు, ముఖ్యంగా మహిళలూ, యువకులు డిమాండ్ చేశారు. దళం పేరుతో పోస్టర్లు వేసి హెచ్చరించినా ఈ వ్యాపారి పెడచెవిన పెట్టాడు. దానితో 2008, నవంబర్ 16న రాత్రి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది ప్రజలు దళంతో కల్సి మూడు బ్యాచ్‌లుగా వెళ్లి ఈ ఫ్యాక్టరీపై దాడి చేసి ధ్వంసం చేశారు. ఫ్యాక్టరీకి చెందిన ఒక జీపునూ, మోటారు సైకిల్‌నూ కూడా దగ్ధం చేశారు. ప్రజలు తమకు పనికి వచ్చే దుప్పట్లు, బిందెలు వగైరా స్వాధీనం చేసుకున్నారు. సారాకు వ్యతిరేకంగా ఆ పరిసరాల్లో పోస్టర్లు వేసి, ఎర్రజెండాలు పాతారు.

## సప్పగొత్తిలి బ్రాందీ షాపుపై ప్రజా మిలీషియా దాడి

కొండబారిడి ఏరియాలోని కురుపాం మండలం సప్పగొత్తిలి పంచాయితీ సప్పగొత్తిలి సెంటర్‌లో జామి కొండలరావు బ్రాందీ వ్యాపారం చేస్తున్నాడు. గతంలో ఒకసారి బంద్ చేయాలని హెచ్చరించినప్పటికీ ఇతను ఖాతరు చేయలేదు. దానితో ప్రజా మిలీషియా దళం సాంప్రదాయక ఆయుధాలు చేబూని 2008 నవంబర్ 13న అర్ధరాత్రి సమయంలో దాడి చేసి బ్రాందీ షాపును ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగులబెట్టింది. ఆ తర్వాత జెండాలు పాతి, పోస్టర్లు అంటించి, నినాదాలు చేసుకుంటూ మిలీషియా దళం రిట్రీట్ అయింది.

## ప్రజాకోర్టులో తలవంచుకున్న గౌరీదాస్

రాయగఢ జిల్లా గుణుపూర్ బ్లాక్ జగన్నాథపురం పంచాయితీ రాయగూడ గ్రామానికి చెందిన గౌరి (సవర ఆదివాసీ మహిళ) సర్పంచుగా వుంది. ఈమె భర్త గౌరీదాస్ బ్రాహ్మణుడు. గౌరి ఇతని రెండవ భార్య. (ఆదివాసీల పేరుతో రాయితీలను పొందడానికి ఆదివాసీ మహిళలను రెండో పెళ్లి చేసుకోవడం ఇక్కడ సాధారణమే) పేరుకు ఆదివాసీ మహిళ సర్పంచ్‌గా వుంది గానీ పెత్తనం మాత్రం ఆదివాసేతరుడూ అందులోనూ అగ్ర కుల పురుషుడైన గౌరీదాస్‌దే. పంచాయితీకి వచ్చే నిధులన్నీ ఈ గౌరీదాస్ దిగమింగేవాడు. పరమ లంచగొండిగా మారి స్కూలు పిల్లల సర్టిఫికెట్ల మీద సంతకం పెట్టాలంటే కూడా లంచం అడిగేవాడు. బీహార్ సారా ఫ్యాక్టరీని లీజుకు తీసుకొని ప్రజల కష్టార్జితాన్ని దోచుకునేవాడు. ఆ ఫ్యాక్టరీని ధ్వంసం చేశాక 20 మంది పోలీసులు ఇతడికి కాపలాకాసేవారు.

ఇతని నేరాలను విచారించడానికి 2008, డిసెంబర్ 7న దళం ప్రజాకోర్టు నిర్వహించింది. ఇందులో ప్రజలూ, పార్టీ ముందు తప్పులన్నీ ఒప్పుకున్నాడు. తినేసిన డబ్బులన్నీ ప్రజలకు తిరిగి ఇస్తానని చెప్పాడు. ఏరియాలో జరిగిన అరెస్టులకు బాధ్యత వహిస్తానన్నాడు. ఇక మీదట తప్పు చేస్తే ఏ శిక్షనైనా వేయమన్నాడు. ప్రజాభిప్రాయం మేరకు ఒక అవకాశం ఇద్దామని భావించి ఇతన్ని ప్రజాకోర్టు వదిలేసింది.

## గ్రామ పెత్తందారీకి దేహశుద్ధి

కొండబారిడి ఏరియాలోని ములగ మానుగూడ గ్రామానికి చెందిన కబడీ అనే సవర తెగకు చెందిన వ్యక్తి పెత్తందారీ. కబడీకి ఇద్దరు భార్యలు. కబడీ పెద్ద భార్య సుకుమారి, అతని తమ్ముడు హతు కూడా కబడీ దుర్మార్గాల్లో పాలుపంచుకుంటారు. చేతబడి చేస్తామని భయపెట్టి ప్రజలను తమ అదుపులో వుంచుకుంటారు. దొంగ సారా కూడా అమ్ముతారు. కబడీ చిన్న భార్య వీరి బాధలు భరించలేక ఒంటరిగా గుడిసెలో బతుకుతుండేది. ఈ గుడిసెను కబడీ తగులబెట్టాడు. గ్రామస్తులు వెళ్లి తగులబడుతున్న దాన్ని ఆర్పివేసి, ఆ దౌర్జన్యాన్ని ప్రశ్నించారు. ప్రశ్నించిన వారిపై చేతబడి ప్రయోగిస్తానని, రెండు వీధుల వారిని ఊడ్చిపారేస్తానని సుకుమారి భయపెట్టింది. మూఢ నమ్మకాల విశ్వాసాలు బలంగా వుండే సమాజం కాబట్టి ప్రజలు తీవ్రంగా భయభ్రాంతులకు గురయ్యారు. కబడీ చిన్న భార్యను కబడీ తమ్ముడు అత్యాచారం చేసి, ఆ నేరాన్ని వేరే అబ్బాయి మీదకు తోసి అతన్ని దుర్మార్గులైన ఈ అన్నదమ్ములిద్దరూ తీవ్రంగా కొట్టారు. ఆ దెబ్బల వల్ల మూడు నెలల వరకు అతను లేవలేక పోయాడు. ఆ తర్వాత అతను భయంతో వూరు వదిలి వెళ్లిపోయాడు.

ఈ అన్నదమ్ములిద్దరూ గ్రామంలో మహిళలను, ముఖ్యంగా భర్త చనిపోయిన మహిళలను కత్తితో బెదిరించి అత్యాచారం చేసేవారు. నూక అనే వ్యక్తి భార్యను కబడీ అత్యాచారం చేస్తే నూక ప్రశ్నించినందుకు చేతబడి చేస్తానని బెదిరించాడు. చేతబడి భయంతో నూక మంచం పట్టి చనిపోయాడు. భర్త చనిపోయిన బాధలో వున్న నూక భార్యను దౌర్జన్యంగా కబడీ తన ఇంటికి తీసుకువచ్చాడు. అయితే సుకుమారి ఆమెను విషం పెట్టి చంపేసింది. కబడీ కొడుకు పది సంవత్సరాల వాడు కూడా తండ్రి లాంటివాడే గొట్లభద్ర హాస్టల్‌లో చదువుతూ బ్రిడ్జి నుండి తోసేసి తోటి విద్యార్థిని చంపేశాడు.

ఇలా ఈ కుటుంబం చేసే అరాచకాలను ఎంతో కాలం భరించిన ప్రజలు ఇక సహనం చచ్చిపోయి 2008 సెప్టెంబర్ నెలలో కొండబారిడి దళానికి తెలియజేశారు. వెంటనే దళం ఆ గ్రామానికి వెళ్లింది. అయితే కబడీ గ్రామంలో లేకపోవడంతో ప్రజలకు ధైర్యం చెప్పి వచ్చింది. ఈ విషయం తెల్సిన కబడీ 'నక్సలైట్లకు చెప్తారా' అంటూ కత్తి పట్టుకొని ప్రజలను బెదిరించాడు. దాని తర్వాత మళ్లీ దళం ఈ గ్రామానికి వెళ్లి ప్రజాకోర్టు నిర్వహించింది. ప్రజాకోర్టులో ఈ ముగ్గురూ తమ తప్పులను ఒప్పుకున్నారు. ఇక మీదట మంచిగా వుంటామని ఈ ఒక్కసారికి వదిలేయమని వేడుకున్నారు. దానితో కబడీని దేహశు ద్ధి చేసి, ముగ్గుర్నీ ప్రజాకోర్టు వదిలేసింది.

ఈ సంఘటన ఏరియా వ్యాప్తంగా ప్రజల్లో, ముఖ్యంగా మహిళలల్లో మంచి ప్రభావాన్ని వేసింది.

## ఇన్ఫార్మర్ గ్రామ బహిష్కరణ

శ్రీకాకుళం డివిజన్ కొండబారిడి ఏరియా పరిధిలోని రాయగఢ జిల్లా గొగుపాడు పంచాయితీ సుల్లిడి గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి మొదట పార్టీ సానుభూతిపరుడిగా వుండేవాడు. రెండేళ్ల క్రితం పోలీసులు ఇతన్ని నయానా భయానా లొంగదీసుకొని ఇన్ఫార్మర్‌గా మలుచుకున్నారు. సానుభూతి పరుడిగా నటిస్తూనే ఇతను ఇన్ఫార్మర్‌గా పనిచేస్తున్నాడు. రహస్యంగా పోలీసులతో కూంబింగులకు వచ్చేవాడు. దళం గ్రామానికి వస్తే విషం పెట్టి చంపడానికి కూడా పథకం వేశాడు. ఇతని ద్రోహ బుద్ధి అర్థమై గ్రామస్తులూ, కుటుంబ సభ్యులూ, పార్టీ హెచ్చరించినా చెవిన పెట్టలేదు. దానితో 2008, నవంబర్ 19న అయిదు గ్రామాల ప్రజలతో దళం ప్రజాకోర్టు నిర్వహించి తప్పులు ఒప్పించింది. పోలీసుల నుండి తీసుకున్న పదివేల రూపాయలను ప్రజలకు అప్పజెప్పాడు. కానీ ఆ తర్వాత కూడా తన బుద్ధి మార్చుకోలేదు. దానితో ప్రజలే ఈ ద్రోహిని గ్రామం నుంచి వెళ్లగొట్టారు.

## ఈస్ట్ డివిజన్

## కామ్రేడ్స్ పటేల్ సుధాకర్, వెంకటయ్యల బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా

ప్రియతమ నాయకులు కామ్రేడ్ పటేల్ సుధాకర్, వెంకటయ్యలను ఎ.పి.ఎస్.ఐ.బి. బలగాలు దారుణంగా పొట్టన పెట్టుకోవడం జోన్ వ్యాప్తంగా పి.ఎల్.జి.ఎ. సభ్యులూ, ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలను కల్గించింది. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఎ.ఒ.బి.ఎస్.జడ్.సి. జోన్ వ్యాప్తంగా బంద్ పిలుపునిచ్చింది. ఈ బంద్ సందర్భంగా ప్రజలు ముఖ్యంగా విశాఖ జిల్లా ప్రజలు విస్తృతంగా కదిలి కసితో ఎస్సార్ కంపెనీ ఆస్తులను ధ్వంసం చేశారు. ఇందులో రెండు చోట్ల పైప్ పాక్షికంగా ధ్వంసం కాగా ఒక చోట పూర్తిగా ధ్వంసం అయింది. దీనివల్ల పైప్‌లైన్ ద్వారా సరఫరా అయ్యే ఇనుప ఖనిజం ఆగిపోయింది. రెండు రోజుల తర్వాత రిపేర్ చేయడానికి వచ్చిన ఎస్సార్ కంపెనీ అధికారులూ, సిబ్బందిని ప్రజలు నిర్బంధించి రిపేరింగ్ కోసం తెచ్చిన భారీ ప్రొక్లెయినర్‌ను కూడా దిగ్బంధనం చేశారు. నిర్బంధించిన సిబ్బందినీ ప్రొక్లెయినర్‌ను విడిపించుకొని ఎలాగైనా పైప్‌లైన్ రిపేర్ చేయించుకోవాలని జూన్ 2న టాటా సుమో, స్కార్పియో, రెండు లారీల్లో సిబ్బందితో సహా

ముఖ్యమైన అధికారులు వచ్చారు. ప్రజలూ, మిలీషియా కల్సి వీళ్లను కూడా నిర్బంధించారు. భారీ ప్రొక్లెయినర్ సహా, అయిదు వాహనాలనూ పూర్తిగా ధ్వంసం చేసి, మరోసారి రావొద్దని చెప్పి సిబ్బందిని వదిలేశారు. ఈ చర్య వలన ఎస్సార్ కంపెనీకి కోట్ల నష్టం వాటిల్లింది.

ఇంతే కాకుండా మే 28 రాత్రి పదిగంటలకు ముంచంగిపుట్ నుండి ఒడిషా పసనపుట్ పంచాయితీ వరకూ తారురోడ్డును వేస్తున్న కాంట్రాక్టర్లకు చెందిన లారీ, ప్రొక్లెయినర్, వ్యాన్, ట్రాక్టర్ మొత్తం నాలుగు వాహనాలను దగ్ధం చేశారు.

తర్వాత కేంద్రకమిటీ పిలుపు మేరకు జూన్ 12న జరిగిన భారత్ బంద్ సందర్భంగానూ ఎస్సార్ పైపులను రాళ్లగడ్డ గ్రామం నుండి పుల్‌పొదర్ గ్రామం వరకూ మొత్తంగా ఎనమిది చోట్ల ధ్వంసం చేశారు. ఈ చర్యల కోసం ఇరవైకి పైగా గ్రామాల నుండి టీంల వారీగా ప్రజలు కదిలారు. ఒక్కో టీంలో 40 నుండి 200 వరకు ప్రజలు వున్నారు. తీవ్రమైన ఎండలో చేతులు బొబ్బలెక్కినా కూడా రెండు అంగుళాల మందం వుండే ఈ పైపును పూర్తిగా మానవ శ్రమతోనే ధ్వంసం చేశారు.

మొదటసారి ఎ.ఒ.బి. బంద్ సందర్భంగా పైప్ లైన్‌ను ధ్వంసం చేసినపుడు అనుభవం లేక పైప్ నుండి వెలువడే విషపూరిత గ్యాస్, రసాయనాలు కలిసిన నీళ్లు ఉధృతంగా ప్రవహించడం వల్ల, ఆ నీటి తాకిడికీ, రసాయనాల తీవ్రతకూ రెండు మూడు వందల భారీ వృక్షాలు, నేలమట్టం అయ్యాయి. రెండు మేకలు, ఒక ఆవు చనిపోయాయి. ప్రమాదకరం అని తెల్సినప్పటికీ కసితో రగిలిన ప్రజలు ఈ పైప్‌లైన్‌ను జాగ్రత్తలు తీసుకొని మరోసారి ధ్వంసం చేశారు. ఈ ధ్వంస కార్యక్రమాలు వర్సగా మూడు రోజులు జరిగాయి. బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపివేయాలనీ, ఎస్సార్ కంపెనీని బహిష్కరించాలనీ ఒడియాలో రాసిన పోస్టర్లను విస్తృతంగా అంటించారు. కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ ఈ చర్య తరువాత కంపెనీ వాళ్లు వారం రోజుల దాకా ఇటువైపు కన్నెత్తి చూసే సాహసం చేయలేదు.

## బెల్లం దిమ్మెల వాహనం ధ్వంసం

ఏజెన్సీలో సారా వ్యాపారంతో ఆదివాసీల శరీరాల్ని గుల్ల చేయడమే కాదు. ఆదివాసీ ప్రజల అమాయకత్వం, బలహీనతల్ని ఆసరా చేసుకొని సారా రాజులు లక్షల్ని సంపాదిస్తున్నారు.

విప్లవ రాజకీయాలతో చైతన్యమవుతున్న ప్రజలు క్రమంగా మత్తుపానీయాల్ని వదిలేయటమే కాదు వీటిని బహిష్కరిస్తున్నారు. అయినప్పటికీ దొంగ చాటున షావుకార్లు ఈ వ్యాపారం కొనసాగిస్తూనే వున్నారు. సారా తయారీకి వుపయోగించే బెల్లం దిమ్మెల అమ్మకానికీ, సారా అమ్మకానికి సంతలే ప్రధాన కేంద్రం. వ్యాన్లలో లోడ్‌ల కొద్దీ బెల్లం దిమ్మెలు తెచ్చి షావుకార్లు అమ్ముతుంటారు. ఈ బెల్లం వ్యాపారాన్ని మానుకోవాలని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో 2009 జూన్ 14న విశాఖ జిల్లాలోని కోరుకొండ సంతలో బెల్లం దిమ్మెలతో వచ్చిన వ్యానును ప్రజలు మిలీషియా కల్సి దగ్ధం చేసి ఆ బెల్లాన్ని అమ్మకానికి తెచ్చిన మైదాన ప్రాంత వ్యాపారిని హెచ్చరించారు.

## మల్కన్‌గిరి డివిజన్

### భూపోరాటాలు

పప్పులూరు ఏరియాలో గత కొంత కాలంగా బయటి నుండి వచ్చిన ఒడియా వాళ్లు స్థానిక కొండరెడ్ల తెగకు చెందిన ప్రజలకు సారా తాగించి అతి తక్కువ ధరకు (ఎకరానికి రెండు వందల నుంచి ఐదు వందలు వరకూ) భూమిని కొంటున్నారు. చిత్రకొండ నుండి కుర్మనూరు పంచాయితీ మురళిగూడ గ్రామానికి వలస వచ్చిన నాయక్ పది ఎకరాల భూమిని ఇదే విధంగా సంపాదించాడు. ఈ గ్రామానికి చెందిన 11 కుటుంబాలకు భూమి లేదు. కనుక వారికి కొంత భూమి ఇవ్వాలని నాయక్‌కు దళం రెండు మూడు సార్లు చెప్పినప్పటికీ అతను వినిపించుకోలేదు. అక్రమంగా పేదల భూములను సొంతం చేసుకోవడమే కాకుండా గ్రామం మీద నాయక్ పెత్తనం చేసేవాడు.

దీనితో 2009 ఫిబ్రవరి 15న దళం ఆధ్వర్యంలో ఆరు గ్రామాలకు చెందిన 250 మంది ప్రజలు ఇతని యింటిపై దాడి చేసి వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మోటారు సైకిల్‌ను తగులబెట్టారు. అంతేకాక అతను సొంతం చేసుకున్న దాంట్లో నుంచి ఆరు ఎకరాల భూమిని పేద ప్రజలకు దళం పంపిణీ చేసింది.

ఇదే విధంగా నౌగూడ పంచాయితీలోని సీడిపాకల గ్రామంలో కొండరెడ్ల భూములను ఒడియా వాళ్లు సొంతం చేసుకున్నారు. 2009, మార్చి 8న జరిగిన బహిరంగ సభలో ప్రజలు తమ భూములను తమకు ఇవ్వాలని డిమాండ్ చేసి, ఏడున్నర ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు.

కుర్మనూర్ పంచాయితీ సరిగట్ట గ్రామస్తుల నుంచి కూడా ఒడియా వాళ్లు ఇదే విధంగా భూమిని సొంతం చేసుకున్నారు. సంఘ నాయకత్వంలో ప్రజలు కదిలి ఐదు ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

### సారావ్యతిరేక పోరాటం

పప్పులూరు ఏరియాలో పేటాల్ గ్రామం వద్ద వారపు సంత జరుగుతుంది. ఈ సంతలో సారా, కల్లు, బీరు, బ్రాందీ,

అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతుండేవి. ఫలితంగా సమీప గ్రామాల ప్రజలు మద్యానికి బానిసలుగా మారారు. దీనివల్ల మహిళల నుండి మద్యాన్ని బంద్ పెట్టాలనే డిమాండ్ బలంగా వచ్చింది. ఈ డిమాండ్‌ను నెరవేర్చడంలో భాగంగా 2009 ఫిబ్రవరి 15న నాగులూరు మిలీషియా, పప్పులూరు గ్రామస్తులు దాదాపు వందమంది కలిసి సంతలో సారా కుండలను ధ్వంసం చేశారు.

పప్పులూరు గ్రామస్తులైన రవి, శ్రీనులు బీరు, బ్రాందీలను అమ్మేవాళ్లు. దీన్ని మహిళలు బాగా వ్యతిరేకించారు. 2009 ఫిబ్రవరి 15న మిలీషియా, ప్రజలు కల్సి దాదాపు అరవై మంది వాళ్ల ఇళ్లపై దాడిచేసి మద్యాన్ని ధ్వంసం చేశారు.

పప్పులూరు సంతలో షావుకార్లు కోడి పందాల జూదంను కూడా నడిపించేవాళ్లు. దీనివల్ల అమాయక ప్రజలు ఈ జూదంలో డబ్బులు పోగొట్టుకోవడం మామూలైపోయింది. దీన్ని ఆపడం కోసం నాగులూరు మిలీషియా దళం 2009 మార్చి 5న సంతపై దాడి చేసి కోడిపందాల జూదంను ఆపివేశారు. ఇక మీదట జూదం ఆడకూడదని షావుకార్లను హెచ్చరించారు. ఈ దాడి వల్ల జూదం నిర్వాహకులు 32 వేల రూపాయలు నష్టపోయారు.

## గంజాయి పంట ధ్వంసం

ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా సాగుచేస్తున్న గంజాయి పంటను నివారించడం కోసం కలిమెల ఏరియాలో 2009 జనవరి నెలలో పది గ్రామాలకు చెందిన రెండు వేల మంది ప్రజలు సమావేశమై గంజాయి వ్యతిరేక పోరాట కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీ నిర్ణయం మేరకు ఇదే నెలలో రాత్రి పూట ప్రజలు వెళ్లి గంజాయి పంటలు ధ్వంసం చేయాలనుకున్నారు. ఈ విషయం తెల్సిన షావుకార్లు ప్రజల ఐక్యతనూ, పోరాట పటిమను దెబ్బతీయడానికి కుటిల పథకం పన్నారు. ఈ పథకం ప్రకారం కొందరు యువకులను లోబర్చుకొని కల్లు తాగించి డబ్బులు ఆశచూపారు. షావుకార్లకు లొంగిపోయిన యువకులు కూడా గంజాయి ధ్వంసం చేయడానికి బయలుదేరిన ప్రజలతో కల్సి వెళ్లారు. ప్రజలు చేలల్లోకి చేరుకోగానే షావుకార్లు పంపిన మరొక బృందం లైట్లు వేసుకుంటూ చేల దగ్గరికి వెళ్లారు. ఆ లైట్లను చూడగానే ముందే అనుకున్న ప్రకారం షావుకార్లకు లొంగిపోయిన యువకులు పోలీసులు వస్తున్నారు అని అలజడి సృష్టించారు. చీకట్లో అర్థం కాదు కనుక ప్రజలు నిజంగానే పోలీసులనుకొని పారిపోయారు. ఆ తర్వాత గంజాయి వ్యతిరేక కమిటీ నాయకుడే పోలీసుల్ని పిలిపించాడని పుకారు పుట్టించారు. ఆ పుకారును నమ్మిన ప్రజలూ, ఇతర పోరాట కమిటీ సభ్యులు ఆ నాయకుడిని విచక్షణారహితంగా కొట్టారు. దెబ్బలకు ఆ కమిటీ నాయకుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడాడు.

ఈ విషయం దళం దృష్టికి వచ్చి ప్రజలందరితో సమావేశం ఏర్పాటు చేసి జరిగిన సంఘటనను విచారిస్తే షావుకార్ల కుట్ర బహిర్గతమైంది. షావుకార్లకు తొత్తులుగా మారిన గ్రామ పెద్దలూ, యువకులతో తప్పులు ఒప్పించి, ఫైన్లు వేశారు. కమిటీ నాయకుడికి వైద్యం ఖర్చులు చెల్లించడానికి కొట్టిన వాళ్లు ఒప్పుకున్నారు. ఆ తర్వాత దళ కమాండర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఇన్నాళ్లూ కొండల మీద సాగుచేసిన గంజాయిని నేడు కెనాల్ పక్కనే సాగుచేస్తున్నారనీ, దీనివల్ల షావుకార్లు విపరీతంగా లాభపడుతుంటే ప్రజలు నష్టపోతున్నారని వివరించాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆహార పంటలు వేసి కరువును పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చాడు. ఆ తర్వాత పది గ్రామాల ప్రజలు కెనాల్ పక్కన వేసిన గంజాయి తోటలను నరికివేశారు. వ్యాపారస్తులు, గ్రామ పెత్తందారులు, వారి తొత్తులు ప్రజాశక్తికి తలవంచారు.

## ఎన్నికల బహిష్కరణ

డివిజన్‌లో బూటకపు ఎన్నికలను బహిష్కరించాలనే పార్టీ పిలుపును ప్రజలు విజయవంతం చేశారు. ఈ పిలుపును విజయవంతం చేయడం కోసం రోడ్లు తవ్వడం, ప్రభుత్వ ఆఫీసులు, భవనాలు, సెల్ టవర్స్ పేల్చివేయడం వంటి అనేక మిలిటెంట్ చర్యలకు ప్రజలు పాల్పడ్డారు. ఎన్నికల సందర్భంగా వచ్చే పోలీసు బలగాలను అడుగడుగునా ఆటంకపరుస్తూ చికాకు పరిచారు. కలిమెల ఏరియాలో తెల్లరాయి, బొడిగట్ట, గప్పుకొండ, బెజ్జంకివాడ పంచాయితీలలో; పప్పులూరు ఏరియాలో నువగుడ, కుడుమలూర్, కప్పతొట్టి, పప్పులూరు పంచాయితీలలో ప్రజలు ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. కలిమెల ఏరియాలో ఆర్.పి.సి.ల నిర్మాణాలు వున్న చోట ఒక్క ఓటు కూడా పడలేదు. కెనాల్ ఇవతలి గ్రామాలకు పోలింగ్ అధికార్లను, సిబ్బందిని, పోలీసులను ఎవరినీ రాకుండా అడ్డుకున్నారు. బెంగాలీ గ్రామాల ప్రజలు కూడా ఎన్నికలను బహిష్కరించారు. కొండరెడ్లను ఆదివాసీలుగా గుర్తించాలనే డిమాండ్‌తో ఆరు పంచాయితీలలో ఎన్నికలను బహిష్కరించారు.

కలిమెల జన మిలీషియా దళం బొడిగట్ట వద్ద కూంబింగ్ కోసం వచ్చిపోతున్న 80 మంది సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.ఒ.జి. బలగాలపై కాల్పులు జరుపగా పోలీసులంతా తలోదిక్కు పరుగెత్తి చిందరవందర అయ్యారు. ఏప్రిల్ 23న రీపోలింగ్ రోజున కలిమెల ఏరియాలో దర్భాగూడెం, ఆరేల్ గ్రామాల మధ్యన రెండు వందల మంది బలగాలు పోతుంటే వారిపైన వెనుక నుంచి బర్మార్లతో కాల్పులు జరుపగా పోలీసులు పరుగెత్తి ఆరేల్

గ్రామంలోని ఇండ్లలోకి దూరారు. 21వ నెంబర్ బెంగాలీ క్యాంపు స్కూలులో రాత్రి బస చేసిన పోలీసులపై అర్ధరాత్రి 12 గంటలకు పది మందితో కూడిన మిలీషియా బృందం వెళ్లి కాల్పులు జరుపగా తెల్లవార్లు పోలీసులు కాల్పులు జరుపుతూనే బిక్కు బిక్కుమంటూ గడిపారు. తిరిగివెళ్తున్న పోలీసులపై మళ్లీ ఆరేల్ గ్రామ సమీపాన కాల్పులు జరిపారు. మోటు ఏరియాలో ఓట్లు ఎలాగైనా వేయించాలని వంద మంది పోలీసులు ఒక స్కూల్లో క్యాంపు వేయగా జన మిలీషియా దళం అర్ధరాత్రి స్కూలు దగ్గరికి వెళ్లి కాల్పులు జరుపగా తెల్లవార్లు పోలీసులు కాల్పులు చేస్తూనే వుండిపోయి, తెల్లవారి క్యాంపు ఖాళీ చేసి వెళ్లిపోయారు. కలిమెల ఏరియాలో 26వ నెంబర్ బెంగాలీ క్యాంపు వద్ద ఎన్నికల రోజున వచ్చిన వంద మంది పోలీసు బృందంపై గ్రామ మిలీషియా దళం బర్మార్లతో కాల్పులు జరిపి రిట్రీట్ కాగా రాత్రి ఏడు గంటలనుండి ఉదయం ఆరు గంటల వరకూ పోలీసులు కాల్పులు జరుపుతూ, షెల్స్ వేస్తూ, గ్రామ ప్రజలను రక్షణ కవచాలుగా చుట్టూ పెట్టుకొని వున్నారు. తెల్లవారి కలిమెల నుండి అదనపు బలగాలు వచ్చి ఈ బలగాలను తీసుకెళ్లాయి. ఇలాంటి చర్యల వల్ల అప్పటికే కూంబింగ్ కోసం వచ్చి అలసిపోయిన పోలీసు బలగాలు తిండి, నీళ్లు లేక తలో దిక్కు రిట్రీట్ అయిన సందర్భాలు వున్నాయి.

కలిమెల, మోటు ఏరియాలో కనీసం ఇరవై పోలింగ్ స్టేషన్లలో బ్యాలెట్ డబ్బాలను కాల్చేశారు. అలాగే ఎన్నికల ప్రచార జీపులను దగ్ధం చేశారు. కొన్నిచోట్ల ఎన్నికల సిబ్బందికి నచ్చజెప్పి వెనక్కి పంపారు. కొన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద మిలీషియా కామ్రేడ్స్ ఎన్నికల సిబ్బందిని కొట్టారు. అలా కొట్టడం తప్పని ఒప్పుకుంటూ డివిజన్ పార్టీ పత్రికా ముఖంగా క్షమాపణలు కోరింది.

ఈ మొత్తం ప్రతిఘటనలో పి.ఎల్.జి.ఎ. ప్రధాన, ద్వితీయ బలగాలతోపాటు 60 మంది మిలీషియా కామ్రేడ్స్ కేపు తుపాకులు (బర్మార్లు) పట్టుకొని పాల్గొన్నారు.

## దేహశుద్ధి

పప్పులూరు ఏరియాలో దళం రోడ్లు వేయొద్దని చెప్పినప్పటికీ, బలిమెల నుండి కోడిపందెం గ్రామం వరకూ మహేందర్ అనే కాంట్రాక్టర్ రోడ్డును వేశాడు. ప్రజలు కూడా చెట్లు నరికి, పోస్టర్లు వేసి రోడ్డు నిర్మాణం బంద్ పెట్టాలని చెప్పినప్పటికీ ఈ కాంట్రాక్టర్ పెడచెవిన పెట్టాడు. పైగా స్థానిక పార్టీ కమిటీ అనుమతితోనే వేస్తున్నానని అబద్ధపు ప్రచారం చేశాడు. దీనితో దళం సమక్షంలో అతన్ని ప్రజలు దేహశుద్ధి చేశారు.

## మార్చి 8 సందర్భంగా

అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం సందర్భంగా మల్కన్‌గిరి జిల్లా పొట్టేరు ఏరియాలో పార్జగూడ గ్రామ అటవీ ప్రాంతంలో 2009 మార్చి 8న దాదాపు 600 మంది ప్రజలతో బహిరంగ సభ జరిగింది. దీనిలో సగానికి పైగా మహిళలు పాల్గొన్నారు.

కామ్రేడ్ అనూరాధ గాంధీ అమరత్వాన్ని ఎత్తిపడుతూ, ఆర్థిక సంక్షోభంలో మరింతగా అడుగంటుతున్న మహిళల స్థితిగతులను వివరిస్తూ, ఈ పరిస్థితి మారడానికి మహిళలు మరింతగా వుద్యమాల్లోకి రావల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్తూ ఈ సభలో వక్తలు మాట్లాడారు. ఈ సభలో డివిజన్, స్థానిక పి.ఎ.డి. దళాలు పాల్గొని ప్రదర్శనలిచ్చి సభికులను ఉత్తేజపరిచాయి.

## మల్కాన్‌గిరి డివిజన్ పి.ఎ.డి. (పితూరి ఏందన దళం) కార్యక్రమాలు

2009 జనవరి నుండి మే వరకూ డివిజన్ పి.ఎ.డి. కార్యక్రమాలు ప్రధానంగా కింది విధంగా వున్నాయి.

మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళాదినం సందర్భంగా డివిజన్ పి.ఎ.డి. పొట్టేరు ఏరియాలో అయిదారు వందల మందితో సభను నిర్వహించింది. కలిమెల ఏరియాలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించింది. అలాగే ఎన్నికల బహిష్కరణ సందర్భంగా ఎన్నికలపై కొత్తగా వీధి నాటికలు, నృత్యాలు, పాటలు తయారు చేసి ఫుల్ టైమర్ పి.ఎ.డి. దళానికి శిక్షణను ఇచ్చింది. ఎన్నికలపైనే కాక విద్య, వైద్యం, విద్యుత్, కెనాల్ నీరు, కరువు మొదలైన స్థానిక సమస్యలపై పి.ఎ.డి. కామ్రేడ్స్ కొత్త పాటలు రాశారు. అలాగే ఈ మధ్య కాలంలో పి.ఎల్.జి.ఎ. చేసిన సాహసవంతమైన దాడుల గురించి పాటలు రాసి ఒక ఆడియో క్యాసెట్ రికార్డు చేసి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లింది.

మే నెలలో పప్పులూరు ఏరియాలో కొండరెడ్ల జీవన విధానాన్ని అధ్యయనం చేసింది. వారి కళా రూపాలను కూడా అధ్యయనం చేసింది. కొన్ని గ్రామాల్లో ప్రజలతో కళారూపాలను ప్రదర్శింపజేసి వాటిని రికార్డు చేసింది. మహిళలూ, బాలికలతో పాటలు పాడించి రికార్డ్ చేసింది. కొండరెడ్లు ఎదుర్కుంటున్న సమస్యలు, షావుకార్ల చేత వారు గురవుతున్న మోసాలు, గంజాయి పంటలు వేయడం వల్ల, ఆహార పంటలు వేయకపోవడం వల్ల కలుగుతున్న నష్టాలు, గంజాయి వ్యాపారంలో షావుకార్లకు సహాయకులుగా వున్నందుకు పురుషులు అరెస్టు అయి జైలు పాలవడం, మహిళలు షావుకార్ల మోసానికి గురై వేశ్యా వృత్తిలో కూరుకుపోవడం వంటి

సమస్యలతో వారి జీవితాలు ఛిన్నాభిన్నం అవుతున్న తీరును కళ్లకు కడుతూ వారిని ఆదివాసీలుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న పోరాటానికి మద్దతుగా, మూడు పాటలను రాశారు. వీటిని పాడినప్పుడు ఈ ప్రజలనుంచి మంచి ప్రతిస్పందన వచ్చింది. వారి జీవితాలను ఇప్పటి దాకా ఎవరూ సాహిత్యీకరించలేదు, వారి కళారూపాలను ఎవరూ గుర్తించలేదు.

జైళ్ల సమస్యలపై మే 15 నుండి 21 వరకూ నిరసన వారంగా పాటించాలనీ, మే 20,21లలో భారత్ బంద్‌ను పాటించాలని పార్టీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయడానికి విస్తృతంగా కృషి చేసింది. దీనికోసం ప్రచార దళాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చింది.

ఇంకా వివిధ స్థాయి పి.ఎ.డి. నూతన నిర్మాణాలను ఏర్పర్చుకుంది. ఉన్న నిర్మాణాలను బలోపేతం చేసుకుంది. మరి కొన్ని చోట్ల నిర్మాణాలు చేయడానికి సన్నాహకాలను పూర్తిచేసుకుంది.

## అమరుల సంస్మరణ సభలు

మల్కన్‌గిరి డివిజన్‌లో మొత్తం మూడు అమరుల సంస్మరణ సభలు పెద్ద ఎత్తున జరిగాయి. జూలై 29న కలిమెల ఏరియా ఎద్దుకొండ గ్రామంలో జరిగిన సభకు చుట్టుపక్కల 15-20 గ్రామాలకు చెందిన దాదాపు ఐదు వందల మంది ప్రజలు హాజరయ్యారు. ఆగస్ట్ 1న ఇదే ఏరియాలో బొండేల్ గ్రామంలో జరిగిన సభకు చుట్టుపక్కల 20-30 గ్రామాలకు చెందిన దాదాపు 1500 మంది ప్రజలు హాజరయ్యారు. ఆగస్ట్ 3న పప్పులూరు ఏరియా నాగులూరు గ్రామంలో జరిగిన సభకు ఏడెనిమిది గ్రామాలకు చెందిన దాదాపు ఐదు వందల మంది ప్రజలు హాజరయ్యారు. మొత్తంగా ఈ మూడు సభలలో దాదాపు మూడు వేల మంది ప్రజలు పాల్గొని తమ ప్రియతమ అమరులకు నివాళులర్పించారు. ఈ మూడు సభలే కాకుండా మోటు, పోడియా ఏరియాలలో లోకల్ దళాలు పలు చిన్న చిన్న సభలను నిర్వహించాయి. జూలై 28కి ముందే డివిజనల్ కమిటీ అమరుల సంస్మరణ వారాన్ని విజయవంతం చేయాలని ఒక కరపత్రం విడుదల చేసి విస్తృతంగా ప్రజల్లో పంపిణీ చేసింది. డివిజన్ వ్యాప్తంగా విస్తృతంగా పోస్టర్లు అంటించి, బ్యానర్లు కట్టారు.

ఈ సభల్లో ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా అమరులైన కామ్రేడ్స్‌ను పేరు పేరునా స్మరించుకున్నారు. ముఖ్యంగా డివిజన్‌లో ఇటీవల కాలంలో పోలీసులు పట్టుకొని పాశవికంగా కాల్చి చంపిన తమ ప్రియతమ కామ్రేడ్స్ దివాకర్, రాజేష్‌లను కన్నీటితో స్మరించుకున్నారు. బొండేల్ గ్రామంలో జరిగిన సభలో అమరుడు కామ్రేడ్ దివాకర్ తండ్రి ఎర్రజెండాను ఎగురవేసి, తన కొడుకు అమరత్వపు స్ఫూర్తిని ఎత్తిపట్టాడు.

ఈ సభలన్నింటిలో మాట్లాడిన పలువురు కామ్రేడ్స్ అమరుల జీవితాల్లోని ఆదర్శాలను ఎత్తిచూపుతూ, వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా పాలకవర్గాలు తలపెట్టబోయే భారీ దాడిని తిప్పికొట్టడానికి ప్రజలందరూ సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ అన్ని సభల్లో పి.ఎ.డి. కామ్రేడ్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రజలను ఉత్తేజపరిచారు.ముఖ్యంగా పన్నెండేళ్ల చిన్నారి చెల్లెళ్లు కామ్రేడ్స్ దివాకర్, రాజేష్‌ల పాటలను భావోద్వేగంతో అభినయిస్తూ పాడి ఈ సభలను మరింత స్ఫూర్తిదాయకం చేశారు.

పప్పులూరు ఏరియాలో జరిగిన సభకు దృశ్య, శ్రవణ, ప్రచురణ మాధ్యమాల విలేకర్లు హాజరయ్యారు.

## ఆదిలాబాద్

### అమరుల సంస్మరణ సభలు

అమరవీరుల సంస్మరణ వారం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా మంగి ఏరియాలో దళం ఆధ్వర్యంలో మూడు చోట్ల సభలు జరిగాయి. ఈ సభల్లో మొత్తంగా 42 మంది మహిళలు, 146 మంది పురుషులు, 45 మంది బాలలు పాల్గొని అమరులకు నివాళులు అర్పించారు. ఈ సభల్లో అమరుల కుటుంబసభ్యులు జెండాలు ఎగరేసి, అమరుల జ్ఞాపకాలను తల్చుకున్నారు. ఇంకా పలు చోట్ల ప్రజలే స్వచ్ఛందంగా స్థూపాలను అలంకరించి సభలను జరుపుకొని అమరులను స్మరించుకున్నారు. మరి కొన్ని చోట్ల సాంప్రదాయబద్ధంగా స్థూపాలకు రంగులు వేసి కొబ్బరికాయలు కొట్టి సభలు జరుపుకున్నారు. ఇలా దళాలు ప్రస్తుతం వెళ్లలేని గ్రామాల్లో కూడా ప్రజలు తమకు తోచిన రీతిలో అమరుల స్మారక సభలు జరుపుకొని తమ విప్లవ దీక్షను చాటుకున్నారు. ఇంకా పలు గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రజలు పోస్టర్లు అంటించి, బ్యానర్లు కట్టి, జెండాలు ఎగరేశారు.

## ఖమ్మం జిల్లా

### అమరుల సంస్మరణ సభలు

ఖమ్మం జిల్లా లోని వెంకటాపురం ఏరియాలో అమరుల సంస్మరణ వారాన్ని పురస్కరించుకొని నాలుగు మండలాలలో దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలలోని రోడ్లపై వున్న మొత్తం 30 పెద్ద గ్రామాలలో, బస్ షెల్టర్లలో బ్యానర్లూ, పోస్టర్ల ద్వారా రెండు దఫాలుగా పెద్ద ఎత్తున

***(తరువాయి 41వ పేజీలో.....)***

# జీవిత ఖైదీల విడుదలకు కొత్త ఆటంకాలు

ప్రభుత్వ ప్రకటిత జాతీయ దినాలను పురస్కరించుకొని ఆరున్నరేళ్లు పూర్తి చేసిన జీవిత ఖైదీలను సత్ప్రవర్తన గీటురాయిగా విడుదల చేసే ఒక సంప్రదాయం 1956 వరకూ హైదరాబాద్ రాష్ట్రంలోనూ, 1975 వరకూ ఆంధ్రప్రదేశ్‌లోనూ కొనసాగింది. అన్ని హక్కులు రద్దయిపోయిన ఎమెర్జెన్సీ కాలంలో ఈ సాంప్రదాయానికి తెరపడింది. అప్పటి నుండీ జీవిత ఖైదీలు తమ విడుదల కోసం పోరాడుతూనే వున్నారు. 1994–95 నక్సలైట్ ఖైదీల నాయకత్వంలో జరిగిన చారిత్రాత్మక జైలు పోరాటంలో ఇది ముఖ్యమైన డిమాండ్‌గా ఉండింది. దీన్ని ప్రభుత్వం ఆమోదించింది కూడా. అప్పటి నుండీ 2004 ఆగస్ట్ వరకూ తిరిగి ఈ సాంప్రదాయం కొనసాగి అనేక మంది జీవిత ఖైదీలు స్వేచ్ఛను పొందారు. అయితే కేంద్ర ప్రభుత్వ చట్టాలు, పేలుడు పదార్థాల నిరోధక చట్టం, ఆయుధాల చట్టం వంటి వాటిని మినహాయించడం వల్ల నక్సలైట్ ఖైదీల విడుదలకు ఆటంకం ఏర్పడినప్పటికీ సాధారణ జీవిత ఖైదీల విడుదలకైతే ఈ పోరాటం ద్వారా సానుకూలత ఏర్పడిందని చెప్పవచ్చు. 2004 ఆగస్ట్ 15 ఒక్క రోజునే దాదాపు వెయ్యిమంది జీవిత ఖైదీలు విడుదలయ్యారు. 2005 ఆగస్ట్ 15న మరికొందరు విడుదలకు సిద్ధమవుతుండగా ఒక న్యాయవాది వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం వలన విడుదలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఇక అప్పటి నుండి జీవిత ఖైదీల విడుదల ఆగిపోయింది. 2009 జనవరి 27న సుప్రీం కోర్టు ఆ స్టేను ఎత్తివేసినప్పటికీ జీవిత ఖైదీలు విడుదల కోసం చాలా కాలం పాటే ఎదురుచూడ వలసి వచ్చింది.

రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జీవిత ఖైదీల విడుదలను వుద్దేశించి 2009 ఆగస్ట్ 15న ఉత్తర్వులను జారీచేసింది. ఈ వుత్తర్వుల ప్రకారం అక్టోబర్ 2న 940 మంది జీవిత ఖైదీలు విడుదలయ్యారు.

ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఈ ఉత్తర్వుల్లో 120బి, పేలుడు పదార్థాల నిరోధక చట్టం, ఆయుధాల చట్టం వంటి వాటిని మినహాయించలేదు. అంటే ఈ చట్టాల ప్రకారం శిక్ష అనుభవిస్తున్న వాళ్లు కూడా విడుదల కావొచ్చును. అయితే కొత్త ఉత్తర్వుల్లో మరికొన్ని ప్రతిబంధకాలున్నాయి. విధి నిర్వహణలో వున్న ప్రభుత్వోద్యోగిని చంపిన వాళ్లు, కేంద్రచట్టాల ప్రకారం శిక్షలనుభవిస్తున్నవాళ్లు, మత కలహాల్లో భాగంగా జరిగిన హత్యలకు శిక్షలను అనుభవిస్తున్న వాళ్లు, లైంగిక హింస, వరకట్న హింసలకు శిక్షలనుభవిస్తున్నవాళ్లు, ఉరిశిక్ష నుంచి జీవిత ఖైదుకు మారిన వాళ్లు ఈ ఉత్తర్వుల ప్రకారం విడుదల కారు.

ఈ ప్రతిబంధకాల వల్ల అక్టోబర్ 2న పలువురు జీవిత ఖైదీల విడుదల ఆగిపోయింది. వీరిలో నక్సలైటు ఖైదీలయిన బాల గణేష్, సముద్రాల మల్లేష్, శీలం రమేష్‌లు కూడా వున్నారు. వీరిలో బాలగణేష్, 14 ఏళ్లుగా; మల్లేష్, రమేష్‌లు 17 ఏళ్లుగా జైల్లో మగ్గుతున్నారు. బాల గణేష్ విడుదలకు హతుడి (మాగుంట సుబ్బిరామి రెడ్డి) భార్య పార్వతమ్మతో సహా జిల్లాలోని రాజకీయ నాయకులంతా అనుకూలంగా స్పందించినప్పటికీ, పబ్లిక్ సర్వెంటును చంపాడనే పేరుతో గణేష్ విడుదలను ఆపింది ప్రభుత్వం. టాడా (కేంద్ర చట్టం) ఖైదీలనే పేరుతో మల్లేష్, రమేష్‌ల విడుదలను ఆపింది. దేశవ్యాప్తంగా వచ్చిన ఉద్యమాల ఫలితంగా పదేళ్ల క్రితమే ప్రభుత్వం టాడాను వుపసంహరించుకుంది. ఆ తర్వాత వచ్చిన పోటానూ వుపసంహరించుకుంది. ఉపసంహరించిన టాడా పేరు చెప్పి వీరి విడుదలను ఆపడం ఏరకంగానూ సహేతుకం కాదు. 'మత ఘర్షణలు' పేరుతో ఖదీర్ అనే జీవిత ఖైదీ విడుదల ఆగిపోయింది. ఇతను 18 సంవత్సరాలుగా జైలులో మగ్గుతున్నాడు. వరకట్న హత్య కేసులో జీవిత ఖైదు పడిన కొందరి మహిళల విడుదల ఆగిపోయింది. ఉరిశిక్ష నుంచి జీవిత ఖైదుకు మారినందువల్ల చలపతి, విజయవర్ధనరావుల విడుదల ఆగిపోయింది. ఇంకా ఇలాగే మరికొందరు ఉండవచ్చు.

ఇలా జీవోలో వున్న ఈ అన్యాయమైన విషయాలను చూస్తే రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం తనకు కావాల్సిన వాళ్ల విడుదలకు ఆటంకం కాని రీతిలో ఈ జీవోను పకడ్బందీగా తయారు చేసిందని స్పష్టంగా అర్థమవుతుంది. ఆ అర్హతల పరిధిలోనే తనకు అభ్యంతరం లేని ఇతర జీవిత ఖైదీలను కూడా విడుదల చేసింది.

అయిదేళ్ల శిక్షా కాలం పరివర్తనకు సరిపోతుందని జైలు సంస్కరణలపై విస్తృతమైన అధ్యయనం చేసిన జస్టిస్ ముల్లా వంటి వారి సిఫారసులను ప్రభుత్వం పూర్తిగా వదిలేసింది.

ప్రభుత్వం చెప్తున్న కొలమానం ప్రకారం చూసుకున్నా 'పబ్లిక్ సర్వెంట్ హత్య' పేరుతో గణేష్ విడుదలను ఆపిన ప్రభుత్వం పరిటాల రవి హత్యకేసులో నిందితుడని ప్రభుత్వమే ఆరోపిస్తున్న సూరిని మాత్రం విడుదల చేసింది.

ఈ ఉత్తర్వుల్లో మరో రెండు ప్రతిబంధకాలున్నాయి. ఒకటి– విడుదలయ్యేవారు 25 వేల రూపాయలకు స్వంత పూచికత్తు ఇవ్వాలనేది; కాగా, రెండవది, ఈ విడుదలైనవారు ప్రతి మూడు నెలలకోసారి సమీప పోలీసు స్టేషన్లో హాజరై సత్ప్రవర్తనను రుజువు చేసుకోవాలనేది. మొదటి షరతు వల్ల పేదవారు విడుదల కావడం కష్టం అవుతుంది. రెండవ షరతు వల్ల

***(తరువాయి 43వ పేజీలో.....)***

పత్రికా ప్రకటన

# మావోయిస్టు నాయకుడు కామ్రేడ్ కోబడ్‌గాంధీ బేషరతు విడుదలకై పోరాడుదాం!

## మావోయిస్టులు ప్రజల పక్షానపోరాడే వాళ్లు; మావోయిస్టులు టెర్రరిస్టులంటూ చేస్తోన్న ప్రతీఘాతుక ప్రచారాన్ని ఎండగట్టండి!!

సి.పి.ఐ. మావోయిస్టుకూ, దేశంలో జరుగుతున్న ప్రజాయుద్ధానికీ వ్యతిరేకంగా పాల్పడుతోన్న అన్ని రకాల క్రూర చర్యల్లో భాగంగా మా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని నిర్మూలించడానికి కేంద్రంలోని సోనియా–మన్మోహన్–చిదంబరంల ఫాసిస్టు ముఠా, రాష్ట్రాల్లోని వివిధ దోపిడీ వర్గ పార్టీలు వాటి రంగులతో సంబంధం లేకుండా అరాచక అణచివేత బలగాలను వుపయోగిస్తున్నాయి. ఆగస్టు 19న మా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సుమిత్ రాంచీలో అరెస్టు అయిన సరిగ్గా నెల తర్వాత, మా కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ పటేల్ సుధాకర్ అపహరించబడి దారుణహత్యకు గురైన నాలుగు నెలల తర్వాత మరొక సి.పి.ఐ. (మావోయిస్టు) పోలిట్‌బ్యూరో సభ్యుడూ, సీనియర్ నేత కామ్రేడ్ కోబడ్ గాంధీ ఢిల్లీలో అరెస్టయ్యాడు. గెరిల్లా జోన్ ప్రాంతం నుంచి కామ్రేడ్ కోబడ్ గాంధీ అప్పుడే తిరిగివెళ్లాడు. కామ్రేడ్ కోబడ్ గాంధీ అరెస్టును ఇంటెలిజెన్స్ అధికారులు సాధించిన పెద్ద విజయంగా చెప్పుకున్నారు. నిజానికి ఈ అరెస్టు కామ్రేడ్ కోబడ్ గాంధీ కొరియర్ చేసిన ద్రోహం వల్ల జరిగింది. దక్షిణ ఢిల్లీలోని భికాజి కామా ప్లేస్‌లోని అపాయింట్‌మెంట్ స్థలానికి ఆయన కొరియర్ ఎపి ఎస్ఐబి, ఢిల్లీ ఇంటెలిజెన్స్ విభాగపు బలగాలను తీసుకురావడం వల్ల కామ్రేడ్ కోబడ్ గాంధీ ఈ ద్రోహానికి గురయ్యాడు. ఆయన సెప్టెంబర్ 20న రాత్రి అరెస్టయ్యాడని పోలీసులు చెప్పుకున్నారు కానీ నిజానికి రెండు రోజుల ముందే ఆ అరెస్టు జరిగింది. తమ అలవాటు ప్రకారం చిత్రహింసలు పెట్టి కామ్రేడ్ కోబడ్‌ను హత్యచేయాలని ఇంటెలిజెన్స్, పోలీసు అధికారులు పథకం వేశారు. కానీ అరెస్ట్ జరిగిన తక్షణమే పలు ప్రజాస్వామిక, పౌర హక్కుల సంఘాలు ప్రతిస్పందించడం వల్ల పోలీసుల పథకం విఫలమైంది. కామ్రేడ్ కోబడ్ గాంధీ ప్రాణాలను కాపాడ్డానికి పలువురు ప్రజాస్వామిక శక్తులు చేసిన కృషిని సి.పి.ఐ. (మావోయిస్టు) కేంద్రకమిటీ స్వాగతిస్తోంది. అలాగే ఆయనను తప్పుడు కేసుల్లో ఇరికించడానికీ, ఆయనకు నార్కో పరీక్షలు చేయడానికీ, మానసికంగా హింసించడానికీ ప్రతీఘాతుక పాలకులు చేస్తున్న కుటిల ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారిని కోరుతోంది.

ధనిక వర్గ నేపథ్యం నుంచి వచ్చిన కామ్రేడ్ కోబడ్ గాంధీ వాటన్నింటినీ వదులుకొని పీడిత ప్రజలతో మమేకమై నాలుగు దశాబ్దాల పాటు నిస్వార్థంగా వారికి సేవచేస్తున్నాడు. అసంఘటిత కార్మికులూ, ఆదివాసీ రైతాంగం, పట్టణ పేదలతో కల్సి జీవించి ఆయన భారత దేశ పీడిత ప్రజల్లో పేరుగాంచాడు. 1970లలో ఆయన మహారాష్ట్ర విప్లవోద్యమంలో చురుగ్గా పనిచేసి, 1981లో మునుపటి సి.పి.ఐ. (ఎం–ఎల్) (పీపుల్స్‌వార్) కేంద్రకమిటీ సభ్యుడయ్యాడు. 2004లో ఆవిర్భవించిన సి.పి.ఐ. (మావోయిస్టు)లోనూ కేంద్రకమిటీ సభ్యుడిగా కొనసాగి, 2007 ఫిబ్రవరిలో ఐక్యతా కాంగ్రెస్ తర్వాత పోలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఇతర పనులతో పాటు ఇంగ్లీష్‌లో పార్టీ ప్రచురణలను వెలువరించడంలోనూ, ప్రజాసంఘాలను గైడ్ చేయడానికి కేంద్రకమిటీ ఏర్పాటు చేసిన సబ్ కమిటీని నడిపించడంలోనూ ఆయన కీలకమైన పాత్ర నిర్వహించాడు. కామ్రేడ్ కోబడ్ గాంధీ అరెస్టు సి.పి.ఐ. (మావోయిస్టు)కూ, భారత విప్లవానికీ తీవ్ర నష్టం.

ఈ తాత్కాలిక విజయంతో ప్రతీఘాతుక పాలకవర్గాలు ఉప్పొంగిపోయాయి. మూర్ఖ చిదంబరం ఈ ఘనకార్యాన్ని సాధించిన ఇంటెలిజెన్స్ సంస్థను అభినందించాడు. జార్జ్ బుష్‌కు తగు వారసులైన ఈ రాజ్య టెర్రరిస్టులు మావోయిస్టు పార్టీ, మావోయిస్టు నేత కామ్రేడ్ కోబడ్ గాంధీ టెర్రరిస్టులనే తమ ప్రచారాన్ని ఇంకింత ఎక్కువ చేశారు. మావోయిస్టు హింస వల్ల వేల మంది బాధితులయ్యారని చూపడానికి వీళ్లు అంకెలతో కుస్తీ పడుతున్నారు. కానీ వాస్తవానికి మావోయిస్టులు శిక్షించినది ప్రభుత్వ అణచివేత బలగాలనూ, ప్రజావ్యతిరేక భూస్వామ్య, పోలీసు బలగాలను మాత్రమే. పోలీసు, పారామిలటరీ బలగాలు, సల్వాజుడుం వంటి సాయుధ ముఠాలు నిరంతరం మారణకాండను కొనసాగిస్తూ కేవలం దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లో 800లకు పైగా ఆదివాసీ గ్రామాలను పూర్తిగా ధ్వంసం చేశారు, 500లకు పైగా ఆదివాసీలను హత్యచేశారు, వందలాది మహిళలను అత్యాచారం చేశారు. బీహార్, ఝార్ఖండ్, ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లోని లాల్‌గఢ్ తదితర ప్రాంతాలు, ఒడిషా, మహారాష్ట్ర, ఇంకా ఇతర ప్రాంతాల్లోనూ ఇదే కథ. ప్రజల్లో బతుకుతున్న, ప్రజల కోసం బతుకుతున్న పీడిత ప్రజల ప్రయోజనాలు తప్ప మరే ఇతర ప్రయోజనాలు లేని మావోయిస్టుల గురించి ఈ 21వ శతాబ్దపు గోబెల్స్ వారసులు పూర్తి అబద్ధాలు చెప్పి ప్రజలను అవివేకులను

చేయలేరు. స్వేచ్ఛను ప్రేమించే మావోయిస్టులు, ప్రజల కోసం పోరాడుతూ అసంఖ్యాక త్యాగాలు చేస్తూ, ఘోరమైన కష్టాలనూ, పోలీసు క్రూర నిర్బంధాన్ని ఎదుర్కుంటున్న మావోయిస్టులు, ఎవరి విముక్తి కోసం భారత ప్రభుత్వంతో కఠిన యుద్ధం సాగిస్తున్నారో అదే ప్రజలను టెర్రరైజ్ చేస్తారంటే ఎవరూ నమ్మరు. విశాల ఆదివాసీ ప్రాంతంలో పుష్కలంగా వున్న సంపదను వీరు దోచుకోవడాన్ని మావోయిస్టులు సవాల్ చేస్తున్నందుకు జిందాల్, మిట్టల్, వేదాంత, రుయాలు, వారికి నమ్మిన బంటులైన మన్మోహన్, చిదంబరం, రమణ్‌సింగ్‌లే మావోయిస్టులంటే భీతిల్లిపోయారు.

ధనహంకార, బానిస, ప్రజావ్యతిరేక, వలసవాద విద్యా విధానం వల్లా, సామ్రాజ్యవాద అనుకూల పాలకులు పెంపొందిస్తున్న స్వార్థపు విలువల వల్లా తమ సొంత ప్రజల నుండి వేరుపడిపోతున్న నూతన తరం యువతకు కామ్రేడ్ కోబడ్ గాంధీ ఒక అనుసరణీయమైన నమూనా. ప్రజలను సామ్రాజ్యవాద, భూస్వామ్య, నిరంకుశ పెట్టుబడి దోపిడీ, పీడనలనుంచి విముక్తి చేయడం కోసం తమ సర్వస్వాన్ని అంకితం చేసిన కామ్రేడ్ కోబడ్ గాంధీ వంటి విప్లవ మేధావులను, మావోయిస్టు నేతలను హింసించడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడ్డానికి ఐక్యమవుదాం. మావోయిస్టులు ప్రజా సేవకులైతే, మన్మోహన్‌లు, చిదంబరాలు, రమణ్‌సింగ్‌లు సామ్రాజ్యవాదులకు, భూస్వామ్య శక్తుల, లంపెన్, పరాన్నభుక్కు, మాఫియా పెట్టుబడిదారీ వర్గాల సేవకులు. మావోయిస్టులు పీడిత ప్రజల విముక్తి కోసం నిస్వార్థంగా పోరాడుతుంటే మన్మోహన్ సింగ్‌లూ, చిదంబరాలూ, రమణ్‌సింగ్ తదితరులే ప్రజల్లో భయ బీభత్సాలు రేపుతున్న పీడకులు.

ఆజాద్

అధికార ప్రతినిధి

కేంద్ర కమిటీ

తేది: సెప్టెంబర్ 24, 2009

సిపిఐ(మావోయిస్టు)

***(.....38వ పేజీ తరువాయి)***

ప్రచారం చేశారు. రెండు రెండు గ్రామాలలో ఖమ్మం జిల్లా అమరుల స్థూపాలను ప్రజలే సమిష్టిగా నిర్మాణం చేసుకున్నారు. భీమారం గ్రామంలోని స్థూపం వద్ద జననాట్యమండలి పాటలతో, నినాదాలతో ఉత్తేజకరంగా అమరుల సంస్మరణ సభ జరిగింది. ఇందులో 120 మంది మహిళలూ, 150 పురుషులు, పలువురు బాలలు పాల్గొన్నారు. నిరంతర మిలీషియా ప్యాట్రోలింగ్, సెంట్రీల రక్షణలో సభ విజయవంతమైంది. చెన్నాపురం గ్రామంలో కూడా స్థూప నిర్మాణం జరిగింది కానీ నిర్బంధం వల్ల సభ జరుపుకోలేక పోయారు. ఏరియాలో ఇంకా పలు గ్రామాల్లో గ్రామ స్థాయి అమరుల సంస్మరణ సభలు జరిగాయి. తీవ్రమైన శత్రు నిర్బంధం నడుమనే ప్రజలు శక్తి మేరకు సభలు జరుపుకొని విప్లవ సాంప్రదాయాన్ని ఎత్తిపట్టారు.

## ఉత్తర తెలంగాణా బంద్

జోనల్ పార్టీ ఇచ్చిన ఉత్తర తెలంగాణా బంద్ పిలుపును విజయవంతం చేయడానికి వెంకటాపురం ఏరియాలో ప్రజలూ, మిలీషియా స్ఫూర్తి దాయకంగా కృషి చేశారు. వందల పోలీసు బలగాల నిరంతర ప్యాట్రోలింగ్ నడుమనే రోడ్ల పైనా చెట్టు నరికి వేసి ఆటంకాలు కల్పించారు. విస్తృతంగా బ్యానర్లు కట్టి, పోస్టర్లు వేశారు. దాదాపు రెండు వందల మంది ప్రజలూ, మిలీషియా ఈ బంద్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫలితంగా ఏరియాలో బంద్ విజయవంతం అయింది.

## లాల్‌గఢ్ పోరాటానికి మద్దతుగా

పశ్చిమ బెంగాల్‌లోని లాల్‌గఢ్ ఆదివాసీ ప్రజానీకంపై రాష్ట్రంలోని రివిజనిస్టు పాలకులు తమ ఫాసిస్టు బలగాలతో చేయిస్తున్న దాడులను ఖండిస్తూ, ఆ ప్రాంతంలో మోహరించిన బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, లాల్‌గఢ్ పోరాటాన్ని ఎత్తిపడుతూ, ఆ పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూ, ఆ పోరాటానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిస్తూ వెంకటా పురం ఏరియాలో పోస్టర్లు బ్యానర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం జరిగింది. ఏరియా ప్రజానీకం ఈ పోరాటానికి మద్దతుగా స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

## పార్టీపై నిషేధానికి వ్యతిరేకంగా

మావోయిస్టు పార్టీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించి పార్టీపై దేశవ్యాప్తంగా నిషేధం విధించడాన్ని ఖండిస్తూ, ఈ చర్యను ప్రజలూ, ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాలనీ కోరుతూ వెంకటాపురం ఏరియా వ్యాప్తంగా పోస్టర్లు బ్యానర్ల ద్వారా ప్రచారం చేశారు.

*( .....44వ పేజీ తరువాయి )*

ప్రజలపైనా, పార్టీపైనా పెద్ద ఎత్తున పాలక వర్గాలు యుద్ధాన్ని తలపెట్టాయి. పచ్చని బతుకులను వేటాడి, పచ్చని వనాలను బుగ్గి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఈ గ్రీన్‌హంట్ ఆపరేషన్‌లో వివిధ కమాండో బలగాలతో పాటు ప్రధానంగా కోబ్రా బలగాలను వినియోగిస్తున్నారు. ఈ గ్రీన్‌హంట్‌ను ఓడించదాలనే దృఢ నిశ్చయంతో పిఎల్‌జిఎ ఉద్యమ ప్రాంతంలోకి అడుగుపెట్టే కోబ్రా తదితర కమాండో బలగాలతో వీరోచితంగా తలపడుతూ ప్రజలనూ, ఉద్యమాన్నీ కాపాడ్డానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తోంది. ఇలా తలపడిన ఘటనలన్నింటిలోకి 2009 సెప్టెంబర్ 17న దంతెవాడ జిల్లా పాలచెలిమ గ్రామ సమీపంలో పి.ఎల్.జి.ఎ. మొదటిసారిగా కోబ్రాలను మట్టికరిపించిన ఘటన అత్యంత ప్రాముఖ్యత కల్గినది. ఈ కోబ్రాల గురించి ప్రభుత్వం చేసిన ప్రచారార్భాటం అంతా యింతా కాదు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రేహౌండ్స్‌ను ప్రభుత్వం నెత్తినెత్తుకున్నట్టుగానే కేంద్ర ప్రభుత్వం కోబ్రాలను నెత్తినెత్తుకుంది. అత్యాధునిక శిక్షణనిచ్చి, అత్యాధునిక ఆయుధాలనీ, సమాచార వ్యవస్థను సమకూర్చింది. సెప్టెంబర్ 17న చేసిన దాడిని కోబ్రాల మొదటి ఆపరేషన్‌గా చెప్పుకుంది. ఈ నేపథ్యంలో చూసినపుడు ఇద్దరు అసిస్టెంట్ కోబ్రా కమాండెంట్లనూ, ఒక కోబ్రా అసిస్టెంట్ ఎస్.ఐ.నీ, ముగ్గురు కోబ్రా పోలీసులను మట్టుపెట్టి పాలకవర్గాల గ్రీన్‌హంట్‌కు, రెడ్‌హంట్ ద్వారా సమాధానం చెప్పి పాలకవర్గాలకు వెర్రెత్తించిన ఈ వీరోచిత చర్య ప్రాధాన్యత అనేక రెట్లు పెరుగుతుంది.

గ్రీన్‌హంట్‌లో భాగంగా సెప్టెంబర్ 17న చేపట్టిన ఈ మొదటి పెద్ద ఆపరేషన్‌ను బలమైన ఉద్యమ ప్రాంతమైన దంతెవాడ జిల్లా కిష్టారం ఏరియాపై ఎక్కుపెట్టారు. కిష్టారం ఏరియాలోని సింగనమడుగు గ్రామ సమీపంలో కొంత మంది గెరిల్లాలు మకాం వేసి వున్నారనే సమాచారాన్ని శత్రువు తన యంత్రాంగం ద్వారా సేకరించాడు. ఈ మకాంపై దాడి చేసి గెరిల్లాలను చంపివేయడం ఆదే సమయంలో మరికొన్ని గ్రామాలపై దాడి చేసి సాధారణ ప్రజలను ఊచకోత కోయడం అనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాడు. మొదటి ఆపరేషన్‌లోనే పెద్ద ఎత్తున గెరిల్లాలనూ ప్రజలనూ చంపడానికి పథకాలు రచించారు. ఆ పథకాన్ని అమలు చేసే లక్ష్యంతో 16వ తేదీ రాత్రికి రాత్రే సమీప చింతగుప్ప, బెజ్జి, కిష్టారం క్యాంపుల నుంచి దాదాపు వెయ్యి బలగాలు గుట్టు చప్పుడు కాకుండా బయలుదేరాయి. ఈ బలగాల్లో కోబ్రాలు ప్రధానంగా వుండగా సి.ఆర్.పి.ఎఫ్., కోయకమాండో బెటాలియన్ బలగాలు కూడా వున్నాయి. తెల్లవారి సింగనమడుగు, పాలచెలిమ, గచ్చంపల్లి, గట్టపాడు, ఎత్రాజ్‌పాడు, ఎండపాడు గ్రామాలపై దాడి చేసే లక్ష్యంతో అవి పొంచి వుండినాయి. ఇవన్నీ దగ్గరి దగ్గరి గ్రామాలే. 17న తెల్లతెల్లవారుతూనే పోలీసులు సింగనమడుగు సమీపంలోని గెరిల్లా క్యాంపుపై దాడికి వెళ్లారు. అయితే క్యాంపును చుట్టుముట్టకముందే విషయాన్ని గ్రహించిన గెరిల్లాలు సురక్షితంగా తప్పుకున్నారు. ఎంతో పకడ్బందీగా వేసిన పథకం విఫలమయ్యేప్పటికి వెర్రెత్తి పోయిన ఈ బలగాలు దారిలో కనబడిన ఇదే గ్రామానికి చెందిన దేవాల్ అనే 30 ఏళ్ల యువకుడిని పట్టుకొని కాల్చి చంపారు. ఇదే విధంగా ఉదయాన్నే గచ్చంపల్లి గ్రామంపై దాడి చేసి ఒక వృద్ధ మహిళతో సహా అయిదుగురు గ్రామీణులను కాల్చి చంపారు. నల్గురు మహిళలను అత్యాచారం చేశారు. 16 ఇళ్లను తగలబెట్టారు. ఉదయం పదిగంటల సమయంలో గట్టపాడు, పాలచెలిమ గ్రామాలపై దాడి చేసి రెండు గ్రామాల నుంచి ముగ్గురేసి యువకులను ఎత్తుకుపోయి అదేరోజు సాయంత్రం ఇదే ఏరియాలోని నల్లబెలి-గొల్లపల్లి గ్రామాల నడుమ కాల్చి చంపారు. ఎత్రాజ్‌పాడు, ఎండపాడు గ్రామాలపై దాడి చేసి, ప్రజలెవరూ దొరక్కపోవడంతో ఇళ్లను తగులబెట్టారు.

ఇలా గ్రామాలపై పోలీసులు దాడులు చేస్తున్నారనే విషయం కొంచెం దూరంలోనున్న పి.ఎల్.జి.ఎ. ప్రధాన బలగాలకు మధ్యాహ్నం తెల్సింది. గ్రామాలపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తూ, మహిళలను అత్యాచారాలు చేస్తూ, ఆస్తులను ధ్వంసం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్న పోలీసు మూకలకు బుద్ధి చెప్పి పభుత్వం తలపెట్టిన దుర్మార్గ గ్రీన్‌హంట్‌ను తిప్పి కొట్టాలనే దృఢ లక్ష్యంతో వున్న పి.ఎల్.జి.ఎ. బలగాలు సమాచారం అందగానే పోలీసులు అరాచకాలు చేస్తోన్న గ్రామాల వైపుకు పరుగులు తీశాయి. సాయంత్రం మూడు నాలుగు గంటలకు సింగన మడుగు గ్రామం వద్ద ఈ బలగాలకు పోలీసు మూక తారసపడింది. పి.ఎల్.జి.ఎ.బలగాలు తమకేసి వస్తున్నాయని అర్థం కాగానే శత్రు బలగాలు కాలికి బుద్ధి చెప్పాయి. పారిపోతున్న శత్రు బలగాలను పి.ఎల్.జి.ఎ. బలగాలు పరిగెడుతూ కాల్పులు జరుపుతూ వెంబడించాయి. ఓ గంటసేపు పరిగెత్తిన తర్వాత ఒక పోలీసు బృందాన్ని పి.ఎల్.జి.ఎ.బలగం చుట్టుముట్టి ఖతం చేసింది. ఇక్కడే ఈ మొత్తం ఆపరేషన్‌కు క్షేత్ర స్థాయిలో నాయకత్వం వహించిన ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లూ, ఒక అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ మరో ముగ్గురు పోలీసులూ కుప్పకూలారు. వీరి ఆయుధాలను స్వాధీనం చేసుకొని పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్ తమ సాహసయాత్రను కొనసాగిస్తూ శత్రు బలగాలను వెంబడిస్తూ వెళ్లారు. ఈ క్రమంలో మరో రెండు చోట్ల పోలీసులను చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చాలామంది పోలీసులు గాయపడ్డారు. ఇక్కడ హెూరాహెూరీగా కాల్పులు జరుగుతుండగానే చీకటిపడ్డంతో పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్ రిట్రీట్ అయ్యారు. పారిపోతున్న శత్రు

బలగాలపై పి.ఎల్.జి.ఎ. ప్రధాన బలగాలే కాక పలు చోట్ల మిలీషియా బలగాలు కూడా మాటుగాసి కాల్పులు జరిపి శత్రు బలగాలకు ఊపిరి సలపకుండా చేశాయి. పోలీసులు గ్రామాలపై దాడులు చేసినపుడు చంపిన వాళ్లను చంపేయగా మరికొందరిని బందీలుగా తీసికెళ్లే ప్రయత్నం చేశారు. అయితే దారి పొడుగునా పోలీసులకు ప్రతిఘటన ఎదురవడంతో తాము పట్టుకున్న వారిని తమ పట్టులో ఉంచుకోలేక పోయారు. పట్టుబడిన బందీలందరూ అదను చూసి తప్పించుకున్నారు.

శత్రు బలగాలను పి.ఎల్.జి.ఎ. తరిమి తరిమి కొట్టడాన్నీ, ప్రాణ భయంతో కోబ్రా తదితర బలగాలన్నీ కాలికి బుద్ధి చెప్పడాన్ని దారి పొడుగూతా ఎందరో ప్రజలు, పోలీసుల చేత బందీలుగా పట్టుపడిన వారూ చూశారు. అంతేకాదు చీకటి పడ్డం వల్ల ప్రతిఘటన ఆపేసి పి.ఎల్.జి.ఎ. రిట్రీట్ అయిన తర్వాత అప్పటికి పారిపోయిన పోలీసులు పారిపోగా మిగిలిన వాళ్లు కూడా ప్రాణాల మీద ఆశలు వదులుకొని ఏడ్చుకుంటూ, మొత్తుకుంటూ రాత్రంతా గడిపారు. తమని ఎన్నోసార్లు ఏడిపించిన పోలీసులు చావు భయంతో పెట్టే శోకాలను సమీప గ్రామాల ప్రజలు ఆ రాత్రంతా వింటూ వుండిపోయారు. కోబ్రా బెటాలియన్ గురించి పాలక వర్గాలు ఊదరగొట్టిన ప్రభావం బలహీనంగానైనా కొందరు ప్రజల మీద పడింది. కోబ్రా వాళ్లంటే మనుషుల్ని పీక్కు తినే బలగాలని ప్రజల్లో ప్రచారమైంది. నిజానికి నిరాయుధ ప్రజలను పీక్కుతినే వాళ్లనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ పి.ఎల్.జి.ఎ. తరిమికొడ్తుంటే పిల్లుల్లా పారిపోవడాన్ని చూసిన ప్రజలకు శత్రు బలగాలు కాగితపు పులులేనన్న విషయం మరింత స్పష్టంగా అర్థమయింది. ఈ చర్య ప్రజల్లో పి.ఎల్.జి.ఎ.పైనా, విప్లవ విజయంపైనా విశ్వాసం ఇనుమడింపజేసింది. పోలీసులు పరమ క్రూరంగా 12 మంది తమ తోటి వారిని పొట్టన పెట్టుకున్నందుకు ప్రజలు బాధపడినా ఆ పొట్టన పెట్టుకున్న పోలీసులు ముఖ్యంగా ఈ దారుణకాండకు నేతృత్వం వహించిన అధికారులు హతం కావడం ప్రజలకు ఎనలేని సంతోషాన్ని కల్గించింది. అత్యంత సాహసోపేతంగా ఈ చర్యను విజయవంతం చేసిన పి.ఎల్.జి.ఎ.కు ప్రజలు నీరాజనాలు పట్టారు. ప్లటూన్లూ, కంపెనీలు తమ గ్రామాల్లో తిరుగుతుంటే శత్రుబలగాలు ఆ గ్రామాల్లో అడుగు కూడా పెట్టలేవనీ పి.ఎల్.జి.ఎ. అండలోనే తమకు రక్షణ ఉంటుందనే భావన ప్రజల్లో మరింత పెరిగింది. వీరోచిత ప్రతిఘటనే తమ ఉనికిని నిలబెడుతుందనీ, పి.ఎల్.జి.ఎ.తో కల్సి తాము కూడా వీరోచితంగా ప్రతిఘటించడం ద్వారా తమ ఉనికిని కాపాడుకోగలమని మరింతగా అర్థం చేసుకున్నారు.

గ్రీన్‌హంట్‌ను ఓడించాలనే పార్టీ, పి.ఎల్.జి.ఎ.ల దృఢ సంకల్పానికి ఈ విజయం ఒక ప్రతీకగా నిలుస్తుంది.

ఇలా కోబ్రాల నేతృత్వంలో జరిగిన మొదటి ఆపరేషన్‌లోనే కోబ్రాలకు ఇంత పెద్ద నష్టం కలగడంతో శత్రువు ఖంగుతిన్నాడు. తమ పరువును నిలబెట్టుకోవడానికి తమ బలగాల చావు గురించి ఎక్కువగా ప్రచారం చేయకుండా 12 మంది నక్సల్స్‌ను చంపామని అది తమకు ఒక పెద్ద విజయమనీ నిస్సిగ్గుగా ప్రచారం చేసుకున్నాడు. కోబ్రాలకు కల్గిన నష్టం ఎక్కువగా ప్రచారం అయితే కోబ్రాలకు కోరల్లేవనే విషయం అందరికీ అర్థమవుతుందనీ ముఖ్యంగా ఇది యితర వివిధ రకాల తమ బలగాలపై నకారాత్మక ప్రభావాన్ని వేస్తుందని శత్రువు ఆందోళన పడ్డాడు. అందుకే తమ బలగాల మోరేల్ నిలబెట్టడానికి తీవ్రంగా ప్రయత్నించాడు.

శత్రువు ఎంతగా తన బలగాల మోరేల్ నిలబెట్టడానికి ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేకపోయాడు. ఈ సంఘటన తర్వాత మరికొన్ని సార్లు శత్రు బలగాలు సామాన్య ప్రజలపై దాడి చేసి దారుణంగా ప్రాణాలు తీసిపోయారు. అయితే ఈ సమయంలో ఎక్కడయినా పి.ఎల్.జి.ఎ. బలగాలు ఎదురుపడితే కాలికి బుద్ధి చెప్తున్నాయే గానీ పెద్దగా ప్రతిఘటించడంలేదు.

ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ దాడిని సాహసోపేతంగా పోరాడి విజయవంతం చేసిన పి.ఎల్.జి.ఎ. బలగాలకు విప్లవ జేజేలు చెప్దాం. ఈ వీరోచిత చర్యను ఒక ఆదర్శ నమూనాగా స్వీకరించి సాహసోపేతంగా పోరాడడం ద్వారా పాలకవర్గాలు తలపెట్టిన గ్రీన్‌హంట్‌ను ఓడించి దోపిడీవర్గాల కలలను భగ్నం చేయగలం. ❑

---

***( .....39వ పేజీ తరువాయి )***

విడుదలైన వారి స్వేచ్ఛను పోలీసుల చేతిలో పెట్టినట్టవుతుంది.

నేరాలను అదుపు చేయడానికీ, జరగకుండా చూడ్డానికీ, జరిగితే శిక్షించడానికి భారత శిక్షా స్మృతిలో కావల్సినన్ని చట్టాలు వుండగా మళ్లీ ఇటువంటి బాధ్యతను కూడా పోలీసులకు అప్పగించడం అనేది ప్రజల జీవితాల్లో పోలీసుల అనవసర జోక్యాన్ని మరింత పెంచుతుంది. నిజానికి ఇప్పటికే ప్రజా జీవితంలో పోలీసుల అనవసర జోక్యం విపరీతంగా పెరిగిపోయింది.

ప్రభుత్వ ఈ పక్షపాత, అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలి. నేరాలతో, శిక్ష అనుభవిస్తున్న సెక్షన్లతో సంబంధం లేకుండా సత్ప్రవర్తనే గీటురాయిగా ఆరున్నరేళ్లు నిండిన జీవితఖైదీలందరినీ విడుదల చేయాలని పోరాడాలి.

# గ్రీన్‌హంట్‌ను తిప్పికొడ్తూ, కోబ్రా బలగాలను మట్టుపెట్టి చారిత్రక విజయాన్ని నమోదు చేసిన పి.ఎల్.జి.ఎ.

కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిల అమరత్వపు స్ఫూర్తితో ఉద్భవించిన ప్రజా విముక్తి గెరిల్లా సేనకు తొమ్మిదేళ్లు నిండాయి. యుద్ధం చేస్తూనే యుద్ధం నేర్చుకుంటూ ఈ తొమ్మిదేళ్లలో విశేషమైన యుద్ధ నైపుణ్యాన్ని గడించి, ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటూ పి.ఎల్.జి.ఎ. నేడు పీడిత ప్రజల ఆశాజ్యోతిగా నిలిచింది. దేశంలోని మెజారిటీ ప్రాంత పీడిత ప్రజలు పి.ఎల్.జి.ఎ. అండతో మాత్రమే దోపిడీ పీడక వర్గాల నుంచి తమ బతుకులను కాపాడుకోగలమని భావిస్తున్నారు.

దండకారణ్యం, బీహార్-ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా, పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేయాలనే ఐక్యతా కాంగ్రెస్ నిర్దేశించిన కేంద్ర కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో పార్టీతో కల్సి పి.ఎల్.జి.ఎ. వడి వడిగా అడుగులేస్తోంది. రోజు రోజుకూ తన రాశినీ వాసినీ గణనీయంగా పెంచుకుంటోంది. డి.కె. వంటి ప్రాంతంలో భారీ సంఖ్యలో వచ్చే కమాండో బలగాలను దెబ్బ తీయడానికి బెటాలియన్ స్థాయిలో పి.ఎల్.జి.ఎ. బలగాలు మోహరించడం, సమర్థవంతంగా సి4ఐని సాధించి దాడులను విజయవంతం చేయడంలో ఎంతో పురోగతి వచ్చింది. శత్రువుతో హోరాహోరీగా పోరాడి భారీసంఖ్యలో శత్రువును నిర్మూలించడంలోనే కాదు చాపకింద నీరులా విస్తరిస్తోన్న సమాచార వ్యవస్థను పసిగట్టి దాన్ని ముక్కలు ముక్కలు చేసి నిర్వీర్యం చేయడంలోనూ పి.ఎల్.జి.ఎ విశేషమైన పురోగతిని సాధించింది.

ప్రత్యేకించి ఈ సంవత్సర కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో సాహసోపేతంగా పోరాడి శత్రువు గుండెల్లో పరుగులెత్తించింది. మొత్తంగా ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా పోలీసు, పారా మిలటరీ, కమాండో బలగాలపై, విప్లవ ప్రతీఘాతుక రాజకీయ నాయకులపై, బహుళ జాతి కంపెనీలపై, నిరంకుశ దళారీ బూర్జువాల కంపెనీలపై దాదాపు 1300 చర్యలు చేసింది. దేశవ్యాప్తంగా దాదాపు 300 మంది శత్రు మూకలను నిర్మూలించింది. రెండు వందల ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. దేశవ్యాప్తంగా పి.ఎల్.జి.ఎ చేసిన చర్యల్లో డి.కె.లో చేసిన మోదుగుపాల్, మినప, కోకవాడ, మర్కనార్,ముగినేర్, టవ్వెటోలా, లహిరి, మిచ్చుమోదు, మానేకల్, మాందగిరి, మదనవేడ, బార్సూర్,పాలచెలిమ ఆంబుష్‌లు, ఝార్ఖండ్‌లో బదనియా, కుంటి, గోయల్‌కేర, నవాడీహ ఆంబూష్‌లు ఎ.ఒ.బి.లో దామన్‌జోడి రెయిడ్, నారాయణ పట్నం ఆంబుష్, పశ్చిమ మిద్నపూర్‌లో శంకరేల్ రెయిడ్ ముఖ్యమైనవి. మొత్తంగా ఆరు రాష్ట్రాలలో – ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో– దాదాపు ముప్పయి భారీ ఆంబూష్‌లూ, రెయిడ్లు; వందలాది మధ్య రకపు, చిన్న రకపు చర్యలు జరిగాయి.

ఈ చర్యలను విజయవంతం చేయడంలో భాగంగా పలువురు వీరగెరిల్లాలు నేలకొరిగారు. మినప ఆంబుష్‌లో కంపెనీ డిప్యూటీ కామ్రేడ్ చందూ, ప్లాటూన్ కమాండర్ కామ్రేడ్ బాబుతో పాటు కామ్రేడ్స్ దస్రు (సెక్షన్ కమాండర్) రింకూ అమరులయ్యారు. మర్కనార్ ఆంబుష్‌లో కామ్రేడ్ రాంజీ, ముగనేరు ఆంబుష్‌లో కామ్రేడ్ జూరు, లహిరి ఆంబుష్‌లో గడిచిరోలి డివిజనల్ కమాండర్ -ఇన్- ఛీఫ్ కామ్రేడ్ మంగేష్, దామన్‌జోడి దాడిలో కామ్రేడ్స్ కీర్తి (పిపిసిఎం), రాజు (ఎసిఎం) రఘు, సుఖురాం (కంపెనీ సభ్యులు) వంటి అమూల్యమయిన పి.ఎల్.జి.ఎ. యోధులు వీరోచితంగా పోరాడి తమ ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించారు. ఇదేవిధంగా ఉత్తర తెలంగాణాలో గెరిల్లా యుద్ధాన్ని ముందుకు తీసుకోవడంలో, ప్రభుత్వ దమనకాండను తిప్పికొట్టడంలో భాగంగా కామ్రేడ్స్ దయ(కెకెడబ్ల్యూ డివిసిఎం), పున్నం (పిపిసి కార్యదర్శి), సురేష్ (ఎసిఎస్), రమేశ్ (ఎసిఎం), భాస్కర్, ఎఒబిలోని మల్కన్‌గిరి జిల్లాలో కామ్రేడ్స్ దివాకర్, రాజేష్; శ్రీకాకుళం జిల్లాలో కామ్రేడ్స్ స్వర్ణ, దివ్య, జీవని వంటి కామ్రేడ్స్ రక్తతర్పణం చేశారు. ఇంకా దేశవ్యాప్తంగా మరెందరో కామ్రేడ్స్ విముక్తి దారిలో తమ నులివెచ్చని నెత్తురును చిందించారు. ఈ పిఎల్‌జిఎ యోధులందరికీ ఈ సందర్భంగా పేరు పేరునా వినమ్ర జోహార్లు అర్పిద్దాం.

నక్సల్స్ సమస్యనే దేశం ముందున్న పెను ప్రమాదంగా దుష్ప్రచారం చేస్తూ ప్రస్తుతం గ్రీన్‌హంట్ పేరుతో పోరాడే

*(తరువాయి 42వ పేజీలో.....)*